ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు fb.com/vaartha

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

27-2-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 27 పేజీలు: 12 వెల: 6.50

ఇడి విచారణకు కేజ్రీవాల్ మళ్లీ డుమ్మా 9లో
ప్రముఖ గజల్ గాయకుడు పంకజ్ ఉదాస్ కన్నుమూత




# సురభిని మించిన 'జగన్నా'టకం

- రాష్ట్రాన్ని రాక్షస పాలననుంచి విడిపిద్దాం
- వైఎస్సార్సీ పాలనలో నేనుకూడా బాధితుడినే
- ఎర్రన్నాయుడు ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డ
- 'రా.. కదాలిరా' బహిరంగసభలో చంద్రబాబు

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్ నేతృత్వంలోని వైఎస్సార్సీ రాక్షస పాలన నుంచి రాష్ట్రానికి విముక్తి కలిగించేందుకు సిద్ధంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. సిఎం జగన్ ఆడుతున్న నాటకం సురభి నాటకాన్ని మించిపోయిందని ఆయన ఆక్షేపించారు. సోమవారం జిల్లా కేంద్రంలో జరిగిన రా..కదలిరా.. సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ జగన్ పైనా, వైఎస్సార్సీ పాలనపైనా తీవ్ర స్థాయిలో విమర్శలు, ఆరోపణలు సంధించారు. జగన్ అరాచక పాలనకు స్వస్తి చెబుతూ వైఎస్సార్సీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపించేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. స్వర్గీయ ఎర్రన్నాయుడిని ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డగా, బిసిల నేతగా చంద్రబాబు అభివర్ణించారు. వైఎస్సార్సీ పాలనలో అందరితోపాటు తానుకూడా బాధితుడినేనని చెప్పుకొచ్చారు. శ్రీకాకుళం జిల్లాలో కింజరాపు అచ్చెన్నాయుడు, కళా వెంకట్రావుల అరెస్టులను ఆయన ఈ సందర్భంగా ఉదహరించారు. రాష్ట్ర విభజన కంటే జగన్ విధ్వంసక పాలనలో రాష్ట్రం మరింత నష్టపోయిందని విమర్శించారు.
త్వరలో రాజకీయ తుఫాన్ రాబోతోందని, జగన్ పని అయిపోయిందని, మార్పు మొదలైందని చెబుతూ 2024లో గెలుపు టిడిపి-జనసేన కూటమిదేనని ధీమా వ్యక్తంచేశారు. సంక్షేమం పేరుతో జగన్ పదిరూపాయలు ఇచ్చి వంద రూపాయలు దోచేస్తున్నాడని ఆరోపించారు. జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రం 35 యేళ్ల వెనక్కి వెళ్లిపోయిందని విమర్శించారు. మళ్లీ తగుదునమ్మా అంటూ కోడి కత్తి కమలాసన్ జగన్ కొత్త నాటకానికి తెర తీశాడని ఎద్దేవా చేశారు. జగన్‌ని కలియుగ భస్మాసురుడిగా చంద్రబాబు ఈ సందర్భంగా అభివర్ణించారు. జగన్ ఆడుతున్న నాటకం ముందు సురభి నాటకం కూడా పనికి రాదని అపహాస్యం చేశారు. జగన్ పాలనలో తొమ్మిది సార్లు కరెంటు ఛార్జీలు, మూడు సార్లు ఆర్టీసీ ఛార్జీలు పెరిగాయని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో >>2


సోమవారం శ్రీకాకుళంలో జరిగిన 'రా.. కదలి రా' సభలో ప్రసంగిస్తున్న చంద్రబాబు. సభకు హాజరైన జనం


సోమవారం కుప్పం బహిరంగ సభలో ప్రసంగిస్తున్న సిఎం వైఎస్ జగన్, హాజరైన జనం

# ప్రజలకూ బాబు వెన్నుపోటు

- వివక్ష లేకుండా సంక్షేమ పథకాలు అమలు
- కుప్పం బహిరంగసభలో సిఎం జగన్
- కృష్ణాజలాలకు పూజచేసి విడుదల చేసిన సిఎం

**కుప్పం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రజల్ని తాను గుండెల్లో పెట్టుకుని మంచి చేస్తున్నానని, కులమతాలు, ప్రాంతాలు, పార్టీలు చూడక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నానని సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు.సోమవారం కుప్పం నియోజకవర్గం రాజుపేటలో కృష్ణాజలాలకు పూజలుచేసి నీటిని విడుదల చేశారు. అలాగే పాలారు ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా శాంతిపురం మండలం గుండిశెట్టిపల్లిలో జరిగిన బహిరంగసభలో సిఎం జగన్ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడుపై నిప్పులు చెరిగారు. పేదలకు మంచి చేయని చంద్రబాబు రాష్ట్రానికి సిఎంగా, శాసనభ్యుడిగా అర్హుడా?అని ప్రశ్నించారు. వంచన, మోసం, కుట్ర, వెన్నుపోటు చంద్రబాబు మార్క్ రాజకీయాలు అని విమర్శించారు. ప్రజలకు మేలు చేసి ఉంటే చంద్రబాబుకు పొత్తులు ఎందుకని ప్రశ్నిస్తే సమాధానం ఉండదన్నారు. 75 ఏళ్ల వయసులో నలుగురితో పొత్తుతో ఎన్నికల్లో దిగారని 14 ఏళ్లు సిఎంగా ఉన్న చంద్రబాబు ప్రజలకు ఫలానా మంచి చేశానని చెప్పగలరా?అని ప్రశ్నించారు. దత్తపుత్రుడితో తలుపులు బిగించి >>2

## పత్తిపాడు జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం

### నలుగురు దుర్మరణం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** ప్రత్తిపాడు జాతీయ రహదారిపై సోమవారం తెల్లవారు జామున ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. ప్రత్తిపాడు జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న పాదాలమ్మ గుడి వద్ద ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఒడిశా నుంచి బాపట్ల జిల్లా ఉల్లికురవ మండలం నక్కబొక్కలపాడు వెళ్తున్న రెండు లారీలలో ఒక లారీకి టైర్ పంచర్ అయ్యింది. దీంతో రెండు లారీలను డ్రైవర్లు రోడ్డు ప్రక్కన ఆపి టైర్‌ను మారుస్తుండగా విశాఖపట్నం నుంచి రాజమండ్రి వైపు వెళ్తున్న ఎపిఎస్ ఆర్టీసీ సూపర్ లగ్జరీ బస్సు వారిపై నుంచి దూసుకుపోవడంతో ముగ్గురు సంఘటన స్థలంలోనే మృతి చెందారు. మృతులు పేర్లు దాసరి కిషోర్, దాసరి ప్రసాద్, నాగయ్య, గుర్తించారు. అలాగే పాదాలమ్మ తల్లి గుడి వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న విడిది లోవరాజును ఢీకొట్టింది. దీంతో లోవరాజు కూడా అక్కడికక్కడే మృతి చెందాడు.ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మొత్తం నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మృతదేహాలు సైతం నుజ్జు నుజ్జు అయ్యాయి. దీంతో రెక్కాడితే గాని డొక్కాడని ఆ నలుగురు జీవితాలు తెల్లవారక ముందే వారి ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి.


సోమవారం కొత్తూరులో జరిగిన బహిరంగ సభలో అభివాదం చేస్తున్న కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఖర్గే, రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల. హాజరైన జనసందోహం

# పేదలకు ప్రతినెల 5 వేలు

- కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఇస్తామని పార్టీ అధ్యక్షుడు ఖర్గే హామీ
- సభలో జగన్, చంద్రబాబుపై నిప్పులు చెరిగిన షర్మిల
- సభకు కాంగ్రెస్‌తోపాటు వామపక్ష నేతలు హాజరు

**అనంతపురం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి పేదవాడి అకౌంట్‌లో నెలకు 5వేలు వేస్తామని ఈ విధంగా సంవత్సరానికి 60వేలు వేసి ఆయా పేద కుటుంబాలను ఆదుకుంటామని కాంగ్రెస్ పార్టీ తరుపున ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ప్రకటించారు. ఈ ప్రకటనకు సభలోని జనాల నుంచి మంచి స్పందన లభించింది. వేదికపై నున్న నాయకులు చేతులు ఊపుతూ ప్రజలకు అభివాదం చేయగా ప్రజల నుంచికూడా మంచి స్పందన లభించింది. అనంతపురంలోని కొత్తూరు జూనియర్ కళాశాల ఆవరణంలో సోమవారం సాయంత్రం నిర్వహించిన కాంగ్రెస్ బహిరంగ సభకు భారీ ఎత్తున జనం విచ్చేశారు. కాంగ్రెస్‌తోపాటు సిపిఐ, సిపిఎం పార్టీల నుంచి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చారు. సభలో కాంగ్రెస్ జెండాలతోపాటు సిపిఐ, సిపిఎం జెండాలుకూడా రెపరెపలాడాయి. బహిరంగసభ జరిగిన ప్రాంగణంలో అనంతపురంలోని వివిధ కూడళ్లలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధినేత వైఎస్.షర్మిల ప్లెక్సీలు ఎక్కడ చూసినా కనిపించాయి. ఈ సభ >>2

# టిడిపిలోకి పార్థసారధి

## ఉమ్మడి కృష్ణాజిల్లాలో వైఎస్సార్సీకి బిగ్‌షాక్

### మరికొందరు కూడా టిడిపిలో చేరిక


సోమవారం తెలుగుదేశం పార్టీలో చేరిన పెనమలూరు ఎంఎల్ఎ పార్థసారథి

**విజయవాడ,ఫిబ్రవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సారీకి రాజీనామా చేసిన మాజీమంత్రి కొలుసు పార్థసారధి సోమవారం అధికారికంగా తెలుగు దేశంలో చేరారు. విజయవాడలో టిడిపి జాతీయ కార్యదర్శి నారాలోకేష్ సమక్షంలో ఆ పార్టీ కండువా కప్పుకున్నారు.ఇప్పటికే టిడిపి కొలుసు పార్ధసారధికి నూజివీడు నియోజకవర్గ బాధ్యతలను అప్పగించింది.అధికారిగా ఆ నియోజకవర్గ అభ్యర్ధిగా ప్రకటించింది.ఆయన మాత్రం నేడు టిడిపిలో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు విజన్ భావితరాలకు ఎంతో అవసరమన్నారు."బీసీ,ఎస్సీ,ఎస్టీలకు వైకాంగ్రెస్ పార్టీలో ఏ మాత్రం ప్రాధాన్యత లేదు.బలహీన వర్గాలకు వైకాంగ్రెస్ పార్టీలో అన్ని అవమానాలే అన్నారు. ఎవరి పెత్తనంపైనో ఆధారపడాల్సి వస్తే, ఆత్మాభిమానం మాత్రం చంపుకోలేమన్నారు.నూజివీడులో అందరితో కలిసి వెళ్తూ తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేస్తానన్నారు, పార్ధసారధితో >>2

రేపో మాపో వసంత కృష్ణ ప్రసాద్! 2లో

# 'అమృత్‌భారత్'తో 553 స్టేషన్ల ఆధునీకరణ

## -ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:** నవీన భారతావని కన్న కలలు సాకారంచేసేందుకు పగలనక రాత్రనక కృషి జరుగుతోందని ప్రధానిమోడీ అన్నారు. సోమవారం సుమారు రెండువేలకుపైగా రైల్వే మౌలిక వనరులప్రాజెక్టులను ఆయన ప్రారంభించారు. ఈ ప్రాజెక్టుల మొత్తం విలువ 41వేల కోట్లు రూపాయలని మోడీ పేర్కొన్నారు. మూడో విడత తమ ప్రభుత్వం జూన్‌నుంచి ప్రారంభం అవుతుందని, అందుకు తగినట్లుగానే మరిన్ని అభివృద్ధి ప్రాజెక్టులతోముందుకు వస్తామన్నారు. అమృత్ భారత్ రైల్వేస్టేషన్లతో స్థానిక సంస్కృతి, చేతివృత్తులకు కూడా ప్రోత్సాహం ఉంటుందని అన్నారు. రైల్వేలకు ఆర్థికనష్టం అనేది సర్వసాధారణంగా గతంలోభావించారని, ఇపుడు ఈ జాతీయ రవాణా వ్యవస్థ పరివర్తనం దిశగా ముందుకుపోతున్నదని మోడీ పేర్కొన్నారు. భారతీయ యువత కలలను సాకారంచేయడమే తన ప్రధాన పరిష్కార లక్ష్యమన్నారు. గతంలో ప్రభుత్వ నిధులు లూటచేసారని, తన హయాంలో ప్రభుత్వ ప్రతిపైసా కూడా రైల్వే సేవల ఆధునీకరణ, అభివృద్ధికే వినియోగించామన్నారు. మొత్తం 27 రాష్ట్రాల్లోని 300 జిల్లాల్లో 554 రైల్వేస్టేషన్లను ఆధునీకరణ చేస్తున్నామని, ఉత్తరప్రదేశ్‌లోని గోమ్‌తీ నగర్ రైల్వే స్టేషన్ ఇప్పటికే ప్రారంభించామన్నారు. అలాగే రోడ్డు ఓవర్ బ్రిడ్జిలు, రోడ్ అండర్‌బ్రిడ్జిలు భారతీయ రైల్వేల్లో 1500కుపైగా నిర్మించామని మోడీ చెప్పారు. ఎన్డీయే ప్రభుత్వం జూన్‌నుంచి మళ్లీ పాలనపగ్గాలుచేపడుతుందని, రైల్వేల్లో జరిగిన వేగవంతమైన అభివృద్ధిని మళ్లీ దేశప్రజలంతా చూస్తారని మోడీ అన్నారు. గడచిన పదేళ్లలో నవీనభారతావని నిర్మాణం జరిగిందని, వికసిత్‌భారత్‌తో యువత కలలు అన్నీ సాకారం చేసే విధంగా కృషిచేస్తానని ఇది మోడీ ఇస్తున్న హామీ అన్నారు. అమృత్‌భారత్ స్టేషన్ స్కీం కింద దేశంలోని 553 స్టేషన్లను ఆధునీకరిస్తున్నట్లు చెప్పారు. ఈప్రాజెక్టులవల్ల ప్రజలకు సులభ తర జీవనశైలి ఏర్పడుతుందని మోడీ స్పష్టంచేసారు.

## కడప రెడ్ల పెత్తనమేంటి?

### -మంత్రి ధర్మాన



**శ్రీకా కుళం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త ప్రతినిధి:** మంత్రి ధర్మాన ప్రసాదరావు ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ఇటీవలి కాలంలో డైరెక్ట్‌గా కాకపోయినా ఇన్ డైరెక్ట్‌గా సెటైర్లు వేస్తున్న ఆయన ఈసారి ఏకంగా కడప రెడ్ల మీద విమర్శలు, ఆరోపణలు సంధించారు. శ్రీకాకుళం జిల్లాలో భూములు కొంటామంటూ కడప రెడ్లు అంటున్నారని, ఎవడు రమ్మన్నాడని ప్రశ్నించారు. అంతేకాకుండా.. శ్రీకాకుళం జిల్లా అంటే మీ అబ్బ సొత్తా అని కూడా నిలదీశారు.. ఇక్కడ భూములు కొనడం ద్వారా జిల్లా ప్రజలపై అజమాయిషీ చేద్దామని అనుకుంటున్నారని, కడప రెడ్ల తీరు జిల్లా ప్రజలను అవమానించేదిగా ఉందని వ్యాఖ్యానించారు. వాళ్లెవరో కూడా తనకు తెలియ >>2


సోమవారం తిరుమలలో జరిగిన టిటిడి పాలకమండలి సమావేశం దృశ్యం

## శ్రీవారి ఆలయ నిర్మాణానికి టిటిడి సలహాలు

- రూ. 3.72 కోట్లతో 5 భాషల్లో భగవద్గీత
- జమ్ము ఆలయంలో ఉద్యోగుల హెచ్‌ఆర్‌ఎలు పెంపు
- టిటిడి పాలక మండలి కీలక నిర్ణయాలు

# కొలంబోలో తిరుమలేశుడు

**తిరుమల,ఫిబ్రవరి 26ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తంగా విస్తరింపజేయడంలో భాగంగా, శ్రీలంక దేశంలోని కొలంబో సమీ పంలో దేవదేవుడి ఆలయ నిర్మాణానికి టిటిడి సూచనలు సలహాలు ఇవ్వాలని నిర్ణయించింది. అక్కడ ఆలయ నిర్మాణానికి కొలంబోలోని మయూరపతి భద్రకాళి అమ్మన్ ఆలయ ట్రస్ట్ అధ్యక్షుడు సుందరలింగం పుట్టాలం జిల్లాలో శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించేందుకు సుముఖత చూపారన్నారు. అందుకు అవసరమైన సూచనలు, సలహాలు మాత్రమే తిరుమల తిరుపతి దేవ స్థానం అధికారులు ఇస్తారన్నారు. అలాగే శ్రీలంకలో త్వరలో శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం నిర్వహించేందుకు నిర్ణయించారు. బాలబాలికల్లో ధార్మిక,నైతిక విలువలు పెంపొందించడంలో భాగంగా సులభశైలిలో రూపొందించిన భగవద్గీతను తెలుగు,తమిళం, కన్నడ,హిందీ,ఆంగ్ల భాషల్లో 98లక్షలు కాపీలు ముద్రించేందుకు 3.72కోట్లు రూపాయలు మంజూరుకు ఆమోదించారు.
జమ్మూలో తిరుమల తిరుపతిదేవస్థానం నిర్మించిన శ్రీవారి ఆలయంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు ప్రస్తుతం మంజూరుచేస్తున్న ఇంటి అద్దె అలవెన్స్‌ను (హెచ్‌ఆర్‌ఎ)కొంత పెంచేందుకు ఆమోదం.తిరుమలలో ఎస్వీ నిత్యాన్నప్రసాద విభాగంలో భక్తుల రద్దీకి అనుగుణంగా సేవలందించేందుకు అవసరమైన సూపర్‌వైజర్ పోస్టుల భర్తీకోసం అనుమతికోరుతూ ప్రభుత్వానికి ప్రతిపా >>2



రిక్రూట్‌మెంట్‌ను త్వరగా చేపట్టాలని సోమవారం కోల్‌కతాలో ఆందోళన చేస్తున్న టీచర్లు

# సురభిని మించిన 'జగన్నా'టకం

>> ప్రచారం కోసం జగన్ 20 కోట్లు వెచ్చించి మూడు బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు కొనుగోలు చేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపించారు. టిడిపి-జనసేన కూటమి అధికారంలోకి రాగానే విద్యుత్ ఛార్జీలు పెంచకుండా నాణ్యమైన విద్యుత్ అందిస్తామని ఈ సందర్భంగా చంద్రబాబు హామీ ఇచ్చారు. మంత్రి ధర్మాన ప్రసాదరావును, స్పీకర్ తమ్మినేని సీతారామ్‌ను ఇసుక దొంగలుగా అభివర్ణించారు. మద్యం రేట్లు పెంచేసి జగన్ ప్రజల రక్తం తాగుతున్నాడని ఆరోపించారు. ఎక్కడ పడితే అక్కడ ప్యాలెస్‌లు కట్టుకుంటున్న జగన్ ఏరకంగా పేదవాడవుతాడని చంద్రబాబు ఈ సందర్భంగా ప్రశ్నించారు. పూర్వాశ్రమంలో రుషులుండే రుషి కొండలో ఐదు వందల కోట్లతో ప్యాలెస్ కట్టుకున్నాడని ఆరోపించారు. రోడ్డెక్కి సైకిలెక్కడంతో పాటు గ్లాసు పట్టుకోవాలని ఆయన ఈ సందర్భంగా యువతకు పిలుపునిచ్చారు. టిడిపి-జనసేన కూటమి అధికారంలోకి వచ్చాక యువతకు బంగారు భవిష్యత్తు చూపిస్తానని ఆయన హామీ ఇచ్చారు. జగన్ పాలనలో తెలంగాణ-ఎపిల తలసరి ఆదాయంలో 44శాతం మేరకు వ్యత్యాసం ఏర్పడిందని పేర్కొన్నారు. ఉత్తరాంధ్రాలో సుజల స్రవంతికి జగన్ ప్రభుత్వం ఖర్చు పెట్టింది కేవలం కోటి రూపాయలేనని విమర్శిస్తూ మంత్రి ధర్మానకు, స్పీకర్ తమ్మినేనికి సిగ్గుందా అని ప్రశ్నించారు. గతానికి భిన్నంగా ప్రజలు ఆమోదించిన వారికే టిక్కెట్లు ఇస్తున్నామని పేర్కొన్నారు. మంత్రి సీదిరి అప్పలరాజుని కొండల్ని మింగేసే అనకొండ గాను, పాతపట్నం ఎమ్మెల్యే శాంతిని నియోజకవర్గానికి పట్టిన అశాంతిగాను, నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్‌ను జగన్‌కు భజన దాసుగాను చంద్రబాబు అభివర్ణించారు.

## ఎపిలో కొత్తగా 34 అమృత భారత్ రైల్వే స్టేషన్లు

### రూ.843,54కోట్లుతో ఆధునీకరణ, వర్చువల్‌గా ప్రధాని మోడీ శంకుస్థాపన

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో రూ.843.54కోట్లుతో కొత్తగా 34 భారత్ రైల్వే స్టేషన్లును కేంద్రం నిర్మిస్తోంది. వీటికి ప్రధాని నరేంద్రమోడీ వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేసారు.అమృత్ భారత్ స్టేషన్ల పునారాభివృద్ధిఁ భాగంగా ఏపీలో 34 రైల్వే స్టేషన్ల అభివృద్ధి చేస్తుంది.ఇదే సందర్భంలో తెలంగాణా 15 రైల్వే స్టేషన్ల అభివృద్ధి చేయాలని కేంద్రం నిర్ణయించింది.వర్చువల్ విధానంలో వీటికి ప్రధాన మంత్రి నరేంద్రమోడీ శంకుస్థాపన చేసారు.దేశ వ్యాప్తంగా ప్రధాని మోడీ దేశ వ్యాప్తంగా నేడు 500లపైగా అమృత్ భారత్ స్టేషన్ల వర్చువల్ విధానంలో ప్రధాని శంకుస్దాపన చేసారు.1500 రైల్వే ఫ్లైవోర్లు, అండర్‌పాస్‌లకు ప్రధాని శంకుస్దాపన చేసారు. తొలి దశలో అనకాపల్లి.ఏలూరు, కాకినాడతో పాటు సింగరాయకొండ, తాడేపల్లిగూడెం, తెనాలి,తుని రైల్వే స్టేషన్లును అమృత్‌భారత్ స్టేషన్లుగా తీర్చిదిద్దాలని కేంద్రం నిర్ణయించింది. అనంతపురం, అనపర్తి. ఆదోని, బాపట్ల.చీరాల,చిత్తలూరు,కంభం,ధర్మవరం,డోన్, యలమంచిలి, గిద్దలూరు,గుత్తి,గుడివాడ, గుణదల,గుంటూరు,కడప, మాచర్ల,మచిలీపట్టణం, అమృత్‌భారత్ స్టేషన్లుగా ఎంపిక చేపారు.మంగళగిరి, మంత్రాలయం,మార్కాపురం, నడికుడి,నంద్యాల, నర్సరావుపేట, పాకాల, రాజమండ్రి, రాజంపేట, రాయనసాదు,సామర్లకోట, సత్తెనపల్లి, శ్రీకాళహస్తి, తాడిపత్రి, వినుకొండ రైల్వేస్టేషన్లుగా ఎంపిక చేసారు.

# ప్రజలకూ బాబు వెన్నుపోటు

>> పార్టీకేయం మాట్లాడుతూరని విమర్శించారు. అసలు కాపులను చంద్రబాబు చేసిన మేలేంటి, వంగవీటి రంగాను హత్య చేయించింది మీరే కదా అని అడిగితే మాట్లాడరని పేర్కొన్నారు. రంగరంగుల మేనిఫెస్టోతో వచ్చి చంద్రబాబు మరలా ప్రజలకు వెన్నుపోటు పొడుస్తారని అవసరమైతే కిలో బంగారం, బెంజికారు ఇస్తానని కూడా హామీలు ఇస్తారన్నారు.

**మరలా గెలిస్తే పేదల భవిష్యత్తు బాగు చేస్తా**

వచ్చే ఎన్నికల్లో మరలా ముఖ్యమంత్రి కాగానే పేదల భవిష్యత్తు బాగు చేస్తానని అందుకు అవకాశం కల్పించాలని దేవుడ్ని, ప్రజల్ని కోరుతున్నట్లు సిఎం జగన్ పేర్కొన్నారు. ఎలాంటి వివక్ష లేకుండా నవరత్నాలు సంక్షేమ పథకాల్లో నేరుగా అక్కచెల్లెమ్మల ఖాతాల్లోకి జమ చేశామన్నారు. ప్రతి పేద కుటుంబం బ్యాంకుకు వెళ్లి తమ పేరిట్ల బ్యాంక్ స్టేట్మెంట్ అడిగితే గతంలో చంద్రబాబు వారి ఖాతాల్లో ఒక్కరూపాయి కూడా వేయలేదన్న విషయం తెలుస్తుందన్నారు. ఎవరిది మనసున్న పాలన,పేదల ప్రభుత్వం అనేది ప్రజలు ఆలోచించాలని కోరారు. పారదర్శకంగా అర్హులకు పథకాలు అందుతున్నాయన్నారు. చంద్రబాబు నాయుడు ప్రజలకు ఫలానా మంచి చేశా అని చెప్పగలరా అని ప్రశ్నించారు. 14 ఏళ్ళ సిఎంగా ఉన్నచంద్రబాబు హంద్రీ-నీవా కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులు ఎందుకుపూర్తి చేయలేదని ప్రశ్నించారు. కాంట్రాక్టు పనులను భారీ వాటా ఇచ్చే వారికి ఇచ్చి తన జేబుల్లోకి నిధులు నింపుకున్నారన్నారు. హంద్రీ-నీవా జలాలు కోసం కుప్పం, పలమనేరు ప్రజలు కలలుగన్నారని వారి పట్ల చిత్తశుద్ధి చూపించి నేడు కృష్ణాజలాలు అందిస్తున్నామన్నారు. 2015లో మొదలైన హెచ్ఎన్ఎస్ఎస్ అంచనాలు 565కోట్లుకు పెంచిన బాబు బినామీలకు పనులు అప్పగించారన్నారు. 2022 సెప్టెంబర్ 23న కుప్పంలో ఇచ్చిన మాటను తాను నిలబెట్టుకున్నానని ఇది చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడిన రోజు అన్నారు.దేవుడి దయ, ప్రజలదీవెనలతో కుప్పం ప్రజలకు నీళ్లు అందించడం జరిగిందన్నారు. కుప్పానికి ప్రయోజనం లేని చంద్రబాబుతో రాష్ట్రానికి ఏం ప్రయోజనం అని ప్రశ్నించారు. కార్యక్రమంలో డిప్యూటీ సిఎం నారాయణ స్వామి,మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, అంబటి రాంబాబు, రోజా, ఎంపీలు మిథున్‌రెడ్డి, రెడ్డప్ప, జెడ్పీచైర్మన్ శ్రీనివాసులు, ఎమ్మెల్సీలు భరత్, డా॥ సిపాయి సుబ్రమణ్యం, తలశిల రఘురాం, ఎమ్మెల్యే వెంకటేగౌడ, ఆర్టీసీ వైస్‌చైర్మన్ విజయానందరెడ్డి, రెస్కో చైర్మన్ సెంథిల్‌కుమార్, మున్సిపల్ చైర్మన్ డా॥ సుధీర్, ఎంఎసి చైర్మన్ విద్యాసాగర్, కార్పొరేషన్ చైర్మన్లు వనిత శ్రీను, భువనమ్మ, డిసిసిబి చైర్మన్ రెడ్డెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కొలంబోలో తిరుమలేశుడు

>> దనలు పంపాలని తీర్మానించారు. క్రింది స్థాయి పోస్టులను కార్పొరేషన్,ఔట్‌సోర్సింగ్ ద్వారా నియమించుకునేందుకు ఆమోదం. సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్,ఎన్నికల కోడ్‌కు ముందు సోమవారం ఉదయం తిరుమల అన్నమయ్య భవనంలో టిటిడి ధర్మకర్తలమండలి సమావేశం జరిగింది. టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో టిటిడి ఇఒ. ఏవి ధర్మారెడ్డి, బోర్డు సభ్యులు పెదిరెడ్డి మోహిత్ రెడ్డి, శిద్దా వీరవెంకటసుధీర్‌కుమార్, వై.సీతారామి రెడ్డి, బాలసుబ్రమణియన్, పళనిస్వామి, సిద్దవటం యానాదయ్య, ఆర్.వెంకటసుబ్బారెడ్డి, జెఇఒ. వీరబ్రహ్మం పాల్గొన్నారు. టిటిడిలో వివిధ విభాగాల్లో అన్‌స్కిల్డ్, సెమీస్కిల్డ్, స్కిల్డ్, హైస్కిల్డ్ కేటగిరీల్లో పనిచేస్తున్న కార్పొరేషన్,కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన పనిచేస్తున్న 9వేల మందికి వేతనాలు పెంచేందుకు పాలకమండలి నిర్ణయించింది. వెంకన్నఆలయం లోపల జయవిజయుల ద్వారపాలకులు ఉన్న తలుపులు అరిగిపోవడంతో 1.69కోట్ల రూపాయలతో నూత నంగా బంగారు తాపడం తలుపులు ఏర్పాటుకు ఆమోదించారు. భక్తులకు శ్రీవారి వివాహానంతరం పలు నమూనాలలో మంగళసూత్రాలు, లక్ష్మీకాసులు 4గ్రాములు, 5,10 గ్రాములతో ఏడు నమూనాలలో తయారుచేయాలని తీసుకున్న నిర్ణయంతో 4కోట్ల రూపాయలతో నాలుగు ప్రముఖ బంగారు ఆభరణాలు తయారీ సంస్థలకు అనుమతివ్వాలని నిర్ణయించి ఆమోదించారు. తిరుపతి అలిపిరి వద్ద ఉన్న సప్తగోప్రదక్షిణ మందిరంలో శ్రీనివాస దివ్యానుగ్రహ హోమంకోసం భక్తుల సౌకర్యార్థం (శ్రీవాణి ట్రస్టు)నుండి 4.12కోట్ల రూపాయలు మంజూరుచేసి శాశ్వత యాగశాల నిర్మాణానికి ఆమోదించారు. ఇందుకు 1.38కోట్ల రూపాయలు విరాళంగా ఇచ్చేందుకు దాత శేఖర్‌రెడ్డి ముందుకు వచ్చారు. తిరుమలలో మరిన్ని ఎక్కువ సంఖ్యలో లడ్డూల తయారీకి శ్రీవారి పోటులో అదనంగా 15మంది పోటు సూపర్‌వైజర్లు పోస్టుల ఏర్పాటుకు రాష్ట్రప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని తీర్మానించారు. తిరుపతిలోని గోవిందరాజస్వామి ఆలయంలో శ్రీదేవిభూదేవిసమేత గోవిందరాజ స్వామి ఉత్సవమూర్తులకు నూతన బంగారు కవచాలు తయారీ,15లక్షల రూపాయలతో రెండు తండ్లకు బంగారు మలాంవేసిన రాగిరేకులు ఏర్పాటుకు ఆమోదం. టిటిడి ఆస్థాన సిద్ధాంతి తంగిరాల వెంకటకృష్ణప్రసాద్ సిద్ధాంతి పదవీకాలం మరో మూడు సంవత్సరాలు పొడిగిస్తూ ఆమోదించారు.



నోనియా, బిన్ద్, బేల్దార్‌లను ఎస్టీల జాబితాలోకి తీసుకువాలని సోమవారం పాట్నాలో ఆందోళన చేస్తున్న మహిళలు

# పార్థసారధి

>> పాటు వైకాంగ్రెస్ పార్టీ నేతలు బొప్పన రవికుమార్,ఇటీవలే పార్టీ, పదవికి రాజీనామా చేసిన కమ్మ కార్పొరేషన్ చైర్మన్ తుమ్మల చంద్రశేఖర్ తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కేశినేని శివనాథ్(చిన్ని),శాసనసభ్యులు గద్దె రామ్మోహన్‌రావు, కొల్లు రవీంద్ర,కొనకళ్ళ నారాయణ, వర్లకుమార్ రాజా,బోడె ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. తెలుగుదేశం- జనసేన కూటమి ప్రకటించిన అభ్యర్థుల జాబితాలో పార్థసారధికి చోటు దక్కింది. ఏలూరు జిల్లా నూజివీడు నుంచి ఆయన పోటీ చేయనున్నారు.

రాష్ట్ర రాజధాని ప్రాంతంలో కీలకమైన విజయవాడ, మచిలీపట్టణం పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలో పలువురు తెలుగుదేశం నేతలు అయోమయంలో ఉన్నారు.విజయవాడ, మచిలీపట్టణం పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలోని 14 అసెంబ్లీ నియోజకవర్గాలకుగాను 10 మంది అభ్యర్థుల తొలి జాబితాను ఇటీవల ఆపార్టీ నేత చంద్రబాబు ప్రకటించారు. విజయవాడ పశ్చిమ, అవిని గడ్డలు పొత్తులో భాగంగా జనసేనకు కేటాయించారంటున్నారు. మిగిలిన పెనమలూరు, మైలవరం స్థానాలకు సంబంధించి అభ్యర్థులు ఎవ్వరన్నదనే అంశంపై స్పష్టత లేదు.లభించిన సమాచారం ప్రకారం విజయివాడ వెస్ట్‌ను జనసేన ఆశిస్తోంది. ఇక్కడ గత ఎన్నికల్లో అభ్యర్ధిగా నిలిచిన పోతిన మహేష్‌కే టిక్కెట్టు లఃభిస్తుందంటున్నారు. అయితే చంద్రబాబు ఈ స్థానంలో పవన్ కల్యాణ్‌ను నేరుగా పోటీచేయమన్నట్లు సమాచారం. లేని పక్షంలో అవనిగడ్డనుంచి పోటీ చేయాలని పవన్‌కు కొందరు సూచించినట్లు చెబుతున్నారు. జనసేన మాట అలా ఉంచితే తెలుగుదేశం మాజీ ఎంఎల్‌సీ బుద్దా వెంకన్న ఆ సీటు టిడిపికే ఇస్తారని, తానే పోటీ చేస్తారంటున్నారు.లేని పక్షంలో ఏలాంటి త్యాగాలకైనా సిద్ధమని చెబుతున్నారు. విజయవాడ పశ్చిమ, అవనిగడ్డ వైకాంగ్రెస్ కంచుకోటలు లాంటివంటున్నారు.ఇక్కడ అభ్యర్థులు ఆషామాషీ స్థాయిలో ఉంటే గెలవరనే భావన ఉంది.అవనిగడ్డలో మండలి బుద్ధ ప్రసాద్‌కు సీటు లేదనే చెబుతున్నారు.ఇక పెనమలూరుపై మాజీ ఎంఎల్ఏ బొడే ప్రసాద్ ఆశలు పెట్టుకున్నారు. అయితే ఇక్కడ నుంచి మైలవరం శాసనసభ్యుడు కృష్ణ ప్రసాద్ పోటీ చేసే అవకాశాలున్నాయంటున్నారు. సిట్టింగ్ ఎంఎల్ఏ,బీసీ వర్గానికి చెందిన కొలసు పార్ధసారధి,టీడీపీలో చేరి నూజి వీడు నుంచి పోటీ చేస్తున్నారు.ఇక్కడ నుంచి పోటీ చేస్తే జనసేనతో పొత్తున్నందున రెండు అగ్రవర్ణ సామాజిక కోట్లు టిడిపికే పడతాయనే ఆశతో ఆ పార్టీ ఉంది.1

# రెడ్ల పెత్తనమేంటి?

>> దని అంటూనే ఇలాంటి చర్యలను తాను ఉపేక్షించబోనని చెబుతూ పార్టీ అని కూడా చూడనని హెచ్చరించారు.

కాగా ధర్మాన చేసిన వ్యాఖ్యలు స్థానికంగానే కాకుండా ఉత్తరాంధ్రా రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారాయి.

ఎవరిని ఉద్దేశించి ఆయన ఈ విధమైన కామెంట్స్ చేసి ఉంటారనేది చర్చనీయాంశమైంది.

# రేపో మాపో వసంత కృష్ణ ప్రసాద్ టిడిపిలోకి!

**విజయవాడ,ఫిబ్రవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ మరో రెండు రోజుల్లో టిడిపిలో చేరబోతున్నారు.తాను రాజకీయ కుటుంబం నుంచి వచ్చానన్నారు. రాజకీయాలు ఎన్నికల వరకు మాత్రమేనన్నారు. తరువాత ప్రత్యర్ధి పార్టీ విధానాలను విమర్శించాలని,వ్యక్తిగతం కాదని,అందరితో మంచి సంబంధాలుండాలని నమ్ముతానన్నారు. వైఎస్సార్సీలో ఆ వాతావరణం లేదన్నారు.సంక్షేమ పథకాలు అందరికి బర్త్‌డే కేక్‌లు మాదిరిగా ప్రభుత్వం అందిస్తోందన్నారు.అభివృద్ధి పనులు చేసిన కాంట్రాక్టర్లుకు మాత్రం బిల్లులు ఇవ్వడం లేదన్నారు. సిఎం జగన్ విధానాలపై మరిన్ని విమర్శలు ఆయన చేసారు.తాను చంద్రబాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో రెండు రోజుల్లోపు చేరుతానన్నారు. వైకాంగ్రెస్ పార్టీలో ఉండలేకే టిడిపిలో చేరుతున్నానని తెలిపారు. విపక్షనేతలను తిట్టేవారికి వైకాంగ్రెస్ పార్టీలో టిక్కెట్లు ఇస్తారని దుయ్యబట్టారు. టిడిపిలో చేరిన తరువాత చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తానన్నారు. టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావుతో తనకు వ్యక్తిగత విబేధాలు లేవన్నారు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:26/02/24

| DAY - SINGAM SERIES Dr No:228 | DAY - KUIL SERIES Dr No:228 |
|---|---|
| 1st Prize Rs.100000/- 625921 | 1st Prize Rs.100000/- 939234 |
| 2nd Prize Rs.7000/- 24625 | 2nd Prize Rs.7000/- 54714 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03905 21089 22475 41687 43733 | 12359 14034 14631 16848 16856 |
| 49899 55657 65608 72803 78712 | 26781 36401 36416 74590 89970 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0420 1638 2360 2718 4081 5683 6751 | 0057 2257 2489 2673 2695 4852 5149 |
| 6764 7771 9879 | 6610 6611 8653 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1351 2023 2597 3917 4509 5137 8132 | 4369 4816 5234 5339 5770 7054 7336 |
| 8674 8765 9788 | 7397 8298 9170 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0161 1264 2574 3868 5945 7792 9274 | 0017 1378 2599 4189 5545 7364 8696 |
| 0271 1565 2584 3880 6198 7814 9281 | 0050 1477 2668 4353 5552 7389 8835 |
| 0359 1639 2690 4058 6260 7960 9282 | 0100 1536 2747 4517 6077 7400 9050 |
| 0368 1666 2694 4211 6633 7975 9456 | 0394 1622 2908 4518 6136 7454 9205 |
| 0421 1715 3158 4554 6701 8274 9619 | 0438 1800 3000 4542 6184 7463 9347 |
| 0433 1723 3193 4684 6755 8462 9635 | 0590 1897 3206 4557 6283 7563 9578 |
| 0715 1732 3205 4752 6793 8636 9902 | 0734 1942 3238 4615 6289 7737 9602 |
| 0803 1774 3282 4910 6910 8686 9904 | 0837 2069 3350 4813 6348 7814 9621 |
| 0818 1819 3350 4962 7042 8826 9947 | 0854 2088 3445 5103 6365 7831 9638 |
| 0855 1878 3529 5026 7053 8827 9952 | 0942 2128 4073 5117 6375 7872 9881 |
| 0885 1885 3653 5142 7072 8923 | 1099 2145 4081 5192 6530 7978 |
| 0963 1937 3688 5307 7265 8968 | 1167 2185 4124 5290 6907 8279 |
| 0981 2182 3714 5314 7335 9082 | 1192 2373 4163 5366 7150 8306 |
| 1068 2251 3792 5600 7339 9204 | 1198 2437 4165 5475 7246 8553 |
| 1174 2426 3813 5667 7359 9248 | 1256 2548 4168 5477 7337 8661 |

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:26/02/24

| DAY - ROSA SERIES Dr No:228 | DAY - DEAR SERIES Dr No:228 |
|---|---|
| 1st Prize Rs.100000/- 122463 | 1st Prize Rs.100000/- 368986 |
| 2nd Prize Rs.7000/- 31766 | 2nd Prize Rs.7000/- 56331 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04542 18095 39796 58451 69405 | 02829 04500 26108 26212 31294 |
| 86136 87049 91395 92578 94661 | 37129 37847 57240 74439 90053 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0209 3233 3560 3675 4525 4662 6955 | 0296 2372 2598 3159 4841 4939 6114 |
| 7126 7286 9558 | 6626 7793 9936 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0190 0523 1333 1820 5027 6547 6641 | 0173 1061 1215 2735 2982 6143 6558 |
| 7752 8216 8809 | 8115 8535 9734 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0130 1601 3482 5368 6143 7058 9240 | 0131 1539 2737 4803 6218 7549 9156 |
| 0300 1932 3705 5423 6145 7080 9344 | 0160 1664 3562 4894 6329 7593 9351 |
| 0402 2041 3753 5514 6163 7345 9416 | 0209 1901 3679 4935 6394 7662 9460 |
| 0598 2211 3900 5573 6214 7668 9490 | 0213 1943 3772 4965 6458 7753 9488 |
| 0735 2311 3984 5591 6303 7704 9572 | 0429 2107 3795 4978 6615 7931 9531 |
| 0778 2352 4017 5736 6425 7755 9691 | 0431 2183 3947 5029 6624 8423 9571 |
| 1025 2518 4090 5821 6488 7937 9770 | 0467 2280 4047 5371 6773 8440 9671 |
| 1050 2796 4190 5859 6562 8025 9810 | 0580 2517 4070 5522 6839 8484 9769 |
| 1166 2860 4356 5884 6565 8369 9813 | 0651 2582 4073 5625 6844 8584 9856 |
| 1181 2862 4548 5935 6632 8465 9937 | 0708 2591 4142 5666 6918 8669 9925 |
| 1271 2932 5091 5985 6642 8550 | 0863 2616 4369 5673 6953 8752 |
| 1330 2978 5119 5997 6685 9045 | 0866 2631 4397 5756 7037 8857 |
| 1345 3030 5124 6113 6691 9117 | 1262 2639 4472 6036 7141 8967 |
| 1358 3270 5167 6131 6747 9118 | 1263 2646 4544 6149 7471 8988 |
| 1535 3408 5318 6140 6915 9153 | 1266 2656 4592 6198 7494 9075 |

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:26/02/24

| DAY - THANGAM SERIES Dr No:228 | DAY - VAIRAM SERIES Dr No:87 |
|---|---|
| 1st Prize Rs.100000/- 854670 | 1st Prize Rs.50000/- 795272 |
| 2nd Prize Rs.7000/- 15472 | 2nd Prize Rs.7000/- 75092 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 07251 07292 12565 20709 58040 | 06103 26119 26990 34292 34611 |
| 64321 65886 71065 80345 81964 | 53248 55659 57575 60942 68561 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1783 2507 2861 5443 5478 6286 7898 | 2021 2755 3291 4753 6174 7355 7405 |
| 8775 9827 9940 | 8166 8516 8930 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1638 2450 3157 4744 5092 6681 7045 | 0289 1016 1733 3324 3485 5213 5732 |
| 7256 8024 9188 | 5780 8302 9082 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0080 0712 2021 4310 5564 7131 8936 | 0069 1556 2905 4668 5644 7750 8817 |
| 0095 0715 2134 4377 5573 7400 9095 | 0114 1653 3088 4685 5737 7755 8879 |
| 0101 0822 2219 4502 5608 7440 9155 | 0234 1761 3279 4754 5793 7841 8989 |
| 0238 0846 2586 4616 5927 7445 9170 | 0340 1855 3310 4778 5885 7933 9014 |
| 0262 0908 2609 4748 6196 7476 9262 | 0342 1909 3506 4822 6014 8123 9024 |
| 0271 1030 2833 4831 6298 7480 9605 | 0562 2006 3542 4835 6236 8126 9128 |
| 0279 1034 2931 4874 6339 7626 9755 | 0567 2137 3613 4875 6427 8224 9417 |
| 0332 1059 2964 4947 6509 7679 9826 | 0660 2234 3769 4876 6500 8252 9494 |
| 0419 1176 2994 5070 6755 7817 9949 | 0697 2285 3788 4937 6643 8435 9591 |
| 0500 1213 3214 5215 6811 8220 9960 | 1008 2457 3887 4939 6752 8438 9706 |
| 0550 1425 3438 5248 6889 8455 | 1329 2490 3899 5176 6976 8605 |
| 0571 1435 3575 5258 6895 8480 | 1350 2611 4243 5348 7034 8639 |
| 0589 1467 3661 5279 6932 8519 | 1353 2619 4308 5364 7372 8674 |
| 0645 1540 4126 5349 6972 8752 | 1395 2728 4374 5442 7374 8690 |
| 0701 1596 4232 5451 6982 8798 | 1457 2803 4648 5595 7678 8693 |

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:26/02/24

| DAY - NALLANERAM SERIES Dr No:228 | DAY - MANI SERIES Dr No:87 |
|---|---|
| 1st Prize Rs.50000/- 216141 | 1st Prize Rs.50000/- 527729 |
| 2nd Prize Rs.7000/- 06576 | 2nd Prize Rs.7000/- 83201 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01426 08158 20285 27209 45210 | 05526 15160 18626 40622 55726 |
| 47093 63385 64906 79744 97754 | 66720 73407 73738 76951 80148 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1432 1753 2357 2919 5497 7170 7526 | 1355 1683 1741 2212 8058 8585 8796 |
| 7600 8037 8901 | 9064 9391 9968 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0367 0737 2471 2743 5650 5845 5888 | 0864 1444 1479 2159 2163 5001 6301 |
| 6122 7622 9567 | 7734 8947 8964 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0178 1977 3370 4962 5806 7095 9363 | 0054 1876 2963 4498 5768 6946 8573 |
| 0268 2310 3410 4964 5822 7522 9387 | 0080 2119 3041 4556 5948 6983 8794 |
| 0429 2412 4004 4980 5909 7572 9392 | 0268 2173 3181 4589 6055 6990 9012 |
| 0482 2435 4060 5016 6200 7630 9534 | 0341 2245 3242 4592 6225 7007 9158 |
| 0527 2532 4118 5040 6252 7764 9588 | 0594 2298 3301 4628 6260 7159 9499 |
| 0645 2856 4223 5080 6399 7902 9630 | 0707 2397 3392 4875 6268 7169 9580 |
| 0738 2946 4353 5138 6434 8417 9670 | 0744 2424 3574 4970 6329 7355 9816 |
| 0779 2991 4395 5184 6715 8664 9885 | 1259 2486 3641 4987 6331 7363 9827 |
| 0936 3048 4428 5236 6742 8686 9914 | 1293 2487 3702 5232 6360 7405 9870 |
| 1097 3124 4446 5353 6783 8739 9998 | 1326 2552 3737 5429 6461 7496 9893 |
| 1153 3159 4486 5451 6784 8798 | 1492 2564 3840 5527 6642 7521 |
| 1172 3182 4559 5480 6799 8830 | 1586 2583 3997 5528 6679 7980 |
| 1232 3212 4635 5601 6925 8947 | 1603 2743 4126 5540 6780 8272 |
| 1664 3252 4792 5626 7031 9225 | 1773 2790 4328 5559 6792 8467 |
| 1973 3255 4840 5723 7084 9234 | 1833 2961 4417 5713 6861 8513 |

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:26/02/24


| DAY - KUMARAN SERIES Dr No:228 | DAY - VISHNU SERIES Dr No:228 |
|---|---|
| 1st Prize Rs.50000/- 457218 | 1st Prize Rs.50000/- 845703 |
| 2nd Prize Rs.7000/- 72920 | 2nd Prize Rs.7000/- 35613 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04880 15998 30005 46871 49159 | 09517 29015 33581 55431 57135 |
| 56545 69781 72841 92187 97693 | 73019 75044 77784 78723 84683 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0167 0693 1867 2107 3443 3587 4948 | 1587 2417 2484 2524 3459 4607 5154 |
| 7074 8335 9543 | 5723 6282 7788 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1828 2058 2896 4702 5193 6688 7695 | 1271 1359 4152 4941 6247 6303 6381 |
| 8085 8201 8970 | 6893 8104 8767 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0021 1319 2783 4924 6322 7305 9129 | 0058 1750 3447 4506 6338 7926 8962 |
| 0031 1578 2947 4930 6562 7362 9196 | 0079 1790 3537 4826 6350 7989 8977 |
| 0094 1605 3026 4939 6574 7381 9338 | 0323 1797 3644 4837 6436 8008 9047 |
| 0199 1636 3040 4981 6578 7592 9469 | 0397 1844 3723 4850 6511 8112 9109 |
| 0270 1637 3122 5046 6647 7787 9498 | 0689 2054 3750 5270 6552 8155 9644 |
| 0389 1783 3168 5176 6682 7967 9614 | 0806 2163 3862 5274 6799 8197 9672 |
| 0492 1912 3334 5190 6808 7986 9801 | 0809 2175 3912 5317 7181 8219 9731 |
| 0557 1979 3388 5320 6831 8279 9939 | 0877 2803 4022 5470 7305 8333 9782 |
| 0678 2110 3645 5453 6861 8412 9949 | 0980 2838 4137 5484 7422 8364 9861 |
| 0826 2220 3791 5505 6895 8432 9994 | 1188 2923 4139 5558 7513 8389 9944 |
| 0849 2334 3971 5557 6965 8478 | 1220 2973 4234 5604 7561 8408 |
| 1002 2513 4181 5649 7014 8621 | 1289 3070 4296 5661 7645 8420 |
| 1214 2524 4239 5745 7121 8632 | 1455 3095 4352 5748 7679 8744 |
| 1288 2603 4268 5912 7176 8909 | 1504 3132 4369 5929 7708 8802 |
| 1312 2629 4874 6200 7269 9047 | 1573 3230 4497 6266 7841 8937 |

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:26/02/24

| DAY - SWARNALAXMI SERIES Dr No:228 | DAY - LION SERIES Dr No:87 |
|---|---|
| 1st Prize Rs.50000/- 241675 | 1st Prize Rs.50000/- 527671 |
| 2nd Prize Rs.7000/- 96529 | 2nd Prize Rs.7000/- 73208 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 17412 17603 28970 39226 39884 | 16326 27501 38319 49584 51449 |
| 52355 52979 63376 74372 85489 | 62549 73703 84261 95104 95372 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 3125 5409 6005 6074 7328 7811 7939 | 1111 1454 4644 4660 4786 4895 4898 |
| 8420 8900 9265 | 8731 9634 9841 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0609 0800 1757 2969 4246 5217 6737 | 0119 0229 1608 1745 5802 6991 7781 |
| 7738 9167 9301 | 7988 9274 9341 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0016 1533 3225 4287 5563 6955 8531 | 0005 1717 3120 4593 5670 6730 7916 |
| 0129 1582 3233 4347 5598 6994 8678 | 0037 1744 3129 4619 5672 6759 8483 |
| 0166 1739 3326 4351 5657 7071 9097 | 0138 1968 3441 4629 5682 6796 8503 |
| 0219 1762 3363 4458 5722 7186 9254 | 0277 2173 3507 4651 5685 6977 8660 |
| 0260 1769 3375 4532 5745 7332 9340 | 0286 2191 3711 4732 5687 7125 8669 |
| 0280 2070 3410 4689 5754 7621 9558 | 0324 2203 3734 4760 5778 7207 8911 |
| 0311 2105 3484 4772 5891 7702 9637 | 0562 2226 4000 4764 5916 7352 8924 |
| 0428 2120 3687 4786 6371 7857 9664 | 0617 2327 4173 4963 5963 7390 9501 |
| 0439 2213 3723 4961 6479 8132 9807 | 0697 2362 4256 4980 6335 7448 9751 |
| 0604 2576 3770 5011 6488 8210 9886 | 0757 2414 4333 4990 6351 7686 9879 |
| 0617 2650 3782 5127 6580 8217 | 0852 2728 4530 5062 6390 7702 |
| 0695 2718 3848 5156 6601 8270 | 1139 2736 4533 5159 6401 7721 |
| 0895 2830 4019 5488 6606 8379 | 1325 2756 4563 5196 6498 7798 |
| 1429 2879 4029 5536 6781 8434 | 1632 2889 4566 5385 6688 7820 |
| 1432 3093 4132 5544 6929 8474 | 1680 2965 4583 5667 6701 7902 |

# జనసేనలో చేరిన కొత్తపల్లి సుబ్బారాయుడు

**విజయవాడ,ఫిబ్రవరి26,ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు సోమవారం జనసేన పార్టీలో చేరారు.హైదారాబాద్‌లో జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్‌ను నేరుగా కలుసుకున్నారు.ఆయనకు జెఎస్పీ కండువా కప్పి పార్టీలోకి పవన్ ఆహ్వానించారు.పవన్‌కు సుబ్బారాయుడు పుష్పగుచ్ఛం అందజేసారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపు కృషి చేయాలని కోరారు.కొత్తపల్లి చేరికతో పశ్చిమగోదావరి జిల్లాలో జనసేపకు కొత్త ఉత్సాహం వస్తుందని ఆయన సేవలు పార్టీకి ఎంతో అవసరమని పవన్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. తెలుగుదేశం పార్టీతో గతంలో అత్యంత సన్నిహిత సంబంధాలు కొత్తపల్లి సుబ్బారాయుడు నెరపారు. ఉమ్మడి ఎపికి చంద్రబాబు ముఖ్య మంత్రిగా ఉన్న సమయంలో ఆయన విద్యుత్తు శాఖా మంత్రిగా పనిచేసారు. 2009లో ప్రజారాజ్యం పార్టీలో కీలకంగా వ్యవహరించారు. పార్టీ కాంగ్రెస్‌లో వీలనం కావడంతో ఆ పార్టీలో కొనసాగారు. ఉపఎన్నికల్లో ఎమ్మెల్యే అయ్యారు.



శనివారం హైదరాబాద్‌లో పవన్ సమక్షంలో జనసేనలో చేరిన కొత్తపల్లి సుబ్బారాయుడు

2014 నాటికి తిరిగి టిడిపిలో చేరారు.కాపు కార్పోరేషన్ చైర్మన్ చేసారు.అనంతర పరిణామాలో తిరిగి వైకాంగ్రెస్‌లో చేరారు.జిల్లా పునర్విభజన సమయంలో ఆయన పార్టీ నిర్ణయాలకు వ్యతిరేకంగా వ్యవహరించారనే అభియోగంపై వైకాంగ్రెస్‌ను సస్పెండ్ అయ్యారు. ఇప్పుడు జనసేనలో చేరారు.

# పేదలకు ప్రతినెల 5 వేలు

>> ద్వారా కాంగ్రెస్ క్యాడర్‌లో ఉత్సాహం కనిపించింది. సభలో మాజీ మంత్రి ఎన్.రఘువీరారెడ్డి ప్రత్యేకంగా ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ప్రసంగానికి తెలుగులో అనువాదం చేశారు. కాంగ్రెస్ పార్టీ తరుపున అనంతపురం నుంచి ఎన్నికల సంగ్రామం పూరించేందుకు సోమవారం వామపక్ష పార్టీలతో కలిసి కాంగ్రెస్ భారీ బహిరంగ సభ నిర్వహించింది. ఈ సభకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి భారీ జన సమీకరణ చేశారు. ఈ సభలో కాంగ్రెస్ పార్టీ తరుపున ప్రతి పేదవానికి నెలకు రూ.5వేలు అకౌంట్‌లో వేస్తామని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్, వామపక్ష అభ్యర్థులను గెలిపించి ప్రధాని మోడీకి బుద్ధి చెప్పాలని ఎఐసిసి అధినేత మల్లిఖార్జున ఖర్గే, పిసిసి అద్యక్షురాలు షర్మిల ప్రకటించడం విశేషం. సభలో ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రూ.5వేలు ఇస్తామని ప్రకటించడంతో ఇతర కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు కలిసి వైఎస్.షర్మిల కూడా చప్పట్లతో ఆనందాన్ని పంచుకున్నారు. సభలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వైఎస్.షర్మిల కాంగ్రెస్ అగ్రనేతలు కెవిపి రామచంద్రరావు, తెలంగాణ కాంగ్రెస్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎపి కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్‌తోపాటు కాంగ్రెస్ నేతలు ఎన్.రఘువీరారెడ్డి, పల్లం రాజు, జెడి శీలం, కనుమూరి బాపిరాజు, డా.శైలజానాథ్, రుద్రం రాజు, జంగా గౌతమ్ తదితర నేతలు, కార్యకర్తల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ వరాలు ప్రకటించడం విశేషం. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు, తదితర ముఖ్య నేతలు కూడా ఈ సభకు హాజరయ్యారు. కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు దాదా గాంధీ, ఎస్సీ సెల్ అధ్యక్షులు శంకర్, పెనుకొండ కాంగ్రెస్ నేత కెటి.శ్రీధర్, అనంతపురం జిల్లాకు సంబంధించి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ప్రతాప్‌రెడ్డి, సత్యసాయి జిల్లా అధ్యక్షులు సుధాకర్, సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, సిపిఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్ పాల్గొన్నారు. అనంతపురం కాంగ్రెస్ సభలో కాంగ్రెస్, వామపక్షాలతో కలిసి ఎన్నికల్లో ముందుకు పోతున్నట్లు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపిపైన, రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి పైన ప్రతిపక్ష పార్టీలైన చంద్రబాబుపై సభలో కాంగ్రెస్ నేతలు తీవ్రస్థాయిలో ఆరోపణలు చేయడం చర్చనీయాంశంగా మారింది. ఎఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే తన ప్రసంగంలో.. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వ తీరును ఎండగట్టారు. వైఎస్ షర్మిల తన ప్రసంగంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న సిఎం జగన్ ప్రభుత్వ తీరును గత ఐదేళ్లలో జగన్ అనుసరించిన విధానాలను తప్పు పడుతూనే మరోవైపు ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు తీరును కూడా బిజెపితో దోస్తి కొనసాగించడంపై నిప్పులు కురిపించారు. ఓ వైపు జగన్‌ను, మరోవైపు చంద్రబాబునాయుడును సభలో వైఎస్.షర్మిల ఏకి పారేశారు. వైఎస్ షర్మిల ప్రసంగాన్ని సభకు వచ్చిన వారు ఆసక్తిగా ఆలకించారు. శర్మిల ప్రసంగం విమర్శనాత్మకంగా టిడిపి తీరును, అటు వైసీపీ తీరును దుయ్యబడుతూ పలు అంశాలపై మాట్లాడినప్పుడు ప్రజలు ఆసక్తిగా విన్నారు. అయితే ప్రజల నుంచి పెద్ద ఎత్తున స్పందన మాత్రం కనించలేదని చెప్పవచ్చు.

## వారం - వర్జ్యం

తేది :27-02-2024, మంగళవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, బహుళపక్షం
తదియ తె.1.54, హస్త పూర్తి
వ.మ.1.58-3.46, దు.ఉ.8.58-9.45
21) రా.11.03-11.50, శతభిష కార్తె
శుభసమయం ఉ.7.30-8.15
రాహుకాలం-మ.3.00-4.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** ఋణం ఇవ్వడం, తీసుకోవడం రెండూ కలిసి రావు. కొనుగోలు అమ్మకాలు సాగిస్తారు.

**వృషభం :** కష్టసాధ్యమైన పనులను కూడా సులభంగా పూర్తి చేసుకోగలుగుతారు.

**మిథునం :** చర్చలు ఫలిస్తాయి. రాజకీయ వ్యవహారాలకు అనుకూలంగా ఉంటుంది.

**కర్కాటకం :** వాయిదా పడుతూ వస్తున్న కార్యక్రమాలు సానుకూల పడే సూచనలున్నాయి

**సింహం :** ఉన్నత స్థాయి వర్గం వారు కూడా మీ సలహాలను, సూచనలను పాటిస్తారు.

**కన్య :** నిజాయితీగా వ్యవహరిస్తారు. గృహ సంబంధమైన విషయముల పట్ల దృష్టిని సారిస్తారు.

**తుల :** మీ అభిప్రాయాలలో రాజీ ధోరణి ఏర్పడుతుంది. క్షణం తీరిక లేకుండా గడుపుతారు.

**వృశ్చికం :** చిన్నపాటి వివాదాలను ఆదిలోనే పరిష్కరించుకుంటారు. శ్రమ అధికంగా ఉంటుంది.

**ధనుస్సు :** స్థిరాస్తి వ్యవహారాలలో కీలకమైన నిర్ణయాలను తీసుకుంటారు. ప్రయాణాలు.

**మకరం :** ఆర్థికాభివృద్ధిని సాధించడానికి నూతన మార్గాలను అన్వేషిస్తారు. ధనలాభ సూచన.

**కుంభం :** సులభంగా కావలసిన పనులకు కూడా ప్రయాస పడవలసి వస్తుంది. విందు, వినోదాలు.

**మీనం :** రహస్య సమాచారం వెలుగు చూస్తుంది. దేవాలయాలను సందర్శిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కో॥, హైదరాబాద్

# టిటిడి నుండి రమణదీక్షితులు ఔట్

## టిటిడిపై నిందారోపణలతో గౌరవ ప్రధాన అర్చకుడిగా తొలగింపు



**తిరుమల,ఫిబ్రవరి 26ప్రభాతవార్తప్రతినిధి:** కోట్లాది మంది హిందూ భక్తుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ,తిరుమల తిరుపతిదేవస్థానం పాలనా నిర్ణయాలకు వ్యతిరేకంగా ప్రవర్తించిన తిరుమల ఆలయ మాజీ ప్రధాన అర్చకుడు, గౌరవ ప్రధాన అర్చకుడు డాక్టర్ ఏవి రమణదీక్షితులును ఉద్యోగం నుండి తొలగిస్తూ టిటిడి నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు సోమవారం తిరుమలలో జరిగిన ధర్మకర్తలమండలి సమావేశంలో ఆయనను తొలగించాలని తీర్మానం చేసినట్లు టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ప్రకటించారు. టిటిడిలో వైఖానస ఆగమం ప్రకారం సాక్షాత్తు దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి నిత్యకైంకర్యాల్లో, సేవల్లో అగ్రగామిగా సుమారుగా నాలుగుదశాబ్దాల పాటు విధులు నిర్వహించిన ప్రధాన అర్చకుడు రమణదీక్షితులు ఇటీవల ఏకంగా టిటిడి అధికారులు, పాలకమండలి,జియ్యంగార్లు,ఆలయ అర్చకులతో బాటు అహోబిల మఠంపై నిందా రోపణలు చేశారు. గతంలోనూ ఈయన ఆలయం లోపల తవ్వకాలు, మరమ్మతులు అనధికారికంగా చేపట్టారని, స్వామివారికి నిత్య కైంకర్యాలు సక్రమంగా నిర్వహించడంలేదని, సమయానికి నైవేద్యం పెట్టడం లేదనే బలమైన ఆరోపణలు మీడియాప్రతినిధుల సమావేశం నిర్వహించి వెల్లడించారు. అంతేగాక స్వామివారి ఆలయ హుండీలో కానుకలు వేయవద్దని కూడా భక్తులకు విజ్ఞప్తి చేశారు. ఏకంగా మూడు సంవత్సరాలుగా ఆలయానికి [illegible] విధులు నిర్వహణకు దూరంగా ఉంటున్నారని ఇటీవల ఆలయ ప్రధాన అర్చకులు కూడా వెల్లడించారు. ఈ నేపథ్యంలో రమణ దీక్షితుల బాధ్యతారాహిత్యాన్ని, నిందారోపణలను తీవ్రంగా పరిగణించిన టిటిడి బోర్డు ఎట్టకేలకు సోమవారం ఉద్యోగం నుండి తొలగించింది. ఐదు సంవత్సరాల క్రితం 2019వ సంవత్సరంలో టిటిడిలో పనిచేస్తున్న అర్చకులు ప్రభుత్వ నిబంధనల మేరకు 60ఏళ్లకు పదవీవిరమణ చేయాలని గత ప్రభుత్వంలోని టిటిడి పాలక మండలి తీర్మానించి నిర్ణయం తీసుకుంది. అప్పట్లో ఈ కోవలో ఆలయ ప్రధాన అర్చకులుగా ఉన్న రమణదీక్షితులుతోబాటు మరికొందరు అర్చకులు కూడా విధుల నుండి బయటకు వచ్చారు. దీనిపై అప్పట్లో ప్రతిపక్షనేతగా ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని కలిసిన రమణదీక్షితులు పలు అంశాలపై చర్చించారు. ఏకంగా హైదరాబాద్, చెన్నై వంటి నగరాల్లో మీడియాప్రతినిధుల సమావేశంలో టిటిడిపై నిందారోపణలు చేసిన విషయం కూడా విదితమే. ఇటీవల కొంతకాలంగా ఆయన టిటిడి అధికారులు, పాలకమండలి, జియ్యంగార్లు వ్యవహారంపై వీడియో ఆరోపణలు చేయడం తీవ్రంగా పరిగణించిన టిటిడి ఎట్టకేలకు ఆయనను విధుల నుండి తొలగించింది. మరి ఆయన జగన్‌పై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో? స్వామివారి సేవకు దూరంగా ఉంటారా!!అనేది వెల్లడికావలసి ఉంది.

# నియంతపాలనలో నోరువిప్పటం నేరమా?

**టిటిడి ఆలయ గౌరవ ప్రధాన అర్చకుడు రమణ దీక్షితులపై వేటు దారుణం: లోకేష్**

**అమరావతి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త ప్రతినిధి:** నియంత పాలనలో నోరువిప్పటం నేరమా?, తిరుమల ప్రతిష్టను దెబ్బతీసే విధంగా వైకాపా నాయకులు చేస్తున్న అకృత్యాలను బయటపెట్టిన ఆలయ గౌరవ ప్రధాన అర్చకులు రమణ దీక్షితులుపై వేటు వేయడం దారుణమని టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. కొండపై వైకాపా నేతలు, కొంతమంది అధికారులు కలిసి చేస్తున్న దారుణాల గురించి ఆ కలియుగ దైవమే రమణదీక్షితులు నోటి నుంచి భక్తులకు తెలిసేలా చేశారన్నారు. వేసినతప్పులు, పాపాలకు ప్రాయశ్చిత్తం చేసుకోవాల్సింది పోయి రమణదీక్షితులుపై కేసు పెట్టటం, అరెస్టు చేయాలని చూడటం, జగన్ అరాచకానికి నిదర్శనమని అన్నారు. దేవుడి జోలికి వెళ్లినవారు ఎవ్వరూ బాగుపడినట్లు చరిత్రలో లేదన్నారు. దైవంతో ఆటలాడొద్దు అని లోకేష్ వ్యాఖ్యానించారు.

# తిరుమల సమాచారం



## మార్చి 1నుంచి తిరుపతిలో కపిలేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

### 8న మహాశివరాత్రి పర్వదినం

**తిరుమల,ఫిబ్రవరి 26ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానమ్‌కు అనుబంధంగా ఉన్న ప్రసిద్ధ శైవాలయం తిరుపతి కపిలేశ్వరస్వామి ఆలయంలో మార్చి 1వతేదీ నుండి వార్షిక బ్రహ్మోత్సవాలు మొదలుకానున్నాయి.

మార్చి 8వతేదీ శుక్రవారం మహాశివరాత్రి పర్వదినం వేడుకలు అంగరంగ వైభవంగా జరగనుంది. కపిలేశ్వరస్వామి ఆలయంలో పదిరోజుల పాటు మార్చి 10వతేదీ వరకు ఉదయం,రాత్రి వాహనసేవలు,భజన కార్యక్రమాలు జరుగుతాయి. వార్షిక బ్రహ్మోత్సవాల్లో మార్చి 1వతేదీ ఉదయం ధ్వజారోహణం, రాత్రి హంస వాహనం, 2వతేదీ ఉదయం సూర్యప్రభవాహనం, రాత్రి చంద్రప్రభవాహనం, 3న ఉదయం భూతవాహనం, రాత్రి సింహవాహనం, 4న ఉదయం మకర వాహనం, రాత్రి శేషవాహనం, 5న ఉదయం తిరుచ్చి ఉత్సవం,రాత్రి అధికార నందివాహనం, 6వతేదీ ఉదయం వ్యాఘ్రవాహనం, రాత్రి జగవాహనం, మార్చి 7వతేదీ ఉదయం కల్పవృక్షవాహనం, రాత్రి అశ్వవాహనం, 8న ఉదయం రథోత్సవం(భోగితేరు), రాత్రి నందివాహనం, 9వతేదీ ఉదయం పురుషామృగవాహనం, సాయంత్రం స్వామివారి కల్యాణోత్సవం, రాత్రి తిరుచ్చివాహనం, 10వతేదీ ఉదయం త్రిశూల స్నానం, సాయంత్రం ధ్వజావరోహణం,రాత్రి రావణాసుర వాహనంతో ముగుస్తాయి.

# సంపర్క్‌క్రాంతికి పూర్తి స్థాయి విద్యుత్ రైలింజన్

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల మీదుగా తిరిగే కర్ణాటక సంపర్క్ క్రాంతి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులకు మార్చి 02 నుంచి పూర్తిస్థాయిలో విద్యుత్ రైలింజన్లతో నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. యశ్వంతపూర్-హజరత్ నిజాముద్దీన్-యశ్వంతపూరుల మధ్య వారానికి ఐదు రోజులపాటు తిరిగే నెంబర్ 12649/50 కర్ణాటక సంపర్క్ క్రాంతి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ సర్వీసులకు ప్రస్తుతం యశ్వంతపూర్-హుబ్లీ, కాచిగూడ-హజరత్ నిజాముద్దీన్‌ల మధ్య మాత్రమే విద్యుత్ రైలింజన్‌లతో నడుపుతుండగా, హుబ్లీ, గుంతకల్లు, ద్రోణాచలం, కర్నూలు, గద్వాల, మహబూబ్‌నగర్, కాచిగూడల మధ్య డీజిల్ ఇంజన్‌తో నడుపుతున్నామని, ఈ మార్గంలో పూర్తిస్థాయిలో విద్యుద్దీకరణ అందుబాటులోకి రావడంతో ఈ రైలు సర్వీసులను ఈ చివరి నుంచి ఆ చివరి వరకు (ఎండ్ టు ఎండ్) పూర్తిస్థాయిలో విద్యుత్ రైలింజన్లతో నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు వివరించాయి.

# మద్యపాన నిషేధం చేయలేని వైఎస్సార్సీ ప్రభుత్వం

## తిరుపతిలో ప్రజాస్వామ్యపాలన సాగడం లేదు: టిడిపి నేతలు సుగుణమ్మ, నరసింహయాదవ్



సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి ఇన్‌ఛార్జి సుగుణమ్మ

**తిరుపతి,ఫిబ్రవరి 26ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఒకేఒక ఛాన్స్‌అంటూ ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం, ముఖ్యమంత్రి జగన్ ఇచ్చిన హామీలన్నీ విస్మరించారని టిడిపి తిరుపతి ఇన్‌ఛార్జిలు సుగుణమ్మ, నరసింహయాదవ్ అన్నారు. ఐదేళ్ళ కాలంలో ప్రజల నడ్డివిరిచేలా విద్యుత్‌ఛార్జీల బాదుడు మోపారని, సామాన్యప్రజలు విద్యుత్‌బిల్లులు చూస్తేనే షాక్ తగిలేలా వైసిపి నేతలు చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని, తిరుపతిలో ఆ ఇద్దరు నేతలు తప్ప మిగిలిన వాళ్ళు ఎవరూ కూడా నోరుతెరిచే అవకాశం లేని పాలన సాగుతోందన్నారు. తండ్రీకొడుకులిద్దరూ తిరుపతిని అభివృద్ధిచేశామని గొప్పలు చెప్పుకుంటున్నారు తప్ప ఏం అభివృద్ధిచేశారో మీడియా సమక్షంలో ప్రజలకు వివరించాలని నిలదీశారు. తిరుపతి నగరంలో మాస్టర్‌ప్లాన్ రోడ్లు ఎవరికోసం వేశారని, దీనివల్ల ఎందరికి ప్రయోజనం అని ప్రశ్నించారు. మాస్టర్‌ప్లాన్ రోడ్లకు భూములిచ్చిన వాళ్ళకు టిడిఆర్ బాండ్లలో కూడా అక్రమాలు చోటుచేసుకున్నాయని, ప్రతిపనికి కమీషన్‌లు లేనిదే ఆ ఇద్దరు నేతలు అంగీకరించరని, నిద్ర కూడా పోరని ఘాటుగా విమర్శించారు. తిరుపతిలో భూకబ్జాలు పెరిగిపోయాయయని, నగర పాలకసంస్థలో ఆయన చెప్పిందే వేదంగా దారాదత్తం చేసేశారన్నారు.

తిరుపతిలో వైసిపి నేతలు, రాష్ట్రప్రభుత్వం మోసాలపై సోమవారం టిడిపి ఇన్‌ఛార్జి సుగుణమ్మ, నరసింహయాదవ్, పరిశీల కుడు చిట్టిబాబు, నేతలు పుష్పావతియాదవ్, ఆర్‌సి మునికృష్ణ, దంపూరిభాస్కర్, శ్రీధర్ వర్మ, వట్టికుంట చిన్నబాబు తదితరులుతో కలసి మీడియా సమావేశం నిర్వహించారు.

# స్టేషన్ల పునరభివృద్ధికి శంకుస్థాపన

## గుడివాడ రైల్వేస్టేషన్ అభివృద్ధికి 26.78కోట్లు

**గుడివాడ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** గుడివాడ రైల్వే స్టేషన్‌లో అమృత్ భారత స్టేషన్ల శంకుస్థాపన, పునరాభివృద్ధి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. స్టేషన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వేదికపై చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు, ప్రధాని నరేంద్రమోడీ వర్చువల్‌గా చేసిన 554 అమృత్ భారత్ స్టేషన్ల ప్రారంభోత్సవ వేడుకల ప్రత్యక్ష ప్రసారం రైల్వే అధికారులు నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో రైల్వే అధికారులు విజయవాడ సీనియర్ డివిజనల్ ఎన్విరాన్మెంటల్ కీపింగ్ మేనేజర్ ఎం.కిషోర్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామినేని వెంకటకృష్ణ,బిజెపిజిల్లా అధ్యక్షుడు గుత్తికొండ శ్రీరాజబాబు,జిల్లా ప్రధానకార్యదర్శి అంగడాల సతీష్‌లు మాట్లాడుతూదేశవ్యాప్తంగా 554స్టేషన్ల పురాభివృద్ధి, 15వందల రోడ్ ఓవర్ బ్రిడ్జిలు, అండర్ పాస్‌ల శంకుస్థాపన, ప్రారంభోత్సవాలను జాతికి అంకితం చేయడం జరిగిందన్నారు. విజయవాడ డివిజన్ పరిధిలో 22 అండర్ పాస్‌లు, పది రైల్వే స్టేషన్‌లను అమృత్‌స్టేషన్లుగా అభివృద్ధి చెందుతాయన్నారు. గుడివాడ రైల్వే స్టేషన్ పునరాభివృద్ధికి రూ.26.78కోట్లనిధులు మంజూరు అయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ రైల్వే స్టేషన్ మాస్టర్ డి.రమేష్‌బాబు, సిసిఐ భగవాన్‌నాయక్, అసిస్టెంట్‌కమిషనర్ కృష్ణారావు, బిజెపి అధ్యక్షుడు ఎర్రపోతు అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.100కోట్లతో గీతం 'మూర్తి' పరిశోధనా కేంద్రాలు

## వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్ధవట్టం

**విశాఖపట్నం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** విజ్ఞానశాస్త్ర పరిశోధనలను బలోపేతం చేయడానికి, అంతర్జాతీయ స్థాయిలో ర్యాంకింగ్‌ను సాధించడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం రూ.100కోట్ల రూపాయలతో విశాఖ, హైదరాబాద్, బెంగళూరు ప్రాంగణాలలో మల్టీ డిసిప్లినరీ యూనిట్ ఆఫ్ రీసెర్చ్ ఆన్ ట్రాన్స్ లేషనల్ ఇనిషియేటివ్స్ (మూర్తి) పరిశోధనా కేంద్రాలను అభివృద్ధి చేస్తోందని విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ దయానందసిద్ధవట్టం పేర్కొన్నారు. గీతంమూర్తి పరిశోధన కేంద్రంలో సోమ వారం ఏర్పాటు చేసి విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. భోదనతో పాటు పరిశోధనలలోను విశ్వవిద్యాఆయాన్ని అంతర్జాతీయ స్థాయిలో నిలపడానికి ప్రణాళికాయుతంగా కృషిచేస్తున్నామని ఆయన తెలిపారు. అత్యున్నత స్థాయి పరిశోదనలను నిర్వహించడానికి వీలుగా వివిధ కేంద్ర పరిశోధన సంస్థలలో కీలకస్థానాలలో పనిచేసిన వారిని డీన్‌లుగా, విశిష్టప్రొఫెసర్‌లుగా అలాగే పరిశోధనలలో గుర్తింపు పొందిన పోస్ట్ డాక్టోరల్ పరిశోధకులను గత ఏడాది నుంచి గీతం ప్రాంగణాలలో నియమిస్తూ వచ్చామని ఆయన వెల్లడించారు. గీతంలో పరిశోధకులుగా (పిహెచ్‌డి) ప్రవేశం పొందే వారిలో ప్రతిభ గలవారిని గుర్తించి మూర్తి ఫెలోషిప్‌ను సహితం అందచేస్తున్నామని తెలిపారు.


**28న గీతం బెంగళూరుప్రాంగణంలో గీతంమూర్తి పరిశోధన కేంద్రం ప్రారంభం:** ఈనెల 28వ తేదీన గీతం బెంగళూరు ప్రాంగణంలో మూర్తి పరిశోధన కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్టు వైస్‌చాన్సలర్ వెల్లడించారు. వివిధ పరిశ్రమలు గీతం ప్రారంగణం చుట్టూ తమ కార్యక లాపాలను విస్తరిస్తున్నాయని, ఈ నేపథ్యంలో గీతం మూర్తి పరిశోధశన కేంద్రం పరిశ్రమలతో కలిసి వారి అవసరాలకు అనుగుణంగా 13 అంశాలపై పెద్దఎత్తున పరిశోధన ప్రయోగశాలలు నెలకొల్పుతుందని తెలిపారు. వీటిలో డ్రోన్ టెక్నాలజీ ల్యాబ్, సాయిల్ రీసెర్చ్‌ల్యాబ్, జియో-స్పెషియల్‌రీసెర్చ్ ల్యాబ్, స్మార్ట్ ఎగ్రికల్చర్ రీసెర్చ్‌ల్యాబ్, నానో సెన్సార్, ఫోటోనిక్స్, బయోసెన్సార్ రీసెర్చ్ ల్యాబ్‌లు, సాఫ్ట్‌వేర్ డిఫైన్డ్ వెహికల్ రీసెర్చ్‌ల్యాబ్, పరిశోధనలు చేపట్టనున్నట్టు వైస్‌చాన్సలర్ తెలిపారు.

# ఎసిబి శాఖలో అవినీతి అధికారులు నిఘా పెట్టి ఒకేసారి ఐదుగురిపై వేటు

## సమగ్ర విచారణకు ఉన్నతాధికారుల ఆదేశం

**విజయవాడ ఫిబ్రవరి 26, ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ ఏసీబీ రేంజి కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న ఇద్దరు డిఎస్పీలు, ఇద్దరు ఇన్స్‌పెక్టర్లు, ఒక కానిస్టేబుల్‌పై ఉన్నతాధికారులు వేటు వేశారు. అవినీతి అధికారులతో కుమ్మక్కు కావడం, కీలక సమాచారాన్ని లీక్ చేయడం, వారి నుంచి ఆర్థికంగా లబ్ధి పొందడం, ఇలా పలు ఆరోపణలు రావడంతో వీరిని అనిశా నుంచి తప్పించి, మాతృయూనిట్లకు సరెండర్ చేశారు. ఈ ఉదంతంపై ఏసీబీ ఉన్నతాధికారులు విచారణకు ఆదేశించారు. తుది నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకోనున్నారు. అనిశానుంచి తప్పించిన డీఎస్పీలు శరత్, శ్రీనివాస్, ఇన్స్‌పెక్టర్లు కృపానందం,శివకుమార్, కానిస్టేబుల్ సురేష్లు దాదాపు నాలుగేళ్ళుగా ఏసీబీలోనే విధులు నిర్వర్తిస్తున్నారు. ఫిర్యాదులపై నామమాత్రపు చర్యలు తీసుకుంటూ అవతలి వ్యక్తులతో కుమ్మక్కు అయినట్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందాయి. అవినీతి అధికారుల నుంచి ఆర్థికంగా ప్రయోజనం పొందుతూ కేసులను నీరుగారుస్తున్నట్లు తెలిసింది. వీటిపై రహస్య విచారణ నిర్వహించగా ప్రాథమిక ఆధారాలు లభించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో నిష్పక్షపాత విచారణ నిమిత్తం అయిదుగురినీ అనిశా నుంచి వెనక్కు పంపించారు. డీఎస్పీలను డీజీపీ కార్యాలయానికి, సీఐలను వారి రేంజి కార్యాలయానికి, కానిస్టేబుల్ను జిల్లా యూనిట్కు సరెండర్ చేస్తూ ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం సబ్‌రిజిస్ట్రార్ బాలనాగ ధర్మసింగ్ అవినీతిని తొలుత ఈ అధికారుల దృష్టికి తెచ్చినా పట్టించుకోలేదని సమాచారం. అందుకే ఫిర్యాదు దారులు ఆధారాలతో సహా అనిశా సెంట్రల్ ఇన్వెస్టిగేషన్ యూనిట్ (సీఐయూ) హి విభాగాన్ని ఆశ్రయించినట్లు తెలిసింది. గత ఏడాది నవంబరులో సీఐయూ అధికారాలు సబ్‌రిజిస్ట్రార్ ఆస్తులపై వివిధ ప్రాంతాల్లో ఏకకాలంలో తనిఖీలు చేశారు. సబ్‌రిజిస్ట్రార్కు ఈసమాచారం ముందుగా అందడంతో పరారయ్యారు. మూడు నెలలుగా ఆయన ఆచూకీదొరకలేదు.సరెండర్ అయిన వారి నుంచే సబ్‌రిజిస్ట్రార్‌కు సమాచారం వెళ్ళినట్లుగా ఉన్నతాధికారులు అనుమాని స్తున్నారు.

# మహాశివరాత్రికి ముఖ్యమంత్రికి ఆహ్వానం



ముఖ్యమంత్రికి స్వామి అమ్మవార్ల కలంకారి కళాఖండాన్ని అందిస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో మార్చి 3నుంచి ప్రారంభమయ్యే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు రావాలని స్వామి అమ్మవార్ల ఆశీర్వచనాలు అందుకోవాలని సోమవారం తిరుపతి జిల్లాకు వచ్చిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డికి ఆహ్వాన పత్రికలను ఆందించారు.ప్రతి ఏడాది మహాశివరాత్రికి రావాలని స్థానిక నాయకులు ముఖ్యమంత్రిని ఆహ్వానిస్తున్నారు.ఈ నేపథ్యంలో సోమవారం రేణిగుంట విమానాశ్రయానికి వచ్చిన ముఖ్యమంత్రి ని స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,ఆలయ కార్యనిర్వహణాధికారి వి.యస్ నాగేశ్వరరావు, నర సింహా రాజు(నంద), వేదపండితులు త్రినాథ్, ఆంజనేయుల అవధాని, రాకేలు ముఖ్యమంత్రిని కలసి ఆహ్వాన పత్రికతో పాటు, స్వామి అమ్మవార్ల కలంకారి కళాఖండాన్ని అందించారు.

**ఉత్సవాలు సంప్రదాయాలకు నిలయాలు:సిఎం**

ఉత్సవాలు సంప్రదాయాలకు, ఆచర వ్యవహారాలకు ప్రతికలు, ఆలయాలు ధార్మికతకతకు నిలయాలు కాబట్టి భారీ ఎత్తును జనం మెచ్చే రీతిలో నిర్వహించాలని సిఎం ఆహ్వాన పత్రికను అందించిన వారికి సూచించారు. తిరుపతి జిల్లాలో తిరుపతి తరువాత శ్రీకాళహస్తికి ప్రాదాన్యత ఉంది. ఇక్కడ శివయ్య పండగను 13రోజులు చేస్తారని కాబట్టి జనం మెచ్చేరీతిలో జరపాలన్నారు. గతం కన్నా భిన్నంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి సూచించారు.ఈ సందర్భంగా మీరు నియమించిన ధర్మకర్తల మండలి రెండేళ్ళ హయాంలో చేపట్టిన అభివృద్ధికి సంబంధించి నివేదికను ముఖ్యమంత్రికి అందించారు. ఇంకా బాగా అభివృద్ధి చేయాలని సిఎం సూచించారు.

# కాంగ్రెస్‌ను వెంటాడుతున్న మోడీ ప్రభుత్వం

## ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ధ్వజం

## జగన్, చంద్రబాబులు బిజెపితో దోస్తీపై సమాధానం చెప్పాలన్న షర్మిల



అనంతపురంలో జరిగినసభలో మాట్లాడుతున్న ఖర్గే, షర్మిల

**అనంతపురం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త బ్యూరో :** ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వం కాంగ్రెస్ జపమే చేస్తోంది. కాంగ్రెస్ వల్ల భయం లేకపోతే కాంగ్రెస్‌ను వెంటాడవలసిన అవసరం ఏముందని ఏఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అనంతపురంలోని ప్రభుత్వ కొత్తూరు జూనియర్ కళాశాల ఆవరణంలో సోమవారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ జరిగింది. ఈ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ.. ఇందిరాగాంధీ హయాంలోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీకి కొండంత అండగా నిలబడింది. అందుకే ఇందిరాగాంధీ కుటుంబానికి ఆంధ్రప్రదేశ్ అంటే ఎంతో ఇష్టం. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పని చేసిన వైఎస్.రాజశేఖర్‌రెడ్డి అపూర్వ పాలన అందించి ప్రజల హృదయాల్లో నిలిచిపోయాడని మల్లికార్జున ఖర్గే వెల్లడించారు. వైఎస్ ఆశయాలాతో కాంగ్రెస్ పార్టీని బలపర్చేందుకు వైఎస్.షర్మిలారెడ్డి బాధ్యతలు చేపట్టిందన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నపుపడు ఉపాధిహామీ పథకాన్ని అమలు చేసి, దేశంలోనే పేదల జీవితాల్లో వెలుగులు తెచ్చిందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ధనికుల కోసం పని చేస్తోందని, బిజెపి పాలనలో ఏమైనా ఉద్యోగాలు వచ్చాయా అని ప్రశ్నించారు. రాష్ట్ర సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌లు ప్రధాని మోదీకి వెన్నుదన్నుగా నిలిచారని, రాష్ట్రాన్ని బిజెపి ప్రభుత్వానికి తాకట్టు పెట్టారని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పేద వానికి ఐదువేలు ఇస్తామని ఈ పథకాన్ని కాంగ్రెస్ నేతలు జనంలోకి తీసుకెళ్లాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్.షర్మిలా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని గత పదేళ్ల పరిపాలించిన చంద్రబాబు నాయుడు, వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిలు రాష్ట్ర హక్కుల కోసం పని చేయలేదని, రాష్ట్రాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి తాకట్టు పెట్టారని, అటు సీఎంగా చంద్రబాబు ఉన్నప్పుడు ప్రత్యేక హోదా విషయంలో స్పందించలేదన్నారు. జగన్ కూడా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎన్నో హామీలు ఇచ్చాదని ఎంపిలను గెలిపిస్తే.. కేంద్రం మెడలు వంచుతానన్నారు కానీ ఏ ఒక్కటీ చేయలేదన్నారు. చంద్రబాబు, జగన్‌రెడ్డిలు, బిజెపికి ఎందుకు బానిసలుగా మారారో అన్నది ప్రజలకు సమాధానం చెప్పి తర్వాతనే ప్రజలను ఓట్లుఅడగాలని ఆమెడిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ బలోపేతం కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, నాయకులు అర్జునుడిల్లా జనంలోకి వెళ్లాలని, కాంగ్రెస్‌కు పూర్వ వైభవం తీసుకురావాలని మాజీ మంత్రి రఘువీరెడ్డి సూచించారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు తన ప్రసంగంలో కేంద్రంలో బిజెపి ప్రభుత్వాన్ని తరిమికొట్టేందుకు, రాష్ట్రంలో బిజెపి పల్లకి మోస్తున్న వైఎస్ జగన్, చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లకు వ్యతిరేకంగా కాంగ్రెస్, వామపక్షాల కూటమి, పెద్ద ఎత్తున పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ తన ప్రసంగంలో భారతదేశంలో బిజెపి తరపున నరేంద్ర మోదీ పెద్ద మోడీ అయితే ఆంధ్రలో జూనియర్ చిన్నమోడీ వైఎస్. జగన్‌రెడ్డి అని ధ్వజమెత్తారు.

సభలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వైఎస్.షర్మిల కాంగ్రెస్ అగ్రనేతలు కెవిపి రామచంద్రరావు, తెలంగాణ కాంగ్రెస్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఏపి కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్‌తోపాటు కాంగ్రెస్ నేతలు ఎన్.రఘువీరారెడ్డి, పల్లం రాజు, జెడి శీలం, కనుమూరి బాపిరాజు, డా.శైలజానాథ్, రుద్రం రాజు, జంగా గౌతమ్ తదితర నేతలు, కార్యకర్తల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ వరాలు ప్రకటించడం విశేషం. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు, తులసిరెడ్డి తదితర ముఖ్య నేతలు కూడా ఈ సభకు హాజరయ్యారు. కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు దాదా గాంధీ, ఎస్సీ సెల్ అధ్యక్షులు శంకర్, పెనుకొండ కాంగ్రెస్ నేత కెటి.శ్రీధర్, అనంతపురం జిల్లాకు సంబంధించి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ప్రతాప్‌రెడ్డి, సత్యసాయి జిల్లా అధ్యక్షులు సుధాకర్, సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, సిపిఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్ పాల్గొన్నారు.

**KURNOOL MUNICIPAL CORPORATION**

**e-Procurement Notice**

Tender Notice No. 76-1 to 76-6/General Funds/EE&SE/Knl/23-24, dt. 26.02.2024 (3 days Short Tender) & Tender Notice No. 76-7 to 76-20/General Funds/EE&SE/Knl/23-24, dt. 26.02.2024 (7 days Short Tender)

| Name of the Scheme | General Funds (3 days Short Tender) | General Funds (7 days Short Tender) |
|---|---|---|
| No. of Works | 06 | 14 |
| Bid document download starting date | 27/02/2024 at 5:30 P.M. | 27/02/2024 at 5:30 P.M. |
| Bid document download end date | 02/03/2024 at 4:00 P.M. | 06/03/2024 at 4:00 P.M. |
| Last Date & Time for receipt of Bids | 02/03/2024 at 5:00 P.M. | 06/03/2024 at 5:00 P.M. |
| Commercial Bid Opening Date | 02/03/2024 at 5:30 P.M. | 06/03/2024 at 5:30 P.M. |

Further details and Corrigendum can be seen @ e-procurement market place at www.tender.apeprocurement.gov.in

Sd/- **A. BHARGAV TEJA,** I.A.S., Commissioner, Kurnool Municipal Corporation, Kurnool. For Contact 9849908497, 9849908470.

**GOVERNMENT OF INDIA : MINISTRY OF DEFENCE**
**EX-SERVICEMEN CONTRIBUTORY HEALTH SCHEME,**
**STATION HQ (ECHS CELL), SECUNDERABAD**
**Ph.: 7382361574 | E-mail : echsstnhqsecbad@gmail.com**

**EMPLOYMENT NOTICE**

1. ECHS CELL, Headquarters Telangana & Andhra Sub Area invites applications to engage Medical, Para-Medical & Non-Medical Staff on contractual basis for a period of 12 Months for ESMs and Widows of Service Personnel and 11 Months for Civilian candidates at given locations of ECHS Polyclinics in Telangana & Andhra Pradesh.

| Appointment | Minimum Qualification | Salary (Rs) | Vacancies | Location of Vacancies |
|---|---|---|---|---|
| OIC Polyclinic | Graduate (Retired Defence Officers Drawing Pension from CDA) | 75,000/- | 02 | Nellore, Kadapa |
| Medical Specialist | MD/MS in General Medicine | 1,00,000/- | 02 | Guntur, Secunderabad-I |
| Medical Officer | MBBS | 75,000/- | 10 | Anantapur, Chittoor (02), Giddalur, Kadapa, Mahbubnagar, Nellore, Secunderabad-I (02), Vijayawada |
| Dental Officer | BDS | 75,000/- | 06 | Giddalur, Guntur, Kadapa, Mahbubnagar, Secunderabad-I, Secunderabad-II |
| Dental Hygienist | Diploma in Dental Hyg/Class-I DH/DORA Course (Armed Forces) | 28,100/- | 10 | Anantapur, Chittoor, , Eluru, Golconda, Kadapa, Mahabubnagar, Secunderabad-I (02) Secunderabad-II, Vijayawada |
| Pharmacist | B Pharmacy **OR** 10+2 with Science and Diploma in Pharmacy | 28,100/- | 09 | Anantapur, Eluru, Giddalur, Golconda, Karimnagar, Kurnool, Mahbubnagar, Secunderabad-I, Guntur |
| Lab Technician | B Sc (Medical Lab Tech (MLT) OR 10+2 with Science and Diploma in Medical Lab Tech (DMLT) | 28,100/- | 10 | Chittoor, Eluru, Giddalur, Kurnool, Khammam, Mahbub nagar, Nellore , Secunderabad-1, Secunderabad-II, Kadapa |
| Lab Assistant | DMLT/Class-I Lab Tech Course (Armed Forces) | 28,100/- | 02 | Giddalur, Secunderabad-1 |
| Nursing Assistant | BSc Nursing, GNM/Diploma/Class-I Nursing Assistant Course Cert from (Armed Forces) | 28,100/- | 08 | Eluru, Guntur (02), Khammam, Mahbubnagar, Nellore, Secunderabad-I, Vijayawada |
| Physiotherapist | Diploma/Class-I Physiotherapist Course (Armed Forces) | 28,100/- | 02 | Guntur, Golconda |
| Clerk | Graduate/Class-I Clerical Trade (Armed Forces) | 16,800/- | 04 | Eluru, Golconda, Secunderabad-I & Secunderabad-II |
| DEO | Graduate/Class-I Clerical Trade (Armed Forces) | 16,800/- | 01 | Golconda |
| Female Attendant | Literate | 16,800/- | 11 | Eluru, Golconda, Giddalur, Guntur, Kurnool, Khammam, Karimnagar, Mahbubnagar, Nellore, Secunderabad-I & Secunderabad-II |
| Chowkidar | 8th Class or GD Trade for Armed Forces personnel | 16,800/- | 06 | Chittoor, Giddalur, Kadapa, Khammam, Secunderabad-I, Vijayawada |
| Driver | 8th Class/Class-I MT Driver (Armed Forces) | 19,700/- | 07 | Golconda, Kurnool, Nellore, Secunderabad-I, Secunderabad-II, Vijayawada, Khammam |
| Safaiwala | Literate | 16,800/- | 04 | Chittoor, Guntur, Kurnool, Nellore |

**PLEASE READ ALL INSTRUCTIONS CAREFULLY**

**(2) For Terms & Conditions, Application Form & Remuneration.** For qualifications, work experience and age limits, kindly see website www.echs.gov.in. Application Form can be downloaded from the website under **EMPLOYMENT OPPORTUNITIES**. For additional details, contact on Tele No 07382361574 & email ID : echsstnhqsecbad@gmail.com during working hours. Preference will be given to the Ex-Servicemen.

**(3) Last Date of Receipt of Application as per Format Given at our Website.** Application as per format alongwith self attested photocopies of testimonials for educational qualification (with Mark Sheets), work experience, Registration Certificates, Discharge book & PPO) will be submitted to Officer-in-Charge, Station HQ ECHS Cell, HQ TASA, Near Rastrapati Nilayam, Secunderabad 500010, Telangana by **14 Mar 2024 (1800hours).** Any application received after **14 Mar 2024** will not be accepted. **Online applications will not be accepted.**

**(4) Interview Date, Timing & Venue.** Date & Time of interview will be intimated to all Accepted applicant through email. 5. Candidates meeting the Qualitative Requirements will only be called for interview. Candidates must bring all the original educational certificates, along with work experience, and discharge book, PPO, Service Records and two PP size colour photographs at the time of interview. No TA/DA is admissible.

Note : Candidates Not Submitting Complete / Incorrect Document Will Not Be Called For Interview

వార్త

ఒక్కసారి కూడా నువ్వు కార్యాచరణకు పూనుకోకుండా లక్షల సార్లు ఆలోచించడం వల్ల ప్రయోజనం ఉండదు.

-గురునానక్

# మాటలతో ధరలు తగ్గవు!

సన్నాయి నొక్కులే కానీ సంగీతం లేదన్నట్లుగా ఉంది ధరల విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు. అదుపుఆజ్ఞలేకుండా పెరిగిపోతున్న ధరలను నియంత్రిస్తాం, నల్లబజారుదారులపై ఉక్కుపాదం మోపుతామని పాలకులు పదే పదే మాటలు చెప్తున్నారే తప్ప ఆచరణలో మాత్రం ఏమీ చేయలేకపోతున్నారు.అధికారంలోకి ఎవరు వచ్చినా ఇదేపరిస్థితి. స్వరం మారుతున్నదే తప్ప పాట మాత్రం పాతదే అన్నట్లుగా ఉంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ధరల విషయంలో ఆవేదన,ఆందోళన వ్యక్తంచేసి రోడ్లపైకి వచ్చి ఉద్యమాలు చేపట్టిన పెద్దలే అధికారంలోకి రాగానే మారిపోతున్నారే మోననిపిస్తున్నది. ఇటీవల అదుపు లేకుండా పెరిగిపోతున్న నిత్యావసర వస్తువులధరలతో సామాన్యులు విలవిల్లాడిపోతున్నారు. ముఖ్యంగా పండుగ సీజన్లో ప్రజల అవసరాలను ముందుగానే పసిగట్టి కృత్రిమకొరత సృష్టించి ఇష్టానుసారంగా ధరలు పెంచుకుంటున్నారు. ఒక్క రోజు ఉన్న ధర మరుసటి రోజు ఉండడం లేదు. ఒక పట్టణంలో ఉన్న ధరమరో నగరంలో ఉండడం లేదు. ఇలా ఈ ధరలు కొండెక్కడానికి కారకులు ఎవరు? కారణాలు ఏమిటో? ఎవరికి చెప్పుకోవాలో? చర్యలు ఎవరు తీసుకుంటారో దిక్కుతోచక సన్నజనంతోపాటు మధ్యతరగతి కూడా కొట్టుమిట్టాడుతున్నారు.పోనీ ఉత్పత్తి చేస్తున్న రైతులకు ధర వస్తుందంటే అదీలేదు. అక్కడ పెట్టుబడులు పెరిగిపోతున్నాయి. పండించిన పంటలకు గిట్టుబాటు ధర రావడం లేదు. రైతుల వద్ద పంటలు ఉన్నప్పుడు వాటి ధరలు పాతాళలోకానికి పడిపోతుంటే వారి వద్ద నుంచి ప్రైవేట్ వ్యక్తుల గోదాముల్లోకి చేరుకోగానే అందుకోలేనంతగా ఆకాశానికి ఎక్కి కూర్చుంటున్నాయి. ఇదేదో ఇప్పుడు కొత్తగా వచ్చిందని చెప్పడంలేదు. ఎప్పటినుంచో జరుగుతున్నది. రానురాను పెరిగిపోతున్నది. ఈవిషయం పాలకులకు తెలియంది కాదు. కొందరు దళారులు కమిషన్ల రూపంలో కోట్లాది రూపాయలు భోంచేస్తున్నారు. చట్టప్రకారం లైసెన్సులు పొందినా కొందరు నిబంధనలను అతిక్రమించి అటురైతులను, ఇటు వినియోగదారులను దోపిడీ చేస్తున్నారు. ఇలా దోపిడీకి గురికాకుండా నివారించి రైతులకు గిట్టుబాటు ధరఇప్పించి వినియోగదారులకు సరైన ధర లకు నిత్యావసర వస్తువులను అందించడంలో కీలకపాత్ర వహించాల్సిన మార్కెట్ కమిటీలు, రైతుల భక్షక కంపెనీలుగా రూపాంతరం చెందాయి. దళారులను అదుపు చేయలేకపోగా కొన్ని ప్రాంతాల్లో వారితోనే కుమ్మక్కైపోతున్నారు. రైతుల సమస్య పరిష్కారం వైపు ప్రయత్నాలు చేయడంలేదు. ఇందుకు ప్రధాన కారణం ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్యం అంటూ వేదికలు ఎక్కి ఉపన్యాసాలు ఇచ్చే పెద్దలే మార్కెట్ కమిటీల విషయంలో అదే ప్రజాస్వామ్యాన్ని భూస్థాపితం చేస్తున్నారు. నామినేషన్ పద్ధతి ఎవరు, ఎప్పుడు, ఎందుకు ప్రవేశపెట్టారో కానీ ఈ మార్కెట్ కమిటీలు రైతుల పాలిటశాపాలుగా పరిణమించాయి. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నిక కావాల్సిన రైతు ప్రతినిధులకు బదులు నేతల అనుచరులను, సన్నిహితులను, కార్యకర్తలను ఈ కమిటీల్లో నియమించుకుంటున్నారు. మార్కెట్ కమిటీలు రాజకీయ పునరావాసాలుగా రూపాంతరం చెందాయి. ఇందులో ప్రజలచేత తిరస్క రించబడినవారు, ఎన్నికల్లో పోటీ చేసే సత్తా లేనివారు, ప్రజాసేవ అంటే ఏమిటో తెలియనివారిని ఈ కమిటీల్లో చొప్పిస్తున్నారు. పాలకుల దయాదాక్షిణ్యాల మీద ఎంపిక పైన పాలకమండళ్ల ఉనికి నామమాత్రమే కాదు. దళారుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నాయి.దీంతో రైతుల నుంచి వచ్చే సరుకుల ధరలను నియంత్రిస్తున్నారు.అవసరం అనుకుంటే పోటీగా ఇతర ప్రాంతాలనుంచి సరుకులు తెప్పించి స్థానిక రైతుల ఉత్పత్తులను దెబ్బతీస్తున్నారు. దేశవ్యాప్తంగా ఇదే పరిస్థితి కొనసాగుతున్నది.అందుకే ధరలెప్పుడు పెరుగుతాయో? ఎప్పుడు తగ్గుతాయో? ఎందుకు అలా జరుగుతున్నదో చెప్పలేని పరిస్థితి. వాస్తవంగా ఈసారి వరిధాన్యం ఇబ్బడిముబ్బ డిగా పండింది. బియ్యం ధరలు తగ్గాలి. కానీ బియ్యం గతంలో ఎన్నడూ లేనంతగా కిలో రూ.70ల వరకు చేరుకున్నది. పద్నాలుగు శాతంనుంచి పద్దెనిమిది శాతంవరకు పెరిగినట్లు అధికారవర్గాలేఅంగీకరిస్తున్నాయి. భారత్ 2018-22మధ్య ప్రపంచంలోనే అతిపెద్దబియ్యం ఎగుమతిదారుగా గుర్తింపు పొందింది. వాతావరణ పరిస్థితులు, దిగుబడులు, దేశంలో ధరలనియంత్రణ వంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని బాస్మతీయేతర, నూకల బియ్యం ఎగుమతులపై కేంద్రం నిషేధంవిధించింది. సరఫరాలు తగ్గడంతో ప్రపంచవ్యాప్తంగా ఒక్కసారిగాబియ్యం ధరలు ఏడుశాతం మేరకు ఎగబాకాయి. అంతర్జాతీయ ధాన్యమండలి లెక్కలప్రకారం థాయిలాండ్‌లో 33శాతం, వియత్నంలో 44శాతం పెరిగాయి.భారత్ నిషేధం విధించడంవల్ల ప్రపంచ మార్కెట్లోబియ్యం సరఫరాలో దాదాపు కోటిన్నర మెట్రిక్ టన్నుల కొరత ఏర్పడింది. ఆయా దేశాల్లో బియ్యం ధర పెరిగిందంటే అర్థం చేసుకోవచ్చు. కానీ సమృద్ధిగా పంటలదిగుబడి లభించినా భారతావనిలో ఇతర సరుకులతోసహా బియ్యం ధరలు కూడా ఆకాశాన్ని అంటడం సామాన్యులకు అంతు బట్టడం లేదు. అదుపు లేకుండా పెరిగిపోతున్న ధరలు జనజీవ నాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. బడుగు, పేద వర్గాలే కాదు మధ్యతరగతి ప్రజలు కూడా అల్లాడిపోతున్నారు. సమస్య లను ఇలానే నిర్లక్ష్యంచేస్తే భవిష్యత్తులో పాలకులు భారీ మూల్యం చెల్లించక తప్పదు.

ఇతరులు మనం చెప్పినట్లు చేయాలని ఆశించడమే మనం చేసే మొదటి తప్పు.




సిసిరో

ఎవరూ నీకు ప్రావీణ్యాన్ని సంపాదించి పెట్టలేరు. నీకై నీవే దాన్ని సంపాదించుకోవాలి.



మోక్షగుండం విశ్వేశ్వరయ్య

# ప్రజావాక్కు



## మంత్రి పదవులు బిసిలకు కేటాయించాలి

తెలంగాణరాష్ట్రం నూతనంగా ఏర్పడినప్పటినుండి ఇప్పటి వరకు కీలకమైన పదవులు బిసిలకు కేటాయించలేరు. ఏ పార్టీ అధికారంలోకివచ్చినా బిసిలకు తగినన్యాయం చేయలేకపోతున్నారు.రాష్ట్రంలో ఎక్కువజనాభా కలిగిన సామాజికవర్గం బిసి సామాజికవర్గం కానీ 2014 నుండి ఇప్పటివరకు కీలకమైన పదవిలో బిసిలు లేరు. ముఖ్యమంత్రి పదవి బిసిలకు ఇప్పటివరకు రాలేదు. కాబట్టి ఇంకో ఉప ముఖ్యమంత్రి పదవిని ఏర్పాటు చేసి బిసిలకు ఇవ్వాలి. కీలకమైన హోంశాఖని కూడా బిసిలకు కేటాయించాలి. అధికారమిచ్చే సామాజిక వర్గంబిసి కానీ పదవికి మాత్రం అర్హత లేకుండాపోయింది.రాబోయే మంత్రివర్గ విస్తరణలో తప్పకుండా ఒక ఉప ముఖ్యమంత్రి పదవి, హోంశాఖ పదవులుబిసిలకే కేటాయించాలి.అతిపెద్దసామాజిక వర్గం, బిసి సామాజిక వర్గం కాబట్టి రాబోయే పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని మంత్రివర్గ విస్తరణ చేసి బిసి సామాజిక వర్గానికి న్యాయం చేయాలి. తెలంగాణ ఏర్పడిన నాటి నుండి బిసిలను ఓటర్లుగానే చూస్తున్నారు. కానీ అధికారం ఇవ్వడం లేదు.

-ముచ్చుర్ సుమన్ గౌడ్, కరీంనగర్

## అన్నీ ఉచితంగా ఇవ్వొద్దు

ప్రతి వస్తువు ఉచితంగా ఇస్తే ఎవ్వరూ కష్టపడరు. అందరూ కష్టపడాల్సిందే. ఉచితంగా భోజనం, విద్య, వైద్యం, పేదరికంతో ఉన్నవాళ్లకి ఇవ్వాలి.అంతేగాని అందరికీకాదు. ఉద్యోగులకు,పెన్షనర్లకు ఉచిత పథకాలు రద్దుచేయాలి. సాధారణంగా ఆరోగ్యం, విద్య వంటి వాటి దగ్గర ఎవరూ పసినారితనం చేయరు.డబ్బులు ఖర్చు చేస్తారు. అలాంటి వాళ్ల ప్రభుత్వ పథకాలు వదులుకోవాలి.

-వి.వివేక్, విశాఖపట్నం

## ఆధార్ అవస్థలు తీర్చాలి

తెలంగాణలో ఏ ఆధార్ సెంటర్‌లో చూసినా కార్డుల్లో మార్పులు, చేర్పులు చేసుకునేందుకు జనం తీవ్ర ఇబ్బందులు పడాల్సివస్తోంది.అరగంట సమయం కూడా పట్టని పనికి రోజుల తరబడి ఎదురుచూడాల్సి వస్తోంది. ప్రతి పనికి ఆధార్అవసరం కావడంతో నిత్యం సెంటర్ల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వస్తోంది. ఆన్‌లైన్‌లో సొంతంగా చేసుకునే అవగాహన కల్పించాలి.

-పి. బాలాజీరావు, హనుమకొండ

## జీవోలు సవరించాలి

ఎన్నికలు సమీపిస్తున్న వేళ కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ ప్రజా పరిపాలనపై అభిప్రాయాలు ప్రజలకు ఉంటాయి. పాదయాత్రతో ప్రజలకు చేరవై ఒక అవకాశం పేరుతో, అత్యధిక మెజార్టీతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్థానాన్ని అధిరోహించిన జగన్మోహన్ చాలా కాలంగా ఎవరితోనూ మాట్లాడడం లేదు. వారి కిందిస్థాయి వ్యక్తులు మాత్రమే మాట్లాడుతూ ఉన్నారు. బొత్స సత్యనారాయణ మాటలు ఎవరికీఅర్థంకాదు.సజ్జల రామకృష్ణారెడ్డి ఉద్యోగులకు, జగన్మోహన్ రెడ్డికి పెద్ద అగాధాన్ని సృష్టించేవారు.ఇప్పటికైనా మించిపోయింది లేదు. ఉద్యోగులకు కొన్ని వరాలు ఇవ్వండి.వారి కోరికలు గొంతెమ్మ కోరికలు కానే కాదని మరువకండి, పిఆర్సీ బకాయిలుఇవ్వండి. ఇంటి అద్దె ఎవరైనా పెంచుతారు కానీ తగ్గించరు. హెచ్ఆర్ఏ తగ్గించడం, ప్రకటించిన ఐఆర్ కంటే తక్కువగా పిఆర్సీ ప్రకటించడం పిఆర్సీ నివేదికనే బయట పెట్టకపోవడం. చాలా విడ్డూరంగా అనిపిస్తుంది. చాలా బాధాకరంగా కూడా ఉంది.

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

## అఖిల భారత విద్యాహక్కు

అఖిల భారత విద్యాహక్కు వేదిక విజయం సాధించింది. ఎలాగా అంటారా పోయినా ప్రభుత్వం కేజీ టూ పీజీ ఫ్రీ ఎడ్యుకేషన్ అని అన్నా ఇప్పటి ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ స్కూల్ సిస్టం అన్న మన ఊరు మన బడి అన్న ఇవన్నీ అఖిల భారత విద్యాహక్కు వేదిక పోరాట ఫలితమే. దాని పునాదులు తెలంగాణ రాష్ట్రంలో బలంగా ఉన్నాయి. మరి ఎంత బలంగా అంటే అసలు అఖిల భారత విద్యాహక్కు వేదిక ఏర్పాటు ఉస్మానియా విశ్వవిద్యాలయం సాక్షిగా ఫామ్ అయ్యేంత తెలంగాణలోను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోను సంఘాలు విస్తృతస్థాయి పోరాటాల ఫలితంగా చాలా పాలిసీలు మార్చుకోవలసి వస్తుంది. ఇవ్వాలా స్వయానా రాష్ట్ర ముఖ్యమంత్రి చేత ప్రతి తండాకు ప్రతి గూడెంకి ప్రభుత్వ నినాదంగా మారింది.

-అవినాష్ భారత్, జనగామ

## గురుకుల గురువుల పిల్లలకు ఉచిత విద్య

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గురుకులాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారు. గురుకులాలో ఉపాధ్యాయ, లెక్చరర్ పోస్టులను కూడా భర్తీ చేయడం జరిగింది. వారి పిల్లలు గురుకులలో చదువుకోవడానికి ప్రతి ఉద్యోగికి వారికుటుంబం నుండి ఒకరికి ఉచిత విద్యాసౌకర్యం గురుకులాలలో కల్పించాలి.

-రాపాక రవీందర్, జనగాం

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# రైతు సమస్యలను ప్రభుత్వాలే పరిష్కరించాలి

**రైతు ఉద్యమాలు భారతదేశంలోనే కాదు ప్రపంచంలోని చాలా దేశాలలో రైతులు ఉద్యమాల బాట పట్టారనే చెప్పాలి. రైతు ఉద్యమాలతో యూరప్ దేశాలు కూడా ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. సాగు గిట్టుబాటు కావటం లేదని రైతుల రుణాలు మాఫీ చేయాలని దిగుమతులపై సుంకాలు పెంచాలని ఇటీవల జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్‌లో రైతులు పెద్ద ఎత్తున ట్రాక్టర్ ర్యాలీని నిర్వహించారు.ప్రపంచీకరణ విధానాలు రైతులను అభద్రతా భావంలోకి నెట్టివేసిన వేళ రైతులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే. చివరిగా ప్రభుత్వ విధాన నిర్ణేతలు ఒక్క విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి. ఎద్దు ఏడ్చిన ఎవుసం రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడిన దాఖలాలు లేవు.**



డాక్టర్ తిరునహరి శేషు

భారతదేశానికి వ్యవసాయ రంగానికి విడదీయరాని అనుబంధం ఉంది. ఇప్పటికి దరిదాపు 58 శాతం ప్రజలు వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారంటే భారతదేశంలో వ్యవసాయ రంగమే జీవనాధార రంగంగా కొనసాగుతుందని చెప్పాలి. దశాబ్దాలుగా వ్యవసాయ రంగం భారతదేశ ఆర్థికవ్యవస్థకు వెన్నెముకగా నిలిచింది. కానీ దేశంలో 142 కోట్ల జనాభాకి ఆహారం అందిస్తున్న వ్యవసాయ రంగానికి రైతుకిమాత్రం ప్రభుత్వాలు వెన్నుదన్నుగా నిలువలేకపోయాయి. 77 సంవత్సరాల స్వతంత్ర భారతదేశ చరిత్రలో వ్యవసాయ రంగాన్ని సంక్షోభం నుండి బయటపడేయడానికి రైతుల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వాలు ముందుకు రానినేపథ్యంలో రైతులు తమ సమస్యల పరిష్కారంకోసం ఉద్యమబాట పట్టారు.రైతునుభూమి నుండి దూరం చూసే చట్టాలు, భూమిపై హక్కు కోల్పోయే చట్టాలు, వ్యవసాయం కార్పొరేటీకరణ చేసే విధానాలకు వ్యతిరేకంగా తమసమస్యల పరిష్కారంకోసంరైతులు 2020 లో ఉద్యమ బాటపట్టారు. ఆ సందర్భంగా రైతులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా మరొకసారి రైతాంగం ఉద్యమబాట పట్టారు.2020లో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మూడుసాగు చట్టాలకు వ్యతిరేకంగా రైతులు పెద్దఎత్తున ఉద్యమించారు. దరిదాపు 16 నెలలు సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో 32 రైతు సంఘాలు మూడు సాగు చట్టాలకు వ్యతిరేకంగా రైతులు ఉద్యమించారు. ఆ ఉద్యమంలో దరిదాపు 750మందికిపైగా రైతులు మరణించినా సాగు చట్టాలను కేంద్ర ప్రభుత్వం వెనకకు తీసుకునే వరకు మొక్కవోని దీక్షతో రైతులు ఉద్యమించి విజయం సాధించారు. సాగు చట్టాలకు వ్యతిరేకంగా రైతాంగ పోరాటానికి దిగివచ్చిన ప్రభుత్వం సాగుచట్టాలను వెనకకు తీసుకోవటమే కాదు సాక్షాత్తు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రైతులకు క్షమాపణ కూడా చెప్పారు. వారి డిమాండ్ల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని చెబుతూ కనీస మద్దతు ధరలకి (ఎంఎస్‌పి)చట్టబద్ధత కల్పించే విషయంలో సాధ్యాసాధ్యాలను పరిశీలించడానికి అధికారులు రైతులతో ఒక ఉన్నతస్థాయి కమిటీని కూడా ఏర్పాటు చేస్తామనే హామీ ఇచ్చారు. 2021లో రైతు ఉద్యమ విరమణ సందర్భంగా ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన మరోసారి రైతులు ఉద్యమ బాటపట్టారు. రైతు ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న సర్వన్ సింగ్ పందేర్ జగ్జీత్ సింగ్ దల్లేవాల్ నేతృత్వంలోని సంయుక్త కిసాన్ మోర్చా (రాజకీయేతర) కిసాన్ మజ్దూర్ మోర్చాలు ప్రభుత్వం ముందు పది డిమాండ్లను పెడుతూ ఢిల్లీ చలో కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగింది. సంయుక్త కిసాన్ మోర్చా పిలుపుమేరకు ఢిల్లీలోకి ప్రవేశించడానికి వేలాది మంది రైతులు పంజాబ్ హర్యానా సరిహద్దులైన శంభుఖనోరి వద్ద మొహరించి తమ డిమాండ్ల సాధనకు ఉద్యమిస్తున్నారు. ఎంఎస్‌పికి చట్టబద్ధత కల్పించాలని, రైతు రుణాలను మాఫీ చేయాలని, 2020 విద్యుత్ సంస్కరణల చట్టాన్ని రద్దు చేయాలని, స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలుచేయాలని, రైతుకి రైతు కూలీలకు పెన్షన్ ఇవ్వాలని, 2021 ఉద్యమ సందర్భంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలని నిరసనలలో మరణించిన రైతు కుటుంబాలకు న్యాయం చేయాలని, లాఖీంపుర్ ఖేరి ఘటన బాధితులకు న్యాయం చేయాలని,భారత్ డబ్ల్యూటిఓ నుండి వైదొలగాలని, వ్యవసాయ ఉత్పత్తులపై దిగుమతి సుంకాలను పెంచి దేశీయ రైతులను కాపాడాలని, సంవత్సరానికి ఉపాధి హామీ పనులను 200 రోజులు కల్పిస్తూ రోజుకి 700రూపాయల వేతనం చెల్లించాలనే ప్రధానమైన డిమాండ్లను రైతు ఉద్యమ నేతలు ప్రభుత్వం ముందు ఉంచారు. రైతుల డిమాండ్లపై కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి అర్జున్ ముండా పియూష్ గోయల్ నిత్యానంద రాయ్ మంత్రుల



బృందానికి రైతు సంఘాలకు మధ్య నాలుగు దఫాలుగా చర్చలు జరిగినా ఒక అంగీకారానికి రాలేకపోయినారు. ఎంఎస్‌పి విషయంలో ఐదుసంవత్సరాలపాటు ప్రభుత్వఏజెన్సీల ద్వారా కనీస మద్దతు ధరకి పంటలు కొనుగోలు చేస్తామని పంటల వైవిధ్యం,వ్యవసాయ వ్యర్థాలు లాంటి అంశాలపై ప్రభుత్వ ప్రతిపాదనలు అంగీకారయోగ్యంగా లేవని రైతు సంఘాలు నిర్ద్వంద్వంగా తిరస్కరించాయి. రైతు సంఘాలు ప్రభుత్వం ముందు ఉంచినా అనేక డిమాండ్లు సహేతుకమైనవి నిర్మాణాత్మకమైనవి, కనీస మద్దతుధరలు, రైతు రుణమాఫీ, కేసుల ఎత్తివేత, ఉద్యమ సందర్భంగా మరణించిన రైతు కుటుంబాలకు నష్టపరిహారం, స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు లాంటి డిమాండులు అసాధ్యమేమికాదు. రైతుల ప్రధాన డిమాండ్ అయిన 23 పంటలకు ఇస్తున్న కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించడం వలన ఇరవైఒక్క వేల కోట్ల రూపాయల ఆర్థికభారం పడుతుందని ప్రభుత్వం భావిస్తుంది. కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించే విషయాన్ని ఆర్థికభారం కోణం నుండి కాకుండా రైతులకు రక్షణ కల్పించేకోణంలో చూడాలి. గతంలో కేంద్ర ప్రభుత్వం రైతుల రుణాలమాఫీ చేసిన విధంగానే దేశవ్యాప్తంగా ఉన్న రైతురుణాలను మాఫీ చేయడంతోపాటు ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ యోజన పథకం ద్వారా ప్రతి సంవత్సరం రైతులకు అందిస్తున్న పెట్టుబడి సహాయాన్ని ఆరువేల రూపాయల నుండి పదివేల రూపాయలకు పెంచడం ద్వారా రైతులకు కొంత మేరకు ఆర్థిక వెసులుబాటు కల్పించినట్లు అవుతుంది. ఎం.ఎస్.పి.కి చట్టబద్ధత కల్పించిన తర్వాతపంటల వైవిధ్యం విషయంలో ప్రభుత్వం రైతులను ఒప్పించాలి. పప్పుధాన్యాలు, నూనెగింజలు మొక్కజొన్న పత్తిలాంటి పంటలు పండించడం వలన రైతుల ఆదాయం పెరగటమేకాదు.దేశంఈ ఉత్పత్తుల దిగుమతులపై కూడా ఆధారపడటం తగ్గిపోతుంది. కాబట్టి ఈ పంటలు పండించే విధంగా ప్రభుత్వమే రైతులను ప్రోత్సహించాలి. ప్రపంచీకరణ నేపథ్యంలో భారత్ డబ్ల్యూటిఓ నుండి బయటకు రావాలి. దిగుమతి సుంకాలను పెంచాలి. విద్యుత్ సంస్కరణల బిల్లును ఉపసంహరించుకోవాలిలాంటి డిమాండ్ల విషయంలో రైతులు కూడా ఒక మెట్టు దిగాలి. ఈ హామీల పట్ల ప్రభుత్వాలు సానుకూలంగా స్పందించడం దాదాపు అసాధ్యమనే చెప్పాలి.వివిధసందర్భాల్లో ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతున్నాం, కానీ మేము కొత్తగా ప్రభుత్వం ముందు ఏ డిమాండ్లు పెట్టడం లేదని రైతు సంఘాలు వాదిస్తున్నాయి. రైతు సంఘాల డిమాండ్ల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలి. రైతు సంఘాలు కూడా దేశవిస్తృత ప్రయోజనాల దృష్ట్యా పట్టువిడుపులతో వ్యవహరించాలి. లోక్‌సభ ఎన్నికలకు ముందు మరొకసారి ప్రారంభమైన రైతు ఉద్యమం కేంద్ర ప్రభుత్వాన్ని ఇబ్బంది పెడుతుందనే చెప్పాలి. ప్రభుత్వం ఒకవైపు రైతు సంఘాలతో చర్చిస్తూనే మరొకవైపు రైతులను ఢిల్లీలోకి ప్రవేశించకుండా శంభుకనోరీ సరిహద్దుల వద్ద భద్రతా బలగాలు నిలువరిస్తున్నాయి. ప్రభుత్వ నిర్బంధాన్ని ఎదుర్కోవడానికి రైతులు కూడా ట్రాక్టర్లు బుల్డోజర్లు,ఐరన్ షీల్డ్‌లు మాస్కులు పతంగులు రక్షణ కవచాలుగా ఉపయోగిస్తున్నారు. రైతు ఉద్యమంలోకి సంఘ విద్రోహశక్తులు ప్రవేశించాయని పార్టీలు రైతుఉద్యమాన్ని ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎగదోస్తున్నాయని ప్రభుత్వం భావించకుండా రైతు సహజ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. రైతు ఉద్యమం మరింత తీవ్రరూపం దాల్చకముందే పరిష్కార మార్గాలను వెతకాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వానిదే. ఆందోళనలో ఇప్పటికే ఒక యువ రైతు మరణించారు. వందలాది మంది రైతులు గాయపడ్డారు. అయినా రైతులు తమ డిమాండ్ల సాధనకు ముందుకే కదులుతున్నారు. ఆరు నెలలైనా ఉద్యమాన్ని కొనసాగించే విధంగా రైతులు సిద్ధపడి వచ్చినట్లుగా కనపడుతుంది.కాబట్టి ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలి. సమగ్రమైన వ్యవసాయ విధానం రూపొందించి ప్రభుత్వం హామీ ఇచ్చినమేరకు రైతుల ఆదాయాలను రెట్టింపు చేసే చర్యలుచేపట్టాలి. రైతు ఉద్యమాలు భారతదేశంలోనే కాదు ప్రపంచంలోని చాలా దేశాలలో రైతులు ఉద్యమాల బాట పట్టారనే చెప్పాలి. రైతు ఉద్యమాలతో యూరప్ దేశాలు కూడా ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. సాగు గిట్టుబాటు కావటం లేదని రైతుల రుణాలు మాఫీ చేయాలని దిగుమతులపై సుంకాలు పెంచాలని ఇటీవల జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్‌లో రైతులు పెద్ద ఎత్తున ట్రాక్టర్ ర్యాలీని నిర్వహించారు.ప్రపంచీకరణ విధానాలు రైతులను అభద్రతా భావంలోకి నెట్టివేసిన వేళ రైతులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే. చివరిగా ప్రభుత్వ విధాన నిర్ణేతలు ఒక్క విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి. ఎద్దు ఏడ్చిన ఎవుసం రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడిన దాఖలాలు లేవు. ●

# చేనేత రంగాన్ని అభివృద్ధిపరచాలి


**జి. యోగేశ్వరరావు**

వ్యవసాయం తర్వాత ఔళి,చేనేతరంగాలు ఆర్థిక వ్యవస్థలో రెండో అతిపెద్ద రంగాలుగా నిలిచాయి. అధిక సంఖ్యలో ప్రజలకు ఉద్యోగాలను సృష్టిస్తున్నాయి. చేనేతకార్మికులు, అనుబంధ ఉద్యోగ సంఘాల్లో 70శాతం మంది మహిళలే ఉన్నారు.మహిళా సాధికారితలో ఈ రంగం అతి ముఖ్యపాత్ర పోషిస్తోంది. అదేకాకుండా నాలుగో అఖిల భారత జనాభా గణన 2019-20 ప్రకారం సుమారు 31.45 లక్షల కుటుంబాలు చేనేత,సంబంధిత కార్యకలాపాల్లో జీవనోపాధి పొందుతున్నాయి. చాలా కాలంగా చేనేత, చేతి వృత్తుల పరిశ్రమలు, తమ శ్రమను అందించడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థకు మద్దతుగా నిలుస్తున్నాయి. చేనేత రంగానికి ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేక స్థానముంది. ఈరంగానికి చెందిన కార్మికులను గౌరవించడమే కాకుండా వారి సంక్షేమానికి తగిన కార్యాచరణ అవలంభిస్తోంది. ఈ రంగంలో ప్రస్తుత సవాళ్లను కూడా త్వరితగతిన పరిష్కరించింది. మౌలిక సదుపాయాలను బలోపేతం చేసింది. కేంద్ర ప్రభుత్వం ద్వారా జరుగుతున్న చేనేత అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోంది. ఆంధ్రప్రదేశ్ చేనేత పరిశ్రమలో ముఖ్యమైన రాష్ట్రాల్లో ఒకటిగా వర్ధిల్లుతోంది. సహకార శాఖలో 2,00,310 మంది చేనేత కార్మికులు,బయట సహకార శాఖలో 1,58,902 మంది ఉన్నారు. రాష్ట్రంలో సుమారు81వేల పవర్‌లూమ్‌లు సహకార, వెలుపల సహకార శాఖలో పనిచేస్తున్నాయి.కాటన్ 896, సిల్క్ 325, ఊలు 61తో కూడిన 1282 వీవర్స్‌కో ఆపరేటివ్ సొసైటీలు ఉన్నాయి.ఇవికాకుండా166 టైలర్‌సొసైటీలు,193 పవర్లూమ్స్, ఇతర సొసైటీలు ఉన్నాయి. చేతనే ఉత్పత్తులను మార్కెటింగ్ చేయడానికి ఒక ఉన్నత సహకార సంఘం'ఆప్కో' సమర్థవంతంగా పనిచేస్తోంది.దేశంలో చేనేతరంగాన్ని కాపాడి, అభివృద్ధి చేయాలన్నది ప్రభుత్వ ప్రయత్నం. ఈ నేపథ్యంలో కేంద్రం చేనేత కార్మికుల సమగ్ర సంక్షేమ పథకాలతోపాటు నూలు సరఫరా పథకాన్ని కూడా అందిస్తోంది. ఈ పథకాల కింద ముడిపదార్థాలు, మగ్గాలు, ఉపకరణాల కొనుగోలు, దేశీయ సంస్థల పరిరక్షణ, అభివృద్ధిలో భాగంగా జాతీయ స్థాయిలో కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగం మీద తీసుకుంటున్న శ్రద్ధతో సమానంగా చేనేత వస్త్ర,పరిశ్రమ మీదా తీసుకుంటోంది. కేంద్రం అందిస్తున్న అభివృద్ధి పథకాలకు రాష్ట్ర భ్రుత్వం తగిన సంక్షేమాన్ని, సహకారాన్ని అందించి చేనేత రంగాన్ని పరిరక్షిస్తోంది.ప్రభుత్వసంస్థలు ఎంతచేసినా ఇంతపెద్ద కుటీర పారిశ్రామిక రంగం సరైనస్థాయిలో ప్రజల తోడ్పాటు, కొనుగోళ్లు లేకపోతే సుస్థిరంగా నిలదొక్కుకోవడం అసాధ్యం. ప్రతి భారతీయుడు తానుకొనుగోలుచేసే వస్త్రాలలో కనీసం 15-20 శాతం చేనేతతయారీలు వాడగలిగితే మన ప్రాచీన సాంస్కృతిక సంపద, వారసత్వం నిరంతరం జీవించగలుగుతుంది. చేనేత మీద ఆధారపడిన లక్షలాది కుటుంబాలు మనుగడ సాధించగలుగుతాయి.గ్రామీణ జీవనోపాధిలో అత్యంత ముఖ్యమైనదిగా చేనేత మంచిస్థానంలో నిలిచింది. భారతీయ చేనేత రంగం తక్కువ మూలధనంతో నిర్వహించగలిగిన అంశం. అద్భుతమని అనుకునేదంతా కళాకారుల చేతుల్లోనే ఉంది. ●

# కార్పొరేట్ టాక్స్‌తో నిరుద్యోగానికి చెక్

**మేకిరి దామోదర్**

నూతన సాంకేతిక, నయా ఉదార విధానాలు నిరుద్యోగాన్ని పెంచాయి. ఉద్యోగ, ఉపాధులను ఒక సార్వత్రిక హక్కుగా గుర్తించాలి.సంపన్నుల సంపదపై పన్నుతోనే నిరుద్యోగ నిర్మూలనమార్గం.ఏ నిరుద్యోగి యాచకుడుకాదు? ఉద్యోగ, ఉపాధుల కల్పన ప్రభుత్వాల బాధ్యత. మనదేశంలో, రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య నానాటికీ తీవ్రరూపం దాల్చుడంతో నిరుద్యోగుల జీవితాల్లో, వారి కుటుంబాల్లో కారు చీకట్లు కమ్ముకుంటున్నాయి. దీని మూలంగా నిరుద్యోగుల ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయి. ఈ పరిణామాలు దేశానికి క్షేమం కాదు! విద్యావంతుల సంఖ్య ప్రతి ఏటా పెరుగుతున్నా ఉపాధి, ఉద్యోగాలు కల్పించబడనందువల్ల నిరుద్యోగుల రేటు పెరిగిపోతుంది.కేంద్ర ప్రభుత్వాలు ఎన్నికలవేళ నిరుద్యోగుల ఓట్లు దండుకోవడానికి ఉపాధి,ఉద్యోగ అవకాశాలు,నిరుద్యోగ భృతి కల్పిస్తామని హామీలవల విసిరి అధికార పీఠాన్ని అధిరోహించారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు గత పదేళ్ల పాలనలో ఆ ప్రక్రియలను చిత్తశుద్ధితో చేపట్టకుండా కల్లబొల్లి మాటలతో,అనేక లోపభూయిష్ట విధానాలతో నిర్లక్ష్యం చేస్తూ నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడినారు. స్వాతంత్ర్యం అనంతరం దేశంలో నిరుద్యోగుల పరిస్థితి ఇంతలా దిగజారడం ఇదేప్రథమం. కరోనా సమయంలో లాక్‌డౌన్ కారణంగా లక్షలాది మంది ఉద్యోగ, ఉపాధులు కోల్పోయారు. వారిలో అనేక మందికి నేటికీ సరైన అవకాశాలు లభించడంలేదు. 2023-24లో స్థూలదేశీయోత్పత్తి (జీడీపీ) 2019-20లో నమోదైన దానికంటే 18% అధికంగా ఉంటుందని అంచనా వేస్తున్నప్పటికీ,గత ఐదు సంవత్సరాల కాలంలో ఉద్యోగ, ఉపాధి కల్పనలో వృద్ధిలేదని 'సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ' అనే సంస్థ తెలిపింది. నిరుద్యోగుల పరిస్థితి ఇంత దారుణంగా ఉండడానికి మరో కారణం. నయా సరళీకరణ విధానాల కారణంగా ఏర్పడిన పరిస్థితులలో ఆర్థిక వ్యవస్థపై ప్రభుత్వాల పెత్తనం తగ్గడం, పెట్టుబడిదారీ, ప్రైవేటీకరణ పెరగడంతో ఉద్యోగ కల్పనలో వృద్ధిసగానికి సగం తగ్గిపోయింది.సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి వందమంది చేసేపనిని 50 మందితోనే చేయిస్తున్నారు. తక్కువ మందితో పని చేయించుకొని ఎక్కువ లాభాలు ఆర్జించేందుకే ప్రైవేటు,కార్పొరేట్ పెట్టుబడిదారులు ప్రయత్నిస్తున్నారు. ఎక్కువ మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యం వారికి ఉండదు. నయా ఉదార వాద విధానాలు అమల్లోకి తెచ్చిన ప్రభుత్వాలు ప్రైవేట్, కార్పొరేటీకరణకు పూనుకున్నాయి.లాభాల బాట నడిపే ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా అమ్మడంలో మునిగిపోయాయి. ఈ నిరుద్యోగ సమస్య నిర్మూలించబడాలంటే ఉపాధి కల్పనను ఓ హక్కుగా గుర్తించాల్సిన అవసరం ఉంది. దేశంలోని నిరుద్యోగులందరికీ ఉపాధి కల్పించిన





ప్పటికీ అందుకయ్యే ఖర్చుజిడిపి 3శాతం మించదు. ఉపాధి పెరిగితే ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుంది. ఫలితంగా వస్తు ఉత్పత్తి పెరుగుతుంది. దీనివల్ల ఉద్యోగుల కల్పన పెరుగుతుంది. ప్రజలకు ఉపాధి కల్పించాలంటే పార్లమెంటులో చట్టాన్ని చేయవలసి ఉంటుంది. ఇందుకు పాలకులు సంసిద్ధపడతారా అనేది ప్రశ్న? ఒక వ్యక్తి నిరుద్యోగిగా ఉండటం అతడు లేదా ఆమె తప్పు కాదు. ముమ్మాటికీ ఆ వ్యక్తి జీవించే సమాజంలో ఉన్న సామాజిక వ్యవస్థది ఆ తప్పు. ఆవ్యక్తికి ఉపాధి కల్పించడం ఆ వ్యవస్థకు చేతకాదని నిర్ధారణ అవుతుంది. మరి అటువంటప్పుడు ఉపాధి కల్పన విషయంలో ముందుకు తేవలసిన డిమాండ్ ఎలా ఉండాలి. సమీప కాలంలో నిరుద్యోగ సమస్య నుండి కొంత ఊరట కలిగించేదిగా, ఈ పెట్టుబడిదారీ వ్యవస్థలోనే కల్పించగలిగేదిగా ఆ డిమాండ్ ఉండాలి.అంటే ఉపాధి హక్కు ఒక సార్వత్రికమైన హక్కుగాఉండాలి.దానికి రాజ్యాంగపరమైన గారంటీ ఉండాలి.రాజకీయ హక్కులు, పౌరహక్కులు ఏ విధంగా అంటే ఉపాధి హక్కులుగా గ్యారంటీ చేయబడ్డాయో అదే విధంగా ఉపాధిహక్కు కూడా గ్యారంటీ చేయబడాలి.ఉపాధి హక్కును గ్యారంటీ చేసి కనీస ప్రాథమిక ఆదాయాన్ని అమలు చేయడానికి జిడిపిలో 3 శాతం కన్నా ఎక్కువ ఖర్చుకాదు. ఒక నిరుద్యోగికి కనీస వేతనం నెలకు 20 వేల చొప్పున చెల్లించాలనుకుంటే ప్రస్తుతం నిరుద్యోగ రేటు10% ఉంటుందని లెక్కవేస్తే దేశంలో ఉన్న నాలుగు కోట్ల మంది నిరుద్యోగులకు ఏడాదికి రూ.9.6 లక్షల కోట్లు అవసరమవుతుంది. ఇదిమన జిడిపిలో 3.2 శాతం. దేశంలో శ్రామిక వర్గం సంఖ్య పెరుగుదల రేటుకన్నా కూడా ఉపాధి అవకాశాల కల్పన రేటు తక్కువగా ఉంది.ఆర్థిక వ్యవస్థపై నియంత్రణలను తొలగించడంతో ఉపాధిహరించే సాంకేతిక పరిజ్ఞానాన్ని దిగుమతి చేసుకొని ఉపాధి అవకాశాలను కుదించడం దీనికి కారణం.దీని వలన ఉత్పాదకత వేగంగాపెరిగింది కానీ ఉపాధి అవకాశాలు దెబ్బతిన్నాయి. మరొకవైపు రైతాంగానికి వ్యవసాయంలో ఇస్తూ వస్తున్న మద్దతును, సబ్సిడీలను, రుణాలను ప్రభుత్వం ఉపసంహరించుకుంటుంది. దీని ఫలితంగా పెద్దసంఖ్యలో చిన్న రైతులు వ్యవసాయాన్ని మానుకొని పట్టణాలకు వలసలు పోవడం మొదలుపెట్టారు. అది పట్టణాల్లో నిరుద్యోగం మరింత పెరగడానికి దోహదం చేసింది.ఇలాంటివేళ రాజకీయ పార్టీలుసైతం అయిష్టంగా ఉపాధి కల్పించడం ప్రభుత్వాల బాధ్యత అని ఒప్పుకోక తప్పడం లేదు. అది వెంటనే సాధ్యం కాదని చెబుతూ ప్రతి ఒక్కరికి కనీసం ప్రాథమిక ఆదాయం కల్పించాలన్న ప్రతిపాదనను ఓట్లు దండుకోవడానికి ముందుకు తెస్తున్నాయి. అది ఒక ఎన్నికల హామీగా ఉండడం చేత కొత్తగా వచ్చే ప్రభుత్వం దాన్ని రద్దుచేసే అవకాశం ఉంటుంది.కనీస ఆదాయం అనేది ప్రభుత్వాలు దయతో ఇచ్చే బిక్షకాదు?నిజానికి ఏ నిరుద్యోగి యాచకుడు కాదు. వారికి ఉద్యోగాలు కావాలి లేదా ఉపాధి కల్పించబడాలి. వాటిని కల్పించడం ప్రభుత్వ బాధ్యత. ఆ బాధ్యతను నెరవేర్చడంలో విఫలమవుతున్నప్పుడు ఈ దేశంలో ప్రతి పౌరుడికి గౌరవప్రదమైన జీవితం గడిపేహక్కు ఉన్నందున, ఒక హక్కుగా కనీస ప్రాథమిక ఆదాయాన్ని వాళ్లు పొందగలగాలి. ఉపాధిహక్కు ఒక సార్వత్రికమైన హక్కుగా ఉండాలని, దానికోసం దేశంలోని సంప న్నులుగా ఉన్న ఒక్కశాతం సూపర్ రిచ్ మీద ప్రభుత్వాలు రాయితీలు ఇవ్వడం మానుకొని సంపదపన్నువిధిస్తే సరిపోతుంది. ఏది ఏమైనా ప్రభుత్వాలు ఆ యువతరానికి ఉద్యోగఉపాధిఅవకాశాలు కల్పించి 'యువశక్తి' నిర్వీర్యం కాకుండా చూడాలి. ●

# తెదేపాలోకి మాజీ ఎమ్మెల్యే 'మక్కెన'

## 'బొల్లా'ను ఓడిస్తాం: టిడిపిని గెలిపించుకుంటాం

వినుకొండ,ఫిబ్రవరి26,ప్రభాతవార్త: రానున్న ఎన్నికల్లో అధికార పార్టీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఓటమే లక్ష్యంగా కలిసి పని చేస్తామని మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, జిల్లా తెదేపా అధ్యక్షులు జీ.వీ ఆంజనేయులు స్పష్టం చేశారు. సోమవారం మక్కెన జీ.వీ నివాసానికి వెళ్లి కలిశారు. అనంతరం వారిరువురు విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. తాను టిడిపిలో చేరేందుకు నిర్ణయించుకున్నట్లు మక్కెన తెలియజేశారు. ఎంపి లావు కృష్ణదేవరాయులుతో కలసి చంద్రబాబునాయుడు సమక్షంలో జీ.వీ ఆంజనేయులు సారధ్యంలో చేరనున్నట్లు పేర్కొన్నారు. తన అనుచరులతో కలసి తెదేపాలో చేరుతున్నట్లు వెల్లడించారు. ప్రస్తుత ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అహంభావంతో వ్యవహరిస్తున్నారని పలు విమర్శలు చేశారు. బొల్లా వైఖరి



దుర్మార్గాలు సహించలేక టిడిపిలో చేరుతున్నట్లు చెప్పారు. వినుకొండ అభివృద్ధికి బొల్లా చేసిందేమీ లేదన్నారు. మాటలు చెప్పడం తప్ప చేతల్లో చేసిందేమీ లేదన్నారు. ప్రజలను, రైతులను దుర్భాషలాడటం వ్యక్తిగత దూషణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. రానున్న ఎన్నికల్లో టిడిపి-జనసేన ప్రభుత్వం ఏర్పాటు ఖాయమన్నారు. పదవులు, డబ్బులు ఆశించి తెదేపాలో చేరడం లేదన్నారు. కేవలం వినుకొండ ప్రాంత అభివృద్ధి, అభిమానులు, ప్రజల అభీష్టం మేరకు తెదేపాలో చేరుతున్నట్లు మక్కెన ప్రకటించారు. జీ.వీ మాట్లాడుతూ మక్కెన తెదేపాలో చేరడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మక్కెన సేవలు పార్టీకి ప్రయోజనకరంగా ఉంటాయని వినుకొండ అభివృద్ధికి దోహదపడతాయన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే బొల్లా వినుకొండ ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని దుయ్యబట్టారు. అధికారం అడ్డుపెట్టుకొని బొల్లా దోచుకున్నాడని ఆరోపించారు. జరగనున్న ఎన్నికల్లో 40 వేల మెజార్టీతో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో పలువురు తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 8న బెస్ట్ ఉమెన్స్ అవార్డుల అందజేత

గుంటూరు స్పోర్ట్స్, ఫిబ్రవరి 26,ప్రభాతవార్త : గ్లోబల్ స్పోర్ట్స్ ఫౌండేషన్,గ్లోబల్ స్పోర్ట్స్ మ్యాగజైన్ ఆధ్వర్యంలో మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని క్రీడారంగంలో రాణించిన మహిళలకు ఉత్తమ మహిళా క్రీడా అవార్డులను అందజేస్తున్నట్లు గ్లోబల్ స్పోర్ట్స్ ఫౌండేషన్ కార్యదర్శి జి.వి.ఎస్.ప్రసాద్ తెలిపారు.ఈ అవార్డులను స్థానిక చంద్రమౌళినగర్‌లోని నాథ్‌వెల్‌నెస్ వరల్డ్‌లో మార్చి 8న ఉదయం 10.30గంటలకు జరిగే అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో అందజేస్తామని తెలిపారు.

## టెన్నిస్ విజేతలు



గుంటూరు స్పోర్ట్స్, ఫిబ్రవరి 26,ప్రభాతవార్త : వి.వి.వి.హెల్త్‌హబ్ గ్లోబల్ స్పోర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఏపి స్టేట్ టెన్నిస్ టోర్నమెంట్‌లో అండర్-16 మిక్స్‌డ్ విభాగంలో విజయవాడలోని స్టార్ టెన్నిస్ అకాడమీకి చెందిన ఎం.ప్రణీత (విన్నర్స్),హితేష్(రన్నర్) ట్రోఫీలను గెలుపొందారు.అనంతరం జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రేమాండ్స్ షోరూమ్ అధినేత,వి.వి.వి.హెల్త్‌హబ్ అధినేత టి.అరుణ్‌కుమార్ విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో ఇటీవల వి.వి.వి.హెల్త్‌హబ్ పేరుమీద స్థానిక హనుమయ్యనగర్ 1వ లైనులో క్రీడా సదుపాయాలతో క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభించామని టెన్నిస్,యోగా,పిక్‌బాల్,క్రికెట్‌తో కూడిన సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని,రాబోయే వేసవిలో చిన్నారులకు వేసవి క్రీడా శిక్షణా తరగతులను నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో న్యాయవాది చిగురుపాటి రవీంద్రబాబు,కోటేశ్వరరావులు పాల్గొని ప్రసంగించారు.కార్యక్రమంలో గ్లోబల్ స్పోర్ట్స్ ఫౌండేషన్ కార్యదర్శి జి.వి.ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ తమ ఫౌండేషన్ ద్వారా అథ్లెటిక్స్ టెన్నిస్ పోటీలు గత పది సంవత్సరాలుగా నిర్విరామంగా గుంటూరులో చిన్నారులకు నిర్వహిస్తూ టెన్నిస్ క్రీడాభివృద్ధికి తోడ్పడుతుందని తెలిపారు.రాబోయే రోజుల్లో షటిల్ బ్యాడ్మింటన్ ,పిక్‌బాల్ క్రీడల్లో పోటీల నిర్వహణకు ప్రణాళికలను తయారు చేస్తుందని తెలిపారు.ఈ పోటీలు అండర్-10, 12,14,16 విభాగాల్లో జరిగాయన్నారు.కార్యక్రమంలో టెన్నిస్ కోచ్‌లు అరుణ్‌కుమార్, పి.ఆనంద్‌కుమార్, సాయి,నవీన్,తదితరులు పాల్గొన్నారు.

## 'శ్రమలేని జీవన విధానమే మధుమేహానికి మూలం'

గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 26,ప్రభాతవార్త : మన ఆరోగ్యం మన అలవాట్లు,శారీరక శ్రమలేమి మరియు మనం తీసుకునే ఆహారం బట్టి ఉంటుందని ఫాస్ట్ ఫుడ్,ఇతర అనారోగ్య ఆహారపు అలవాట్లు షుగర్ వ్యాధికి దారితీస్తుందని ఎండోక్రోనాలజిస్ట్ డాక్టర్ భరణి అన్నారు.సంస్థ కార్యాలయంలో జరిగిన ఆరోగ్యసభకు టి.వి.సాయిరామ్ కోఆర్డినేటర్ గా వ్యవహరించారు.డాక్టర్ భరణి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ రోజువారీ జీవితంలో శారీరక శ్రమ లేకపోవడం,నడక లేకపోవడం,సరైన పోషకాలు కలిగిన ఆహారం తీసుకోక పోవడం వల్ల కూడా మధుమేహం రావడమే కాకుండా కండరాల్లో కదలికలు లేకుండా ఎక్కువకాలం ఉండడం వల్ల,నొప్పులు ఎక్కువగా వస్తున్నాయని తెలిపారు.ప్రతి మూడు నెలలకు ఒకసారి హెచ్‌బిఏ1సి పరీక్ష చేయించుకోవాలని సూచించారు.ప్యాక్డ్ ఫుడ్ వినియోగం తగ్గించి,చిరుధాన్యాలు ఆహారంలో తీసుకోవడం,కూరలు ఎక్కువగా తీసుకోవడం,పండ్లు తినడం,మొలకెత్తిన విత్తనాలు తినడం అనుసరిస్తే అనారోగ్య సమస్యలకు దూరంగా ఉండవచ్చని సూచించారు.చివరిగా సభ్యులు అడిగిన వ్యక్తిగత అనారోగ్య సమస్యలకు తగు సూచనలు,సలహాలు ఇచ్చి ప్రసంగాన్ని ముగించారు.సభానంతరం డాక్టర్ భరణిని సంస్థ సభ్యులు ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో అవగాహన సంస్థ సీనియర్ సభ్యులు వి.వి.రావు,సీనియర్ కెమిస్ట్ శంకరరావు,సీనియర్ సిటిజన్స్ నాయకులు ఆర్.రత్నం,తదితరులు పాల్గొన్నారు.

## ముస్లీం వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా యూత్ అధ్యక్షునిగా భాషా

గుంటూరు విద్య, ఫిబ్రవరి 26,ప్రభాతవార్త : ముస్లీం వెల్ఫేర్ అసోసియేషన్ (ఏపి)గుంటూరు జిల్లా యూత్ ప్రెసిడెంట్‌గా షేక్ మహబూబ్ భాషాను నియమిస్తూ అసోసియేషన్ వ్యవస్థాపకులు,రాష్ట్ర



అధ్యక్షులు షేక్ రఫీ ఉత్తర్వులు అందజేశారు.గుంటూరు జిల్లా ముస్లీంల ఆత్మీయ సమావేశం స్థానిక అంజుమన్ షాదీఖానాలో జరిగింది.ఈ సమావేశంలో భాషాను గుంటూరు జిల్లా యూత్ ప్రెసిడెంట్‌గా ప్రకటించారు.అసోసియేషన్ ఏర్పాటు నుంచి ముస్లీం ప్రజల సామాజిక సాంఘీక సంక్షేమ కార్యక్రమాల్లో భాషా పెద్దఎత్తున పాల్గొని సేవలు అందించారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ రఫీ,ఉపాధ్యక్షులు డాక్టర్ ముస్తాఫా,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ మీర్సాబాబు,రాష్ట్ర కార్యదర్శి జహీర్‌ఖాన్ తదితరులు భాషాను ఈ సందర్భంగా అభినందించారు.

## నేడు త్రిపుర గవర్నర్ రాక



గుంటూరు విద్య, ఫిబ్రవరి 26,ప్రభాతవార్త : త్రిపుర రాష్ట్ర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి మంగళవారం హిందూ ఫార్మసీ కళాశాల సిల్వర్ జూబ్లీ బ్లాక్ భూమిపూజ కార్యక్రమానికి హాజరుకానున్నారని కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు తెలిపారు.కళాశాల్లో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయా వివరాలను రంగరాజు వివరించారు.హిందూ ఫార్మసీ కళాశాల నెలకొల్పి 25సంవత్సరాలు నిండిన సందర్భంగా కళాశాలలో సిల్వర్ జూబ్లీ బ్లాక్‌ను ఏర్పాటుచేస్తున్నామని,దీనికి భూమి పూజ చేసేందుకు ముఖ్యఅతిథిగా త్రిపుర గవర్నర్ హాజరు కానున్నారని వెల్లడించారు.మంగళవారం మధ్యాహ్నం 3.30కి ఫౌండేషన్ స్టోన్‌ను ఆయన ఆవిష్కరిస్తారని తెలిపారు.విలేకర్ల సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కొండ రవికుమార్,సీతారామయ్య,తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ అధికార ప్రతినిధిగా శివ



గుంటూరు విద్య, ఫిబ్రవరి 26,ప్రభాతవార్త : ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన పార్టీ అధికార ప్రతినిధిగా చింతా శివ నియమితులైయ్యారు.నియామక పత్రాన్ని ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు చేతుల మీదుగా తీసుకున్నారు. గుంటూరు మండలం ఓబులనాయుడు పాలెం గ్రామానికి చెందిన శివ మొదటి నుంచి జనసేన పార్టీలో చురుగ్గా పనిచేస్తున్నారు.

## ఉచిత వైద్య శిబిరం



గుంటూరు విద్య, ఫిబ్రవరి 26,ప్రభాతవార్త :ఎముకలకు సంబంధించి పూర్తిస్థాయి వైద్యసేవలు అందించేందుకు అత్యాధునిక సాంకేతిక పరికరాలతో పూర్తిస్థాయి ఆర్థోపెడిక్ వైద్యసేవలు అందించేందుక ఏర్పాటుచేసిన లక్ష్మణ్ ఆర్థో కేర్ హాస్పటల్స్ వారి ఆధ్వర్యంలో గుంటూరు సీతానగరం 2వలైనులోని సరస్వతి కమిటీ ప్రాథమిక పాఠశాల్లో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారుఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ లక్ష్మణ్ నారాయణ పాల్గొని రోగులకు పరీక్షలు నిర్వహించి సూచనలు,సలహాలతోపాటు ఉచితంగా మందులను పంపిణీచేశారు.

# గుంటూరు వార్త



## 'వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు'

గుంటూరు విద్య, ఫిబ్రవరి 26,ప్రభాతవార్త : రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి,గుంటూరు పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త విడదల రజిని పార్టీ కార్యాలయంలో డాక్టర్స్ సెల్ ఆత్మీయ సమావేశంలో జరిగింది.ఈ సందర్భంగా రజిని మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైద్యరంగంలో అనేక




విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారని,ఆంధ్రప్రదేశ్ ను ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌లా తీర్చిదిద్దారని చెప్పారు.డాక్టర్స్ సెల్ అధ్యక్షుడు డాక్టర్ వై. షేక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి వైద్య రంగానికి పెద్ద పీట వేశారని,ప్రజల ఆరోగ్యం గురించి ప్రత్యేకశ్రద్ధ చూపుతున్నారని పేర్కొన్నారు.జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ఇంటింటికి సర్వే చేసి ప్రతి ఇంట్లో ఉన్నఆరోగ్య సమస్యలను తెలుసుకొని పరీక్షలు నిర్వహించి చికిత్స చేసి ఉచితంగా మందులు పంపిణీ చేసేలా చేశారని ఈ సందర్భంగా ప్రభుత్వ సేవలను కొనియాడారు. డాక్టర్ బాలకృష్ణ ,డాక్టర్ కోటేశ్వరరావు,గుంటూరు కార్పొరేషన్ డాక్టర్స్ సెల్ అధ్యక్షుడు డాక్టర్ పాషావలి,ఉపాధ్యక్షులు డాక్టర్ యాస్మిన్,డాక్టర్ కరిష్మా,ప్రియదర్శిని,ఆదిత్యమణి,డాక్టర్స్ సెల్ కి సంబంధించిన డాక్టర్లు పలువురు పాల్గొన్నారు.

## జగన్ పాలన వైద్యరంగానికి ఒక వరం : మంత్రి రజనీ

గుంటూరు, ఫిబ్రవరి 26,ప్రభాతవార్త : మన రాష్ట్ర వైద్య ఆరోగ్య రంగానికి ఈ నాలుగున్నరేళ్ళ జగనన్న పాలన ఒక వరం లాంటిదని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు.స్థానిక సెయింట్ జోసఫ్ జనరల్ ఆస్పత్రిని సోమవారం మంత్రి రజని సందర్శించారు.ఈ



సందర్భంగా మంత్రి ఆస్పత్రిలోని పలు వార్డులు కలియతిరిగారు.మంత్రి మాట్లాడుతూ జెఎంజే సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న సెయింట్ జోసఫ్ ఆస్పత్రి సేవలు ఆదర్శనీయంగా ఉన్నాయన్నారు.పేదలకు అతి తక్కువ ఖర్చుతో వైద్యం అందిస్తుండడం గొప్ప విషయమని తెలిపారు.ఆరోగ్యశ్రీ లబ్దిదారులకు పూర్తి ఉచితంగా వైద్యం అందిస్తున్నారని చెప్పారు.పేదలక అండగా ఉండే ఇలాంటి సంస్థలకు తాము ఎప్పుడూ మద్దతుగా నిలుస్తామని పేర్కొన్నారు.సీఎం జగన్మోహనరెడ్డి వైద్య ఆరోగ్య రంగానికి పెద్దఎత్తున నిధులు కేటాయిస్తూ పూర్తిస్థాయిలో బలోపేతం చేశారని వెల్లడించారు.ఏకంగా 17ప్రభుత్వ వైద్య కళాశాలలను నిర్మిస్తున్నామని చెప్పారు. ఆస్పత్రి నిర్వాహకురాలు సిస్టర్ గ్లాడి,ఆస్పత్రి ఇన్‌చార్జి సిస్టర్ శౌరీ,విభిన్న ప్రతిభావంతుల,వయోవృద్ధుల సహాయ సంస్థ చైర్మన్ ముంతాజ్ పఠాన్ చైర్‌పర్సన్,డాక్టర్ యాని,సిస్టర్ జూలి,సీనియర్ సిస్టర్లు,ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

**175 స్థానాల్లో వైకాపాను గెలిపించేందుకు ప్రజలు సిద్ధం**

గుంటూరు, ఫిబ్రవరి 26,ప్రభాతవార్త : వచ్చే ఎన్నికల్లో 175కు 175స్థానాల్లో వైఎస్సార్‌సిపి ని గెలిపించేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖమంత్రి విడదల రజినీ తెలిపారు.గుంటూరు చంద్రమౌళీనగర్‌లోని వైసీపీ పార్టీ కార్యాలయంలో సోమవారం సిద్ధం గోడపత్రికలను ఆవిష్కరించారు.విలేఖరుల సమావేశంలో మంత్రితోపాటు పశ్చిమ ఎమ్మెల్యే మద్దాళి గిరి,గుంటూరు మార్కెట్ యార్డు చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ,నియోజకవర్గ పరిశీలకుడు రాతంశెట్టి సీతారామాంజనేయులు,డిప్యూటీ మేయర్ వజ్రబాబు,జిల్లా గ్రంధాలయ చైర్మన్ బత్తుల దేవానంద్ తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా మంత్రి విడదల రజినీ మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో చెప్పింది చెప్పినట్లుగా చేస్తూ పరిపాలన కొనసాగించిన గొప్ప నాయకుడు వైఎస్ జగన్

## యువత భవిష్యత్‌కు చంద్రబాబు భరోసా: నసీర్

గుంటూరు, ఫిబ్రవరి 26,ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రభవిష్యత్‌ను కాపాడే అవకాశం యువతకు వచ్చిందని, 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ నూతన ఓట్లను నమోదుచేసుకుని రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యంకావాలని గుంటూరుతూర్పు తెదేపా ఇన్‌చార్జి మొహమ్మద్ నసీర్‌కోరారు.సోమవారం ఇక్కడి పార్టీకార్యాలయంలో 'మై ఫస్ట్ ఓట్ ఫర్ సిబిఎన్' పోస్టర్‌ను ఆయన



ఆవిష్కరించారు.. రాష్ట్రఅభివృద్ధి, సంక్షేమ, యువతకు ఉద్యోగాలు, ప్రజలకు మెరుగైన వైద్యం, రాజధాని కోసం ఈసారి యువత తప్పకుండా చంద్రబాబుకు మద్దతునివ్వాలని కోరారు.. కార్యక్రమంలో టిడిపి నాయకులు యల్లావుల అశోక్, గుడిపల్లి వాణి, ఖాసీం, వలి, మహంకాళీ



మహేంద్ర, ఫరీద్, అజ్గర్,కొనకళ్ల సత్యం, ఆంజనేయులు, మహంకాళీ నరసింహారావు, జబిఖాన్, బత్తిన శంకర్, మల్లెంపూడి శ్రీనివాస్, గోళ్ల ప్రభాకర్, హఫీజ్, వేల్పూరి కిరణ్ తదితరులున్నారు. ఇదిలా ఉండగా, షబె-ఎ-భరాత్ (పెద్దల పండుగ) సందర్భంగా గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ప్రత్యేక ఏర్పాట్లను తెదేపానేత నసీర్ పరిశీలించారు.. సంగడిగుంటలోని కబరస్తాన్‌లో పెద్దల పండుగ ఏర్పాట్లను పరిశీలించారు. రానున్న తెదేపా పాలనలో కబరస్థాన్‌ను సుందరంగా తీర్చిదిద్దటానికి కృషిచేస్తానని ఆయనతెలిపారు.

## క్రైస్తవ మైనార్టీ అధికార ప్రతినిధి ముత్యంకు సత్కారం

గుంటూరు విద్య, ఫిబ్రవరి 26,ప్రభాతవార్త : ఆంధ్రక్రైస్తవ మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి డాక్టర్ పి.ముత్యంకు గుంటూరు మేత్రాసన పీఠాధిపతులు సిహెచ్ భాగ్యయ్య చేతుల మీదుగా సత్కారం



జరిగింది.స్థానిక బొంగరాలబీడు కోల్పింగ్ యూత్ సెంటర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ముత్యం పీఠాధిపతుల ద్వారా సత్కారం పొంది దైవాశీర్వాదాలు పొందారు.ఎసి కళాశాల తెలుగు విభాగాధిపతి,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కనపాల జోసఫ్,కోల్పింగ్ యూత్ సెంటర్ ఫాదర్ అబ్రహాం తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ పి.ముత్యం తల్లియొక్క గొప్పదనాన్ని గురించి వివరించారు.సమాజంలో మహిళల పాత్ర ఎంత విలువైనదో,ఎంత ఉన్నతమైందో అనే ఇత్యాధి విషయాలు గురించి వివరించారు.

## ఒక్క ఛాన్స్ అంటూ.. యువతను రోడ్డుపాలు చేసిన జగన్ : 'ప్రత్తిపాటి'

చిలకలూరిపేట,ఫిబ్రవరి26,ప్రభాతవార్త: ఒక్కఛాన్స్ అన్నమాట నమ్మిన పాపానికి యువతను రోడ్డున పడేసిన ఘనుడు సిఎం జగన్ అని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ధ్వజమెత్తారు. సోమవారం ప్రత్తిపాటి గార్డెన్స్‌లో టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మై ఫస్ట్ ఓట్‌ఫర్ సిబిఎన్ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ప్రత్తిపాటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికలకు ముందు జగన్ అమలుచేయలేని హామీలు ఇచ్చి యువతతో ఓట్లు వేయించుకొని మోసం చేశారని మండిపడ్డారు. ఫీజ్ రీయింబర్స్‌మెంట్, నిరుద్యోగ భృతితోపాటు రకరకాల హామీలు ఇచ్చి వంచన చేసిన మోసగాడు జగన్ అని విమర్శించారు. అందుకే ఈ సారి రాష్ట్రంలో యువత తొలిసారిగా వేసే ఓటు దేశ, రాష్ట్ర గతిని మార్చేదిగా ఉండాలని ప్రత్తిపాటి అన్నారు.




ఆ దిశగా రాష్ట్ర గతిని మార్చగల నేతలు చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌లు మాత్రమేనని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికలో యువ ఓటర్లందరూ ప్రగతి, యువత భవిష్యత్‌కోసం ఆలోచించి ఓటు వేయాలని కోరారు. ఓటు హక్కుతో దేశ, రాష్ట్ర భవిష్యత్‌నే కాకుండా మన భవిష్యత్‌ను కూడా ఏ విధంగా ఉండాలో నిర్ణయించుకునే సువర్ణ అవకాశం అయిదేళ్లకి ఒక్కసారి మాత్రమే వస్తుందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రాజకీయ పార్టీలను ముందుండి నడిపించే స్థాయికి యువత ఎదగాలని ప్రత్తిపాటి ఆకాంక్షించారు. యువతతోనే దేశానికి మంచి భవిష్యత్ ఉంటుందని అన్నారు. టిడిపి, జనసేన ప్రభుత్వం వస్తే ఫీజ్ రీయింబర్స్‌మెంట్ ఇబ్బందులు లేకుండా చేస్తామని అన్నారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా తమ భవిష్యత్ కావాలంటే టిడిపి, జనసేన ప్రభుత్వం ఎర్పడాలని, జగన్ పోవాలని యువతమొత్తం కోరుకుంటున్నారని ప్రత్తిపాటి తెలిపారు. అందుకే టిడిపి, జనసేన ఎక్కడ సభలు పెట్టినా యువత ముందు ఉంటున్నారని వెల్లడించారు. చంద్రబాబు, పవన్‌కళ్యాణ్, లోకేష్‌కు యువత బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. ఈ సభలో పాల్గొన్న తెలుగు ప్రొఫెషనల్స్ విభాగం కన్వీనర్ పి తేజస్విని మాట్లాడుతూ 2024లో జరగబోయే ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్‌కు, రాష్ట్రానికి చాలా కీలకమని అన్నారు. ఈ ఎన్నికలు రెండు పార్టీల మధ్యనో, రాజకీయ పార్టీ నాయకుల మధ్యనో కాదని, రాష్ట్ర భవిష్యత్‌ను నిర్ణయించే ఎన్నికలని ఆమె అభిప్రాయపడ్డారు. అనేక రంగాలకు చెందిన ప్రొఫెషనల్స్, యువతతోపాటు ప్రతి ఒక్కరూ ముఖ్య పాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు. తొలిసారి ఓటు వేయబోతున్న యువత నిర్ణయం చాలా కీలకం కాబోతుందని ఆమె వ్యాఖ్యానించారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ జనసేన సమన్వయకర్త తోట రాజారమేష్, టిడిపి నాయకులు పాల్గొని ప్రసంగించారు.

## గుంటూరు డివిజన్‌లో 13 రైల్వే స్టేషన్లకు మహర్దశ

గుంటూరు, ఫిబ్రవరి 26,ప్రభాతవార్త : అమృత్ భారత్ పథకం క్రింద గుంటూరు డివిజన్‌లో 13రైల్వేస్టేషన్ల అభివృద్ధి పనులకు సోమవారం ఉదయం 12గంటలకు వర్చువల్ విధానంలో



ప్రధానమంత్రి నరేంద్రమోడీ శంకుస్థాపన,జాతికి అంకితం చేసే తరుణంలో గుంటూరు రైల్వేస్టేషన్‌లో ఆన్‌లైన్ విధానం ద్వారా ప్రారంభ కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా ఎం.పి.ఆళ్ళ అయోధ్య రామిరెడ్డి,మాజీ ఎమ్మెల్సీ ఏసురత్నం,బిజెపి నేషనల్ సెక్రటరీ సత్యకుమార్,చందు సాంబశివరావు,మాగంటి సుధాకర్,గుంటూరు డిఆర్ఎం రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## సందేశాత్మకంగా శ్రీరామ పాదుకా పట్టాభిషేకం హరికథాగానం

గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 26,ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళావేదికపై శ్రీ మదజ్జాడాధిభట్ల నారాయణదాస కథాగాన కళాపరిషత్



ఆధ్వర్యంలో శ్రీనారాయణ దాస 159వ జయంతి,79వ వర్థంతి సందర్భంగా హరికథా పితామహుడు నారాయణ దాస విరచిత రామాయణం,నవాహ్నం నిర్వహిస్తున్న క్రమంలో సోమవారం అయోధ్యకాండ శ్రీరామ పాదుకా పట్టాభిషేకంలోని అనేక అంశాలను తెలుపుతూ తండ్రి కొడుకుల అనుబంధం, సోదరప్రేమ, భార్యభర్తల అన్యోన్యత, ధర్మం కోసం పోరాడే విధానాన్ని అత్యంత ఆసక్తికరంగా ప్రముఖ హరికథా భాగవతారిణి జయంతి సావిత్రి తమ గాత్ర మాధుర్యంతో అనేక రాగాల్లో గానం చేస్తూ ఆహుతులను ఆకట్టుకున్నారు.తొలుత ఆలయ కమిటీ సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు,సంస్థవారు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.వీరికి వయోలిన్‌పై రవిబాబు,మృదంగంపై ఎం.నగధరరావు,చక్కటి వాయిద్య సహకారాన్ని అందించారు.కార్యక్రమం అనంతరం ఆలయ పాలకమండలి ప్రసాదాలను అందించారు.

### పిడుగురాళ్లలో వైకాపా నేతల పర్యటన

## పలు అభివృద్ధి పనుల ప్రారంభం

పిడుగురాళ్ల, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త: పిడుగురాళ్లలో పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి,రాజ్యసభ సభ్యుడు ఆళ్ల అయోధ్యరామిరెడ్డి,పార్లమెంట్ వైకాపా అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్ సోమవారం ప్రారంభించారు.. బైపాస్ పైలాన్‌ను నేతలు ఆవిష్కరించారు. అనంతరం మునిసిపల్ కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు. కాగా నూతనంగా ఏర్పాటుచేసిన విగ్రహాలను నేతల ఆవిష్కరించారు. మెయిన్‌రోడ్‌లో ఏర్పాటుచేసిన వంగవీటి మోహనరంగా, బాబూ



జగజ్జీవన్‌రామ్,మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలామ్ విగ్రహాలనూవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో మునిసిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, వార్డు సభ్యులు, పట్టణ, మండల వైకాపా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా శివ ప్రసాద్



యడ్లపాడు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త : యడ్లపాడు మండల ఏపి బీసీ సంక్షేమ సంఘం అధ్వర్యంలో బీసీ సం క్షేమ సంఘం మండల అధ్యక్షుడిగా శివ ప్రసాద్ నియమితులైనట్లు రాష్ట్ర అధికార ప్రతినిధి భానుగొన్నల శ్రీనివాసరావు తెలిపారు. యడ్లపాడు గ్రామంలో నిర్వహించిన బీసీ సంక్షేమ సంఘం సమావేశంలో ఇందుకు సంబంధించిన నియామక పత్రం అందజేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అయనతోపాటు ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, నియోజకవర్గ అధ్యక్షులు కాకుమాను రమేష్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కాసులమ్మ శివశంకర్, జిల్లాకార్యవర్గ సభ్యులు వెంకట్రావు, నాదెండ్ల మండల అధ్యక్షుడు కొనికి సాంబశివరావు హాజరైనారు. ఈ సందర్భంగా బీసీ నాయకులు వీరాంజనేయులు, పోతురాజు పేరిబాబు, పుల్లయ్య మురళి, వినోత్, సీతారామయ్య తదితరులు అభినందనలు తెలియజేసారు.

## అనుమానాస్పదస్థితిలో మహిళ మృతి


యడ్లపాడు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త : మండల పరిధిలోని సొలస గ్రామంలో మహిళ మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించి ఎస్సై జె శామ్యూల్ రాజీవ్ కుమార్ వివరిస్తూ మృతురాలి పేరు చలంచర్ల నాగమ్మ(55) ఉంటాయని, భర్త కోటేశ్వరరావు వీరికి ఇద్దరు సంతానం కలదని, ఈమెది స్వస్థలం ప్రకాశం జిల్లా సంతమాగులూరు సమీపంలోని గ్రామం కాగా



గత రెండేళ్ల క్రిందట కొత్త సొలస గ్రామంలోని ఎస్టీ కాలనీలో నివాసం ఉంటుందని, అయితే ఈమె ఇక్కడ ఒంటరిగానే జీవిస్తున్నదని, గత కొంత కాలం నుండి అనారోగ్య సమస్యలు ఉన్నాయని తెలుస్తుందని, అయితే గత నాలుగు రోజుల క్రితం గ్రామ సమీపంలోని బావిలో దూకి అత్మ హత్య చేసుకుని ఉండోచ్చని అనుమానం వ్యక్త పరిచారు. విషయం తెల్సుకొని వెంటనే సంఘటన స్థలంకు చేరుకొని బావిలో నుండి శవాన్ని వెలికి తీయటం జరిగిందన్నారు. పోస్టుమార్టం నిమిత్తం చిలకలూరిపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించటం జరిగిందన్నారు. సంబంధిత బంధువులకు సమాచారం అందజేయటం జరిగిందని, కేసు నమోదుచేసుకొని దర్యాప్తు నిర్వహించుతున్నామని తెలిపారు. సంఘటనా స్థలంను చిలకలూరిపేట రూరల్ సిఐ పి శ్రీనివాసరెడ్డి విచ్చేసి పరిశీలించారు.

## కొండవీడు కోటపై శ్రీలక్ష్మీ నరసింహస్వామి విగ్రహాల జీవధ్వజం ప్రతిష్ఠాపన మహోత్సవాలు

యడ్లపాడు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త : చరిత్ర కలిగిన కొండవీడు కొండపై పురాతన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానములో నూతనంగా నిర్మితమైన దేవాలయంలో శ్రీస్వామి వారి విగ్రహాలు, జీవధ్వజం ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమాలు మంగళవారం నుండి ప్రారంభం



కానున్నాయి. స్వామివార్ల ప్రతిష్టా మహోత్సవాలు 29వ తేది గురువారం ఉదయం 9.58నిమిషాలకు స్వాతి నక్షత్రయుక్త, మేషలగ్న పుష్కరాంశము నందు శ్రీ వైఖానస దివ్య అగమోక్త ప్రకారముగా త్రయాన్నిక దీక్షతో నిర్వహించనున్నట్లు దేవాదాయశాఖ పర్యవేక్షణ లో ప్రతిష్టా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 27వ తేది మంగళవారం ఉదయం కొండవీడు గ్రామం నుండి కొత్తపాలెం మీదగా శ్రీ స్వామి వార్ల శోభాయాత్ర ఉంటుందని, సాయంత్రం అంకురార్పణ, పూజా కార్యక్రమాలు జరుగుతాయన్నారు. 28వ తేది బుధవారం శ్రీ స్వామి వార్లకు యజ్ఞ, యాగ పూజాధిక్రతువులు, 29వ తేది గురువారం ఉదయం 9.58నిమిషాలకు యంత్రస్థాపన, ప్రతిష్టా మహోత్సవం, పూర్ణాహుతి, ధృవ దేవతా కళ్యాణం జరుగుతాయని, తదుపరి 12గంటలకు అన్నధాన కార్యక్రమము జరుగుతుందన్నారు. ఈ శంఖుస్థాపన మహోత్సవాలలో ప్రలువురు ప్రముఖులు పాల్గొనటం జరుగుతుందని దేవాదాయ శాఖ కార్యనిర్వహణాధికారి చెన్నుపల్లి శివయ్య తెలిపారు. ఈ పూజా కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ పాల్గొని స్వామివార్ల కృపకు పాత్రులు కావాలని కోరుతున్నామని తెలిపారు.

## జనాభా దామాషా ప్రకారం సీట్లు కేటాయించాలి : మైనార్టీ నాయకులు

కర్లపాలెం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : రాష్ట్రంలో 17 శాతం ఉన్న ముస్లింలకు తెలుగుదేశంపార్టీ కేవలం ఒక్క సీటు మాత్రమే ఇవ్వడం అన్యాయమని మైనార్టీ నాయకులు అన్నారు. కర్లపాలెం మండల కోఆప్షన్‌సభ్యులు అమీర్‌బేగ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముస్లింలు 17 శాతం ఉన్నారని తెలిపారు. నాలుగు శాతం ఉన్న కమ్మ సామాజిక వర్గానికి 22 సీట్లు ఏ విధంగా టిడిపి కేటాయించిందని



ప్రశ్నించారు. టిడిపిలో ఉన్న ముస్లిం సోదరులు వ్యక్తిగతంగా ధూషణలకు దిగడం తగదన్నారు. కులానికి నష్టం జరిగితే ఆ విషయాన్ని చెప్తే ప్రతి విమర్శలు చేయడం హాస్యాస్పదం అన్నారు. దివంగత సిఎం వై.ఎస్.రాజశేఖరరెడ్డి ముస్లిం సోదరులకు నాలుగుశాతం రిజర్వేషన్లు కల్పించారని తెలిపారు. టిడిపి హయాంలో మైనార్టీలకు ఎటువంటి మేలు జరగలేదన్నారు. ముస్లింలకు వైకాపా ఆధ్వర్యంలో జరిగిన మంచిపై బహిరంగ చర్చకు సిద్ధమని అమీర్‌బేగ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్‌సభ్యులు తాజ్, ఎంపిటిసి ఆసిఫ్, వార్డు మెంబర్లు ఇమ్రాన్, జానీ, మైనార్టీ సెల్ అధ్యక్షులు షంషేర్ తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా అరాచకపాలనను భూస్థాపితం చేయాలి: జీవి

వినుకొండ,ఫిబ్రవరి26,ప్రభాతవార్త: తెదేపా కార్యకర్తలు, నాయకులు సమిష్టిగా కృషి చేసి జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో వైకాపాను భూస్థాపితం చేయాలని జిల్లా తెదేపా అధ్యక్షులు జీ.వీ ఆంజనేయులు పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని గంగినేని ఫంక్షన్‌హాలు నందు శావల్యాపురం మండలం





తెదేపా నాయకులు, కార్యకర్తల కుటుంబ సాధికార సాధకుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శావల్యాపురం మండల తెదేపా అధ్యక్షులు గుంటూరు సాంబశివరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జీ.వీ ఆంజనేయులు పాల్గొని ప్రసంగించారు. అరాచక జగన్ పాలన అంతానికి తెదేపా విజయానికి కృషి చేయాలన్నారు. వైకాపా అక్రమాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. సమస్యలు ఉంటే ఎన్నికల అధికారులకు తెలియజేయాలన్నారు. గ్రామాల్లో ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో యరమాను కోటేశ్వరరావు, గడిపూడి విశ్వనాథం, గోరంట్ల హనుమంతరావు, అమ్మతపూడి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాల నియంత్రణపై అవగాహన

నూజెండ్ల,ఫిబ్రవరి26,ప్రభాతవార్త: బాల్య వివాహాలు చేసుకోవడం వల్ల పుట్టే పిల్లలకు అనేక ఇబ్బందులు తలెత్తుతాని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ విజ్ఞాయమ్మ పేర్కొన్నారు. మండలంలోని రవ్వారం గ్రామంలోని పాఠశాల నందు బాల్యవివాహాలపై విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం సోమవారం



నిర్వహించారు. బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వివాహానికి బాలికకు 18, బాలురకు 21 ఏళ్ళు వయస్సు నిండి ఉండాలని చెప్పారు. గ్రామంలో అవగాహన ర్యాలీ చేపట్టారు. గుడ్‌టచ్ బ్యాడ్‌టచ్ గురించి వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణారావు, అంగన్‌వాడీ కార్యకర్తలు లక్ష్మీరాజ్యం, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


## కొండమోడులో 'కన్నా' పర్యటన

రాజుపాలెం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : కొండమోడు గ్రామంలో టీడీపీ నియోజకవర్గ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా శ్రీ అభయ ఆంజనేయస్వామి దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పర్యటనకు వెళ్ళిన కన్నాకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. కన్నా లక్ష్మీనారాయణ గ్రామంలోని ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. ఎన్నికల మేనిఫెస్టో గురించి ప్రజలకు వివరించారు.



తెలుగుదేశంపార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని కన్నా అభ్యర్థించారు. కన్నా మాట్లాడుతూ మహాశక్తి పేరుతో తల్లికి వందనం పథకం ద్వారా రూ.15 వేలు బిడ్డలను చదివించేందుకు ఇస్తామన్నారు. ఆడపడుచులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించను న్నామన్నారు. రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు శనగపూల నరసింహారావు, నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షుడు రాఘవ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు పల్లపాటి పెద్దిరాజు, మండల ప్రధాన కార్యదర్శి పాటిబండ్ల శ్రీనివాసరావు, జనసేన మండల పార్టీ అధ్యక్షులు తోట నరసయ్య, జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పసుపులేటి వెంకటస్వామి, మాజీ సాగర్ బోర్డు డైరెక్టర్ అంకాల ప్రభుదాస్, వల్ల శ్రీనివాసరావు, ఏపూరి రామయ్య, మాజీ సర్పంచ్ సుభాని, చావా శామ్యూల్, కోట జోసెఫ్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు నరసింహారావు, మాజీ ఎంపిపి గుత్తా వెంకట్రావు, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు గుండాల ఆదాం, బిసి సెల్ మండల అధ్యక్షులు నల్లగొర్ల నరసింహారావు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు వెంకయ్య, జనసేన గ్రామ పార్టీ అధ్యక్షులు వెంకయ్య, జనసేన గ్రామ పార్టీ అధ్యక్షులు దూదేకుల శ్రీను భాష, నియోజకవర్గానికి చెందిన నాయకులు, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## అమృత్ భారత్ రైల్వేస్టేషన్ అభివృద్ధికి శ్రీకారం

నరసరావుపేట, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా సోమవారం నరసరావుపేట రైల్వేస్టేషన్‌లో జరగనున్న అనేక అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్‌లు రైల్వేశాఖ ఉన్నతాధికారులతో కలిసి అభివృద్ధి



కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని రైల్వేస్టేషన్ అభివృద్ధి చెందడం ఎంతో సంతోషమన్నారు. పల్నాడు జిల్లా కేంద్రంగా ఉన్న నరసరావుపేటలో రైల్వేస్టేషన్ అభివృద్ధి ఎంతో ముఖ్యమని తెలిపారు. దేశంలో 554 రైల్వేస్టేషన్‌లను కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి చేసేందుకు నిర్ణయించిందన్నారు. ఆయా రైల్వేస్టేషన్‌లలో మౌలిక వసతులు కల్పించడం, ప్రయాణికులకు అవసరమైన సేవలలోనూ మార్పులు తీసుకురావడం జరుగుతుందన్నారు. అమృత్‌భారత్ రైల్వేస్టేషన్ పథకంలో నరసరావుపేట రైల్వేస్టేషన్‌కు స్థానం కల్పించిన కేంద్ర ప్రభుత్వ పెద్దలకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. తొలుత ఎమ్మెల్యే గోపిరెడ్డితో పాటు ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, బిజెపి నాయకులకు రైల్వే అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. అదే విధంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రసంగాన్ని ఈ సందర్భంగా ప్రత్యక్ష ప్రసారాన్ని చేశారు.

## సమస్యలపై కలెక్టర్‌కు వినతి



నరసరావుపేట, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : నరసరావుపేటలో ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని పల్నాడు జిల్లా ఎమ్మార్పీయస్ జిల్లా అధ్యక్షులు చింతిరాల మీరయ్య కోరారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. జిల్లా కేంద్రానికి, పరిసర ప్రాంతాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్యను అందించేందుకు గురుకుల పాఠశాల అవసరమన్నారు. దీనిపై స్పందించిన కలెక్టర్ శివశంకర్ ఎన్నికల కోడ్ లోపు తాత్కాలిక బిల్డింగ్‌ను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎన్నో సంవత్సరాల క్రితమే పాఠశాల మంజూరైనప్పటికీ సరైన భవనం లేకపోవడంతో ఆ ప్రతిపాదన వెనక్కి వెళ్లిందని ఈ సందర్భంగా చింతిరాల మీరయ్య తెలిపారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.

## కోటప్పకొండలో జిల్లా ఎస్పీ పర్యటన

నరసరావుపేట, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్ప కొండలో సోమవారం జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి పోలీస్ అధికారులతో కలిసి పర్యటించారు. మార్చి నెలలో జరగనున్న కోటప్పకొండ తిరునాళ్ళకు పోలీస్



అధికారులు సన్నద్ధంగా ఉండాలని ఎస్పీ రవిశంకర్‌రెడ్డి ఆదేశాలిచ్చారు. తిరునాళ్ళకు సంబంధించి వాహనాల రాకపోకలు, పార్కింగ్, భక్తుల కోసం క్యూలైన్ల ఏర్పాటు, ప్రభలు నిలుపు ప్రదేశాలు తదితర ప్రాంతాలను ఎస్పీ రవిశంకర్‌రెడ్డి స్వయంగా పరిశీలించారు. ఇందుకు సంబంధించి ముందస్తు ప్రణాళికలను రూపొందించుకోవాలని ఆయన సూచించారు. గత ఏడాది తిరునాళ్ళ సమయంలో ట్రాఫిక్ సమస్య తలెత్తిందని అందుకు కారణాలను తెలుసుకొని మరోసారి సమస్య రాకుండా చూడాలన్నారు. రోడ్లు, భవనాలశాఖ అధికారులతో సమన్వయం చేసుకొని ఆయా మార్గాలలో అవాంతరాలు ఉంటే తొలగించాలన్నారు. చిన్నచిన్న కల్వర్టులు, బ్రిడ్జిలకు మరమ్మత్తులు చేయించాలన్నారు. ఆలయ అధికారులతో మాట్లాడి కొండపై ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా దేవాలయం చుట్టూ తగిన ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రామచంద్రరాజు, డిఎస్పీ వి.ఎస్.ఎన్.వర్మ, సి.ఐ.లు ప్రభాకర్, బాలనాగిరెడ్డి, మల్లికార్జునరావు, ఎస్.ఐ. రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదానికి గురైన పాఠశాల బస్సు

నరసరావుపేట, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : ఆక్స్‌ఫర్డ్ స్కూల్ బస్సు రోడ్డు ప్రమాదానికి సోమవారం గురైంది. పట్టణ శివారులోని కోటప్పకొండ రోడ్డులో ఈ సంఘటన జరిగింది. స్కూల్ బస్సులోని విద్యార్థినీ విద్యార్థులకు ఈ ప్రమాదంలో స్వల్ప గాయాలయ్యాయి. గాయపడిన చిన్నారులను చికిత్స నిమిత్తం వైద్యశాలలకు స్కూల్ యాజమాన్యం తరలించింది.

## ఏపి గిరిజన గురుకుల పాఠశాల వసతి గృహాన్ని ప్రారంభించిన కలెక్టర్, ఎమ్మెల్యే

నరసరావుపేట, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : ఏపి గిరిజన గురుకుల పాఠశాల వసతి గృహం, డైనింగ్ హాలును మండలంలోని పెదతురకపాలెం గ్రామంలో సోమవారం జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికల వసతి గృహంలో 13



గదులు, రెండు డార్మెటరీలు, కిచెన్, డైనింగ్ హాలు, మీటింగ్ హాలు, వ్యక్తిగతంగా శ్రద్ధ తీసుకొని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి దాతల సహకారం, నాడు - నేడు నిధులతో భవనాలను పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి విద్యార్థి పదవ తరగతిలో మంచి ర్యాంక్ సాధించాలన్నారు. 2016లో బాలికలకు స్థానికంగా అనుకూలమైన సౌకర్యాలు లేవని తెలిపారు. ఎమ్మెల్యేగా తాను శ్రద్ధ తీసుకొని స్నానపు గదులు, మరుగుదొడ్లు పూర్తి చేశామని ఆయన పేర్కొన్నారు. చదువు మాత్రమే పేదరికం నుండి కుటుంబాలను బయటకు తీసుకువస్తుందన్నారు. అటువంటి చదువును ఇష్టపడి చదువుకోవాలన్నారు. పాఠశాలకు తురకపాలెం గ్రామస్తుల సహకారం ఎంతో అవసరమన్నారు. ప్రహరీగోడ నిర్మించేందుకు త్వరలోనే నిధులు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. జాయింట్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, డిటి వరలక్ష్మి, గిరిజన సంక్షేమశాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బిజెపి నేత 'రంగిశెట్టి'కి పలువురు పరామర్శ


నరసరావుపేట, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : బిజెపి నాయకులు రంగిశెట్టి రామకృష్ణను సోమవారం బిజెపి, టిడిపి, జనసేన నాయకులతో పాటు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పరామర్శించారు. బిజెపి జాతీయ కార్యదర్శి సత్యకుమార్, టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, జనసేన నియోజకవర్గ



కన్వీనర్ సయ్యద్ జిలానీ ఈ సందర్భంగా రంగిశెట్టి రామకృష్ణను పరామర్శించి దాడి చేసినవారిని అరెస్ట్ చేసి శిక్షించాలన్నారు. అల్లూరివారిపాలెం గ్రామంలో ప్రజాపోరు కార్యక్రమం పేరుతో కరపత్రాలను పంపిణీ చేశామన్నారు. ఆ సమయంలో వైకాపాకు చెందిన నాయకులు బిజెపి నాయకులపై దాడి చేయడం జరిగిందని తెలియజేశారు. దాడి అనంతరం బాధితులు పోలీస్‌స్టేషన్‌కు వెళ్ళి ఫిర్యాదు చేశారన్నారు. అయితే పోలీసులు వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీకి అనుకూలంగా ఉన్నారని వారు ఆరోపించారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ప్రతిపక్ష నాయకులు విజ్ఞప్తి చేశారు.

## ఉపాధి కూలీలు ఆధార్‌కార్డును బ్యాంక్‌కు లింక్ చేసుకోవాలి : ఏపిఓ

పెదకూరపాడు, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా పని చేసే ఉపాధి కూలీలు సకాలంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా వేతనాలు పడాలంటే తమ బ్యాంక్ బుక్‌కు ఆధార్ లింక్ చేసుకోవాలని ఏపీవో కోటేశ్వర కోరారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్ఎఫ్‌సి కెనాల్ పూడికతీత పనులను ఉపాధి కూలీలు వినియోగించుకోవాలని ఏపీవో కోరారు. సమయపాలన పాటిస్తూ కొలతల ప్రకారం పని చేయాలని ఏపీవో కోరారు.



## 'మద్యం మరణాలకు పూర్తి బాధ్యత సిఎందే'

చిలకలూరిపేట,ఫిబ్రవరి26,ప్రభాతవార్త: రాష్ట్రంలో మద్యం మరణాలకు పూర్తి భాద్యత ముఖ్యమంత్రి జగన్‌దే అని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. మద్యపాననిషేదం చేస్తానని అధికారంలోకి వచ్చి అదే మద్యంలో లక్షకోట్ల కుంభకోణం చేసి వేలాదిమంది ప్రాణాలు తీసిన వ్యక్తి



దేశరాజకీయాలలో బహుశా జగన్‌రెడ్డి ఒక్కడే కావచ్చునని ప్రత్తిపాటి ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఎక్కడచూసినా ఏరులై పారుతున్న జగన్ బ్రాండ్ మద్యం సాక్షిగా ఆయనిచ్చిన మద్యనిషేదం హామీ ఏ గాలికి కొట్టుకొని పోయిందని సూటి ప్రశ్నను ప్రత్తిపాటి సంధించారు. పసుమర్రు గ్రామంలో ఆదివారం రాత్రి బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయ కర్త తోట రాజారమేష్‌తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి, పార్టీ నాయకులు, జనసేన నాయకులు ఇంటింటికి వెళ్లి టిడిపి, జనసేన ఉమ్మడి మేనిఫెస్టోను ప్రజలకు వివరించి కరపత్రాలు పంపిణీచేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో ప్రత్తిపాటి మాట్లాడుతూ జగన్‌రెడ్డిలాంటి మేకవన్నెపులిని నమ్మి రాష్ట్రం ఎన్నోవిధాలుగా నష్టపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఎన్నికలలో మేనిఫెస్టో నిండా అబద్దాలు, మోసపూరిత హామీలతో నింపేసిన జగన్ నిజస్వరూపానికి మద్యమే ప్రత్యక్ష ఉదాహరణ అని అన్నారు. ఎన్నికలకు ముందు ఊరువాడ తిరుగుతూ మద్యనిషేదంపై ఇచ్చిన హామీలేంటి, అధికారంలోకి వచ్చిన 5 సంవత్సరాలలో చేసిందేమిటో ప్రజలందరి ముందే ఉందని అన్నారు. జగన్ పచ్చిసరుకు దెబ్బకు లక్షలమంది ఆరోగ్యం పాడై ఆసుపత్రిలో చేరుతున్నారన్నారు. 30వేలమందికి పైగాఈ మద్యం త్రాగి ప్రాణాలు కోల్పోయారని ప్రత్తిపాటి తెలిపారు. అయినా వైకాపా నాయకులు బరితెగించి దీనినే ఆదాయ మార్గంగా మలుచుకున్నారని విమర్శించారు. ఈదుర్మార్గమైన పాలన, మద్యం మహమ్మారి పోవాలంటే జగన్‌రెడ్డిని సాగనంపాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. రానున్న ఎన్నికలలో ఓటు ఆయుధం ద్వారా ఈ మద్యం రాబందులందరికి బుద్ధి చెప్పాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'విపక్ష సభలకు వచ్చే జనం చప్పట్లే జగన్ సర్కార్‌కు చావు డప్పులు'

చిలకలూరిపేట,ఫిబ్రవరి26,ప్రభాతవార్త: రాష్ట్రంలో విపక్ష సభలకు తండోపతండాలుగా తరలివస్తున్న ప్రజలు, వారి చప్పట్లే జగన్ ప్రభుత్వానికి చావు డప్పులు అని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ఈ నెల 28వతేదీన తాడేపల్లిగూడెం నియోజకవర్గం పెంటపాడు మండలం ప్రత్తిపాడులో నిర్వహించే తెలుగుదేశం, జనసేన ఉమ్మడి బహిరంగసభ ఏర్పాట్లను టిడిపి, జనసేన నేతలతో కలసి ప్రత్తిపాటి పరిశీలించారు. సభాస్థలి వద్ద సభకు సంబందించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మీడియాతో మాట్లాడుతూ అధికార వైకాపా నిర్భంధాలు, వేదింపులు, బెదిరింపులు దాటి లక్షలాది మందిగా చంద్రబాబు, పవన్‌కళ్యాణ్, లోకేష్ సభలకు హాజరవుతూ ఉండటాన్ని జగన్ జీర్ణించుకోలేక పోతున్నారని ప్రత్తిపాటి చురకలు వేసారు.

## టిడిపి కార్యకర్త మృతికి సంతాపం



చిలకలూరిపేట,ఫిబ్రవరి26,ప్రభాతవార్త: పట్టణంలోని 23వ వార్డుకు చెందిన టిడిపి కార్యకర్త తుళ్లూరి శివ సోమవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు వారి నివాసానికి వెళ్లి శివ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ప్రత్తిపాటితో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నివాళులు అర్పించారు.

## టిడిపి కార్యకర్తకు 'ప్రత్తిపాటి' పరామర్శ

చిలకలూరిపేట,ఫిబ్రవరి26,ప్రభాతవార్త: పట్టణంలోని 33వ వార్డుకు చెందిన సంగుల శివనాగేశ్వరరావు ఇటీవల అనారోగ్యానికి గురిఅయ్యారు.విషయం తెలుసుకున్న మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు సోమవారం వారి నివాసానికి వెళ్లి శివను పరామర్శించి ధైర్యం చెప్పారు. ప్రత్తిపాటితో పాటు ఆ వార్డు నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని శివను పరామర్శించారు.

## యార్డు మాజీ ఛైర్మన్ శ్రీనివాస్‌ను ఉమ్మడి జనసేన-టిడిపిలోకి రావాలని కోరిన బాలాజీ



చిలకలూరిపేట,ఫిబ్రవరి26,ప్రభాతవార్త: చిలకలూరిపేట మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ బత్తినేని శ్రీనివాసరావును జనసేన సెంట్రల్ ఎలక్షన్‌కమిటి కో కన్వీనర్ పెంటేల బాలాజీ బత్తినేని నివాసంలో కలసి శాలువా కప్పి ఉమ్మడి జనసేన, టిడిపి పార్టీలోకి రావాలని ఆహ్వానించారు. అదేవిధంగా దేవిరెడ్డి లక్ష్మీనారాయణ, మరికొంతమంది వైసిపి నాయకులను కూడా కలిసి పార్టీలోకి రావాలని బాలాజీ ఆహ్వానించారు.

## రామాంజనేయులు మృతికి తెదేపా నేతల సంతాపం

చిలకలూరిపేట,ఫిబ్రవరి26,ప్రభాతవార్త: పట్టణంలోని 8వ వార్డుకు చెందిన ప్రత్తిపాటి రామాంజనేయులు సోమవారం ఉదయం ఆకస్మికంగా మరణించారు. విషయం తెలుసుకున్న టిడిపి నాయకులు వారి నివాసానికి వెళ్లి రామాంజనేయులు భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. నివాళులు అర్పించిన వారిలో వార్డు కౌన్సిలర్ కొత్తకుమారి, టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, కొత్త కోటేశ్వరరావు, షేక్ అజారుద్దిన్, గోపిదేశి గంగాధర్, మురకొండ మల్లిబాబు, సాయిబాబా, గోరంట్ల శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## చంద్రబాబు విజన్, పవన్‌కళ్యాణ్ పోరాటస్ఫూర్తి రాష్ట్రానికి శ్రీరామరక్ష : సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్ బాలాజీ

చిలకలూరిపేట,ఫిబ్రవరి26,ప్రభాతవార్త: రాష్ట్రం గత 5సంవత్సరాలుగా అన్నిరంగాలలో అధోగతిపాలైందని, నియంతృత్వ పాలనుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవలసిన భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందని జనసేన పార్టీ సెంట్రల్ ఆంద్రా కో కన్వీనర్ పెంటేల బాలాజీ అన్నారు. సోమవారం తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 28వ తేదీన తాడేపల్లి గూడెంలో టిడిపి, జనసేన పార్టీల ఆధ్వర్యంలో జరగనున్న భారీ



బహిరంగసభకు ప్రజాస్వామ్యవాదులంతా తరలిరావాలని ఆయన కోరారు. టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ పాల్గొని తాడేపల్లిగూడెం సభ రాష్ట్ర గతిని మారుస్తుందని బాలాజీ తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి చేస్తున్న అరాచకాలు, అక్రమాలనుంచి రాష్ట్రాన్ని విముక్తి చేసేందుకు ఒక్కటిగా ముందుకు సాగుతున్న చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌కు ప్రజలంతా అండగా నిలవాలని కోరారు. రాష్ట్ర నలుమూలలనుంచి తాడేపల్లి గూడెంలో జరగబోయే సభకు టిడిపి, జనసేన పార్టీ శ్రేణులు తరలిరావాలని ఆయన కోరారు.

## రామాంజనేయులుకు వైకాపా నేతల నివాళి

చిలకలూరిపేట,ఫిబ్రవరి26,ప్రభాతవార్త: పట్టణంలోని 8వ వార్డుకు చెందిన పి రామాంజనేయులు సోమవారం ఆకస్మికంగా మృతిచెందారు. విషయం తెలుసుకున్న వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు ఆయన మృతిపట్ల సంతాపాన్ని వెలిబుచ్చారు. కాగా వైసిపి నాయకులు మల్లెల కోటేశ్వరరావు, తాళ్ల అంజిరెడ్డి, జక్కిరెడ్డి రవింద్ర,



వై లక్ష్మారెడ్డి, రావికింద సాంబశివరావు, ప్రత్తిపాటి నాగరాజు, గణేష్, శరత్, హనుమంతురావు, అక్బర్, రమణయ్య, గోవిందు,చంటి తదితరులు వెళ్లి రామాంజనేయులు భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు.

## షేక్ ఘన్‌సైదా మృతికి ఘననివాళి

చిలకలూరిపేట,ఫిబ్రవరి26,ప్రభాతవార్త: పట్టణంలోని 33వ వార్డుకు చెందిన వైసిపి కార్యకర్త షేక్ ఘన్‌సైదా సోమవారం అనారోగ్యకారణంగా మృతిచెందారు. విషయం తెలుసుకున్న వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు ఘన్‌సైదా మృతిపట్ల సంతాపాన్ని వెలిబుచ్చారు. కాగా వైసిపి నాయకుడు మల్లెల కోటేశ్వరరావు రాజేష్‌నాయుడు ఆదేశాలమేరకు ఘన్‌సైదా భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులకు రూ10వేలు ఆర్ధిక సహాయాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఇన్‌చార్జి వై సుజాత, శ్రీనివాసరావు, జిలాని, రమేష్, వెంకటేశ్వర్లు, మస్తాన్‌వలి, రమణయ్య, గోవిందు, చంటిలు పాల్గొని నివాళులు అర్పించారు.

## ఘనంగా శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ

యడ్లపాడు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త : మండల పరిధిలోని బోయపాలెం గ్రామంలో సోమవారం నిర వ్వహించిన శ్రీ కళ్యాణ వెంకటేశ్వరసా వ్వమి విగ్రహ ప్రతిష్టా మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. విష్వక్సేన పూజ, పుణ్యాహవాచన, అగ్నిధ్యానం, ఉక్త



హోమం, రత్నన్యాస, ధాతున్యాస, బీజన్యాస, యంత్రస్థాపన, సుమముహూర్తే శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి వారి బింబ స్థాపన పూర్ణాహుతి కళాశాహన మరియు స్వామి వారికి సర్వదర్శనములు నిర్వహించారు. ఉదయం 10.10గంటలకు స్వామివారి విగ్రహ ప్రతిష్టా మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ ప్రతిష్టా మహోత్సవాలలో ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, విశ్వతేజ స్పిన్నింగ్ మిల్ ఎండీ శేఖర్, వడ్డేపల్లి శివశంకర్ తదితరులు పాల్గొన్నారు. వంకాయలపాడు గ్రామ సర్పంచ్ వడ్డేపల్లి నరసింహారావు పర్యవేక్షణలో కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భారీ అన్న ప్రసాద వితరణ గావించారు. భక్తులు, గ్రామస్థులు, భారీగా పాల్గొన్నారు.



సోమవారం రాత్రి పిడుగురాళ్లలో నూతనంగా ఏర్పాటు చేసిన విగ్రహాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి , అనిల్‌కుమార్ యాదవ్ తదితరులు (పిడుగురాళ్ల-ప్రభాతవార్త )

## నారా లోకేష్ ఆర్థిక సాయంతో స్వర్ణకారులకు 5విడత వృత్తి పరికరాలు పంపిణీ

మంగళగిరి, ఫిబ్రవరి 26,ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆర్థిక సహకారంతో లక్ష్మీనరసింహ గోల్డ్ స్మిత్ వెల్ఫేర్ సొసైటీ తరుపున మంగళగిరి షరాఫ్ బజార్‌లోని స ్వర్ణకారుల స్వయం ఉపాధికి సోమవారం వృత్తిపరమైన పరికరాలను అందజేశారు.21మంది స్వర్ణకారులకు రూ.3లక్షల విలువైన వృత్తి పరికరాలను సొసైటీ అధ్యక్షుడు గుంటి నాగరాజు ఆధ్వర్యంలో స్థానిక టిడిపి నాయకుల ద్వారా వృత్తిదారులకు అందజేశారు.బొమ్మన



రవికుమార్,అనుమూల కోటేశ్వరరావు,చింతక్రింది హరిబాబు,రాసబత్తుల శివసత్యనారాయణ,గుంటి సాంబశివరావు,బిట్ర సత్యనారాయణ,కొనతల అంకమ్మరావు,పెనుమర్తి దుర్గారావు,తాటిపాముల తేజలకు గోల్డ్ మెల్టింగ్ మెషిన్లు అందజేశారు.పందిరి వెంకట నారాయణ,పెంటపాటి రవి,వెంకట నారాయణ,దామర్ల చిరంజీవి,కాగితాల నాని,గోలి లవ్‌కుమార్,గోపి,పంచుమర్తి రవి,గొర్రె విజయ్,బి.లోవరాజు,జొన్నాదుల హరిలకు ధర మ్రకాటాలు,జక్కం అనిల్‌కుమార్‌కు హ్యాండ్ కటింగ్ మెషిన్ అందజేశారు.వృత్తిపరికరాలు కావాలని సొసైటీ ద్వారా నారా లోకేష్‌కు అర్జీ పెట్టుకోగా వెంటనే స్పందించి పనిముట్లు అందజేసినందుకు లబ్దిదారులు లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి మాట్లాడుతూ స్వర్ణకారుల ఇబ్బందులను తెలుసుకున్న లోకేష్ వారి సమస్యలను పరిష్కరించి,ఆర్థికంగా బలోపేతం చేయాలన్న లక్ష్యంతో లక్ష్మీనరసింహ గోల్డ్ స్మిత్ వెల్ఫేర్ సొసైటీని స్థాపించి వృత్తిపరమైన పరికరాలను అందజేస్తున్నారని చెప్పారు.సొసైటీ ద్వారా ప్రతి స్వర్ణకారునికి వృత్తి పరికరాలను అందిస్తామన్నారు.నారా లోకేష్ సహకారంతో మరణించిన స్వర్ణకారుల పిల్లల పేరు మీద రూ.50వేలు డిపాజిట్ చేయడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గోవాడ దుర్గారావు,విజమూరి ఆశాబాల,మంగళగిరి నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మీ,బిట్రా దుర్గారావు,చిరంజీవి,చెలూ ్లరు వీరవెంకట సత్యనారాయణ,దామర్ల మోహన్,గుండా గణపతి,ఉజ్జూరు నాగేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## హీరా ఇస్లామిక్ స్కూల్‌కు ఎమ్మెల్యే ఆర్కే రూ.2లక్షల ఆర్థికసాయం

మంగళగిరి, ఫిబ్రవరి 26,ప్రభాతవార్త : మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని హీరా చారిటబుల్ ట్రస్ట్ నడుపుతున్న హీరా ఇస్లామిక్ స్కూల్లో డ్రింకింగ్ వాటర్,డిజిటల్ క్లాస్‌రూమ్ వంటి



మౌలిక సదుపాయాల కోసం ఎమ్మెల్యే ఆర్కే తనసొంత నిధులను రెండు లక్షల రూపాయలు సోమవారం మధ్యాహ్నం స్కూల్ ప్రిన్సిపాల్ కు మంగళగిరి పట్టణ వైఎస్సార్‌సీపీ నాయకులు మునగాల మల్లేశ్వరరావు,ఎండి ఇక్బాల్ చేతుల మీదుగా అందజేశారు.స్కూల్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గతంలో అనేక సందర్భాల్లో ఎమ్మెల్యే ఆర్కే తమ సూ ్కల్‌ను సందర్శిం చారని,తమ స్కూల్లో కొన్ని సమస్యలను ఆయనకు తెలియజేయడం జరిగిందన్నారు.పిల్లల చదువులకు ఉపయోగపడే విధంగా డిజిటల్ క్లాస్‌రూమ్,డ్రింకింగ్ వాటర్,మరికొన్ని మౌలిక సదుపాయాలను కల్పించడానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే ఆర్కేకి స్కూల్ సిబ్బంది,విద్యార్థిని,విద్యార్థులు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

## ‘స్పందన’కు 5 అర్జీలు



రేపల్లె, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యలు పరిష్కారం కోసం అన్నిశాఖల అధికారులతో స్పందన కార్యక్రమం ప్రతి సోమవారం ఏర్పాటు చేసిందని ఆర్డీవో, అడ్మినిస్ట్రేటివ్ అధికారి మేకా శ్రీనివాసరావు అన్నారు. సోమవారం జరిగిన ఆర్డీవో కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమానికి ఐదు అర్జీలు వచ్చాయన్నారు. నగరం మండలం అల్లపర్రు గ్రామానికి సంబంధించి భూ సర్వే సర్టిఫికెట్ ఇప్పించాల్సిందిగా ఒక అర్జీ, రేపల్లె మండలం బేతపూడి గ్రామానికి సంబంధించి 2022 సంవత్సరంలో వచ్చిన మండూస్ తుఫాన్ వలన కలిగిన పంట నష్టం ఇప్పించాలని రెండు అర్జీలు, రేపల్లె పురపాలక సంఘానికి సంబంధించి ఇంటి సర్వే సర్టిఫికెట్ ఇప్పించాలని ఒకరు, రేపల్లె మండలం ఉప్పూడి గ్రామంలో తన భూమి సమస్యలను రెవెన్యూ కోర్టు ద్వారా పరిష్కరించాలని ఒక అర్జీ అందాయన్నారు. పట్టణ ఆదర్శ వేదిక రేపల్లెలో సర్దార్ కాటన్‌దొర విగ్రహం ఏర్పాటుకు అనుమతించాల్సిందిగా ధరఖాస్తు చేశారు. డివిజనల్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ‘ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలలు సింహగర్జన చేయాలి’

రేపల్లె, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త : రాజ్యాంగ వ్యతిరేకమైనటువంటి ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణను వ్యతిరేకిస్తూ వర్గీకరణ పేరిట మాల, మాదిగలను విభజించి పాలించాలని చూస్తున్నటువంటి రాజకీయ పార్టీలు మనువాద కుట్రలను ప్రతిఘటిస్తూ మార్చి 3న సాయంత్రం 4 గంటలకు జిల్లా కేం ద్రమైన బాపట్ల క్రిస్టియన్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్నటువంటి సభకు మాలలంతా కలసి రావాలని మాలల ప్రచార కార్యదర్శి చల్లపల్లి కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పట్టణంలోని 5వ వార్డు, ఇసుకపల్లి, మిషన్



కాంపౌండ్ ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2004లో సుప్రీం కోర్టు ఎస్సీ రిజర్వేషన్లను వర్గీకరణ చేయకూడదని తీర్పు ఇచ్చిన నాటి నుండి ప్రతి ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు వర్గీకరణ అంశాన్ని లేవనెత్తి కులాల మధ్య చిచ్చు రేపుతున్నారని ఆయన అన్నారు. చింతబత్తిన శౌరిబాబు, కర్రా బాబూరావు, యస్.వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## ‘కన్నా’ సమక్షంలో పలు కుటుంబాలు తెదేపాలో చేరిక

సత్తెనపల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : పట్టణంలోని రఘురామనగర్‌లో గల ప్రజావేదిక నందు మాజీమంత్రి, నియోజకవర్గ టిడిపి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ సమక్షంలో షేక్.దూద్, షేక్.మొహమ్మద్ గౌస్ల ఆధ్వర్యంలో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నుండి 100 మంది



యువత తెలుగుదేశంపార్టీలో చేరారు. పార్టీలో చేరినవారికి కన్నా లక్ష్మీనారాయణ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ యువతకి తెలుగుదేశం, జనసేన కూటమి ప్రభుత్వం రాగానే రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎల్లినేడి రామస్వామి, రాంబో బుడే, పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ‘నవ్యాంధ్ర రాష్ట్రం బాగుండాలి ...రాష్ట్ర భవిష్యత్తు మారాలి’ ఆవిష్కరణ

సత్తెనపల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : నవ్యాంధ్ర రాష్ట్రం బాగుండాలి ...రాష్ట్ర భవిష్యత్తు మారాలి అనే పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని సోమవారం పట్టణంలోని రఘురామనగర్‌లో గల ప్రజావేదిక నందు



నిర్వహించారు. నియోజకవర్గ టిడిపి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో మండల శారదా దేవి రచించినటువంటి పుస్తకాన్ని ముఖ్యఅతిథిగా హాజరైన తెలుగుదేశంపార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద్‌బాబుతో కలిసి కన్నా లక్ష్మీనారాయణ ఆవిష్కరించారు. కార్యక్రమంలో కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మన్నవ శారదాదేవి ఏపి హెచ్ జగన్ అనే పుస్తకం రాశారని, మొదటి పుస్తకం సత్తెనపల్లిలో రిలీజ్ చేయడం సంతోషకరమన్నారు. రెండవ పుస్తకం నవ్యాంధ్ర రాష్ట్రం బాబు రావాలి ...బాగు చేయాలి...రాష్ట్ర భవిష్యత్తు మారాలి అనే పుస్తకం రిలీజ్ చేయడం జరుగుతుందన్నారు. పుస్తకావిష్కరణకు వచ్చినటువంటి మాజీమంత్రి, తెలుగుదేశం సభ్యులను, సత్తెనపల్లి మాజీ ఎమ్మెల్యే వై.వి.ఆంజనేయులు, పెద్దలందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎల్లినేడి రామస్వామి, టిడిపి నాయకులు చౌట శ్రీనివాసరావు, అళ్ళ అమరేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో డొంకరోడ్లన్నీ అభివృద్ధి చేస్తా: ఎంపీ అయోధ్య రామిరెడ్డి

కొల్లిపర,పిబ్రవరి 26 ప్రభాతవార్త: తెనాలి నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో డొంకరోడ్లు అన్నింటినీ అభివృద్ధి చేస్తానని..వాటికి కావలసిన నిధులు తాను ఇస్తానని ఎంపీ అయోధ్య రామిరెడ్డి స్పష్టం చేసారు.సోమవారం మండల కేంద్రం కొల్లిపరలో ఎమ్మెల్యే శివకుమార్,జెడ్‌పిచైర్మన్ కత్తెర క్రిస్టినా కలసి సచివాలయం,వెల్‌నెస్ సెంటర్‌ను ప్రారంభించారు.ఎంపీడీఓ విష్ణుప్రసాద్ అద్యక్షతన జరిగిన సమావేశంలో అయోధ్య రామిరెడ్డి మాట్లాడుతూ అధికారులు..ప్రజా ప్రతినిధులు బాధ్యతగా తీసుకుని ప్రతి డొంకరోడ్డును రెండు నెలల్లో పూర్తి చేయాలన్నారు.రాష్ట్రంలో సచివాలయం,వలంటీర్లు వంటి వ్యవస్థలను తీసుకువచ్చి పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించి దేశంలోని గొప్ప ముఖ్యమంత్రిగా పేరుతెచ్చుకున్న ఇలాంటి ముఖ్యమంత్రిని ప్రజలు మరలా సీఎంగా ఎన్నుకోవటానికి సిద్దంగా ఉన్నారన్నారు.జెడ్‌పిచైర్మన్ కత్తెర క్రిస్టినా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పేద ప్రజల సం క్షేమం..అభివృద్ధే ధ్యేయంగా పెట్టుకుని పరిపాలన చేస్తున్నట్లు చెప్పారు.సచివాలయం వ్యవస్థ తీసుకువచ్చి పేద ప్రజలకు అండగా నిలిచినట్లు చెప్పారు.రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి



ని,తెనాలి నియోజకవర్గంలో శివకుమార్‌ను అత ్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.ఎమ్మెల్యే శివకుమార్ మాట్లాడుతూ బాపూజీ కలలుకన్న గ్రామ స్వరాజ్యం తీసుకొచ్చిన ఘనత మన ముఖ్యమంత్రికి దక్కిందన్నారు.నియోజకవర్గంలో కోట్లాధి రూపాయలతో సచివాలయాలను,వెల్‌నెస్ సెంటర్లు,రైతు భరోసా కేంద్రాలను నిర్మాణాలు చేసినట్లు చెప్పారు.రెండు నెలల్లో ఎన్నికలు రాబోతున్నాయని ప్రతి ఒక్కరూ వైసీపీ కి వెన్నుదన్నుగా నిలవాలన్నారు.అనంతరం 20 లక్షలతో అభివృద్ధి చేసిన హిందూ స్మశానవాటికను ఎమ్మెల్యే శివకుమార్,ఎంపీ అయోధ్య రామిరెడ్డి,ఎంపీపీ పద్మావతిలు ప్రారంభించారు.కార్యక్రమంలో సర్పంచ్ పిల్లి రాధిక గంగాధర్,ఉప సర్పంచ్ అవుతు కృష్ణారెడ్డి,మాజీ ఎమ్మెల్యే మర్రెడ్డి శివరామకృష్ణారెడ్డి,వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జొన్నల శివారెడ్డి,సొసైటీ అద్యక్షుడు ఆరిమండ కృష్ణారెడ్డి,వైసీపీ మండల కన్వీనర్ అవుతు పోతిరెడ్డి,ఎంపీటీసీ సభ్యులు చిలుమూరు ఝాన్సి,కేశన శ్రీలత,నాయకులు బొమ్మారెడ్డి ప్రభాకరరెడ్డి,కళ్ళం వీరారెడ్డి,గుడ్‌విల్‌కృష్ణారెడ్డి,నెర్ల కుటుంబరెడ్డి,అన్నవరపు రమేష్,వివిధ గ్రామాల సర్పంచ్‌లు,ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కేసులో రాజీ పడనందుకు వ్యక్తి హత్య

కొల్లిపర,పిబ్రవరి 26 ప్రభాతవార్త: పాత కేసు విషయంలో రాజీ పడనందుకు ఒక వ్యక్తిని హత్య చేసిన సంఘటన మండల పరిధిలోని దావులూరు అడ్డరోడ్డు దగ్గరలో జరిగింది.పోలీసుల కధనం ప్రకారం మండల పరిధిలోని తూములూరు గ్రామానికి చెందిన నాలాది సాంబశివరావు(35)కు అదే గ్రామానికి చెందిన సమ్మెట ఆంజనేయులు కుటుంబసభ్యుల మధ్య పాత కేసులు ఉండటంతో పాటు



కోర్టులో విచారణ జరుగుతుంది.ఈ కేసు విషయంలో సాంబశివరావు రాజీకి రావటంలేదని మనస్సులో పెట్టుకుని హత్య చేస్తే ఒక పనైపోతుందని బావించి సోమవారం తెల్లవారుజామున సమ్మెట ఆంజనేయులు అతని భార్య భూలక్ష్మి,మరోక వ్యక్తి చాగంటి శేఖర్‌రెడ్డి కలసి హత్య చేసినట్లు ఎస్ఐ రవీంద్రరెడ్డి తెలిపారు.సాంబశివరావు కుటుంబ సభ్యులు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.ఈ విషయం తెలుసుకున్న డీఎస్పీ రమేష్,సిఐ వెంకటేశ్వర్లు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.ఇదిలా ఉంటే సాంబశివరావు ను హత్య చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని దావులూరు అడ్డరోడ్డు సెంటర్‌లో దళిత సంఘాల నాయకులు బడ్డీకొట్టును తగల బెట్టి ఆందోళన చేసారు.డీఎస్పీ రమేష్ నిందితులను తొందరలోనే అరెస్టు చేస్తామని చెప్పటంతో దళిత సంఘాల నాయకులు ఆందోళన విరించారు.

## గోవాడలో మహాశివరాత్రి ఏర్పాట్లు పరిశీలించిన డిఎస్‌పి మురళీకృష్ణ

అమృతలూరు, ఫిబ్రవరి 26, ప్రభాత వార్త: మార్చి 8వ తేది మహాశివరాత్రి సందర్భంగా గోవాడ శ్రీ బాలకోటేశ్వరస్వామి దేవస్థానం నిర్వహించే తిరునాళ్ళ ఉత్సవాల ఏర్పాట్లను రేపల్లె డిఎస్‌పి మురళీకృష్ణ సోమవారం పరిశీలించారు. మహాశివరాత్రికి వివిధ ప్రాంతాల నుండి గోవాడ శ్రీబాలకోటేశ్వరస్వామి దర్శనార్థం లక్షల సంఖ్యలో వచ్చే భక్తులతో, వేల సంఖ్యలో టూ వీలర్స్,



పోర్‌వీలర్స్, ట్రాక్టర్‌ల మీద వచ్చే భక్తులతో గోవాడ కిక్కిరిసిపోతుంది. ప్రతి సంవత్సరం శివరాత్రికి ట్రాఫిక్‌ను నియంత్రణ చేయడం పోలీస్ సిబ్బందికి ఒక సవాల్‌గా మారింది. దీనిని దృష్టిలో పెట్టుకొని డిఎస్‌పి ఈ సంవత్సరం ట్రాఫిక్ సమస్య లేకుండా చర్యలు తీసుకొనేందుకు ప్రణాళిక రూపొందించుకుంటున్నారు. దీనిపై ఆలయ ఇఓ ఈమని అశోక్‌రెడ్డి, ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఆలపాటి రమాదేవితో చర్చించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఏర్పాట్లు పరిశీలనలో చుండూరు, వేమూరు, రేపల్లె సిఐలు, శ్రీనివాసరావు, పసుపులేటి రామకృష్ణ, మల్లిఖార్జునరావు, అమృతలూరు ఎస్ఐ నవీన్‌కుమార్ ఉన్నారు. కార్యక్రమంలో ఆలపాటి సాంబశివరావు, ఆలయ ట్రస్టు మాజీ చైర్మన్‌లు మండవ శ్రీరామమూర్తి, లక్ష్మయ్యచౌదరి, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నుండి వైసిపిలోకి 30 కుటుంబాలు చేరిక

అమృతలూరు, ఫిబ్రవరి 26, ప్రభాత వార్త: వైయస్ఆర్‌సిపి, రాష్ట్ర సిఎం వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను చూసి టిడిపి కార్యకర్తలు వైయస్ఆర్‌సిపిలో చేరడం జరుగుతుందని వేమూరు నియోజకవర్గం వైయస్ఆర్‌సిపి సమన్వయకర్త వరికూటి అశోక్‌బాబు తెలిపారు. మండల పరిధిలోని బోడపాడు, ప్యాపర్రు గ్రామాలకు చెందిన 30 కుటుంబాల టిడిపి కార్యకర్తలు సోమవారం అశోక్‌బాబు సమక్షంలో వైయస్ఆర్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి



అశోక్‌బాబు కండువా కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా అశోక్‌బాబు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైయస్ఆర్‌సిపి విజయం సాధిస్తుందని, అందుకు కార్యకర్తల కృషి ఎంతో అవసరమని తెలిపారు. వైసిపి ప్రభుత్వం మరిన్ని సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తుందని తెలిపారు. అనంతరం ప్యాపర్రు గ్రామంలో వైయస్ఆర్‌సిపి నాయకులు, కార్యక్రమంలో సర్పంచ్ జి.హేమచంద్రశ్రీనివాస్(వాసు) వైస్‌ఎంపిపి కె.శ్రీనివాసరావు,మాజీ సర్పంచ్ గేరా ప్రతాప్, వైయస్ఆర్‌సిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను కన్నా నాగరాజు పరామర్శ

సత్తెనపల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : పట్టణంలోని 19వ వార్డుకు చెందిన తెలుగుదేశంపార్టీ కార్యకర్త పసుపులేటి మాణిక్యరావు కనుమూశారు. ఆయన మృతి సమాచారం తెలుసుకున్న టిడిపి నియోజకవర్గ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ తనయుడు, మాజీ మేయర్, నియోజకవర్గ యువ



నాయకులు కన్నా నాగరాజు వారి స్వగృహానికి వెళ్ళి మాణిక్యరావు భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాణిక్యరావు మృతిపట్ల సంతాపాన్ని, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అలాగే మండ లంలోని అబ్బూరు గ్రామంలో తెలుగుదేశంపార్టీ మాజీ ఎంపిటిసి పాతూరి వెంకాయమ్మ మృతిచెందారు. వారి స్వగృహానికి వెళ్ళి ఆమె భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజుపాలెం మండలంలోని మొక్కపాడు గ్రామంలో తెలుగుదేశంపార్కేట కార్యకర్త విప్పర్ల నానయ్య మరణించారు. ఆయన భౌతికకాయాన్ని కన్నా నాగరాజు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మృతులకు సంతాపాన్ని, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కన్నా నాగరాజు వెంకట పలువురు టిడిపి నాయకులు, ఆయా గ్రామాల పెద్దలు ఉన్నారు.

# అర్ధరాత్రి వేళ...తీవ్ర ఉద్రిక్తత

పొన్నూరు, ఫిబ్రవరి 26,ప్రభాతవార్త: రెండు గ్రూపుల మధ్య జరిగిన ఆదిపత్య పోరులో పోలీస్ స్టేషన్ రాళ్ళదాడికి గురై అర్బన్, రూరల్ పోలీస్ స్టేషన్ ప్రాంతాలలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అసలు ఆ ప్రాంతంలో ఏం జరుగుతోందో కూడా తెలియని పరిస్థితి. ఇరు వర్గాల రాళ్ళదాడిలో కొంత మంది పోలీసులకు, కొంతమంది మీడియా మిత్రులకు కూడా స్వల్ప గాయమైనట్లు తెలుస్తుంది. నాజర్, మాము వర్గాలకు సంబంధించిన మద్దతు దారులు పెద్ద ఎత్తున దాడులు ప్రతిదాడులకు పాల్పడ్డారు. పోలీస్ స్టేషన్ ప్రాంతంలో అర్ధరాత్రి వేళ భయానక పరిస్థితులు ఏర్పాడ్డాయి. రాళ్ళు,

**-రాళ్ళు, సీసాలతో ఇరువర్గాల దాడులు**

**-పట్టణంలో పలు ప్రాంతాల్లో పోలీస్ పికెటింగ్: -తెనాలి డిఎస్పీ రమేష్**





కూల్ డ్రింక్ బాటిళ్ళతో దాడి చేసుకోవడంతో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కూడా ఈ దాడికి గురై ఈ ప్రాంతంలో విద్యుత్ సరఫరా కూడా నిలిచిపోయింది. ఈ ప్రాంతంలో ఉన్న ప్రజలు చాలా అవస్థలకు గురయ్యారు. తెనాలి డిఎస్పీ రమేష్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఆదివారం రాత్రి మండల పరిధిలోని వడ్డిముక్కల గ్రామంలో మురుగునీరు పారుదల విషయంలో గ్రామానికి చెందిన చింతగుంట నాగభూషణం అనే వ్యక్తికి నాగుల్ మీరా అనే వ్యక్తి మధ్య చిన్నపాటి వాగ్వివాదం జరిగింది. రూరల్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. చిన్న సమస్య కావడంతో పెద్దల సమక్షంలో రాజీ చేసుకొన్నారు. స్టేషన్ నుంచి గ్రామంలోకి వెళ్ళిన నాగభూషణం ముస్లీం బజారులోకి వెళ్ళి ముస్లీం స్త్రీలను అసభ్యంగా నోటికి వచ్చినట్లు తిట్టడంతో గ్రామానికి చెందిన పలువురు ముస్లీంలు స్టేషన్‌కు ఫోన్ చేశారు. తక్షణమే ఎస్సై బండ్ల భార్గవ్ సంఘటనా స్థలానికి వెళ్ళి గ్రామంలో శాంతిభద్రల దృష్ట్యా పోలీస్ పికెటింగ్ కూడా ఏర్పాటు చేయడం చేశారు. ఆ తర్వాత నాగుల్‌మీరా ఫిర్యాదు చేసేందుకు రూరల్ స్టేషన్‌కు వచ్చారు. ఆ సందర్భంలో పట్టణానికి చెందిన ఇరువురు నాయకులు నాజర్, మాము కూడా వీరికి మద్దతుగా వచ్చారు. నాగుల్ మీరా నుంచి ఫిర్యాదు తీసుకున్నాం. విచారించి చట్టపరంగా న్యాయం చేస్తామని చెప్పాం. ఈ నేపథ్యంలో షేక్ నాజర్ ముస్లీంలపై దౌర్జన్యం చేయడం ఏమిటని ప్రశ్నించారు. తప్పనిసరిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి నిందితులను అరెస్టు చేస్తామని చెప్పాం. గతంలో నాజర్, మాములకు పాత గొడవలు ఉండడంతో ఇరువురి మధ్య మాట మాట పెరగడంతో నాజర్ మామును కొట్టడంతో వివాదం పెద్దదైంది. రెండు గ్రూపులకు సంబంధించిన వ్యక్తులు ఒకిరిపై ఒకరు రాళ్ళు రువ్వుకోవడం, చేతికి చిక్కిన వస్తువులతో పర్సరం దాడులు చేసుకొన్నారు. ఇరు వర్గాలపై కేసులు నమోదు చేశాం. అర్బన్ సిఐ యాదల కోటేశ్వరరావు ఈ కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు ఆదేశించాం. ఇందులో పోలీసుల వైఫల్యం ఏమీ లేదు. ఇరు వర్గాల మధ్య గొడవ జరిగిన వెంటనే తెనాలి సబ్ డివిజన్ పరిధిలోని సిబ్బందిని ఇక్కడికి రప్పించి శాంతిభద్రతలను పరిరక్షించాం. పట్టణంలో అవసరమైన ప్రాంతాల్లో పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇరు వర్గాలు శాంతియుతంగా ఉండాలని కోరుతున్నారు. శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించమన్నారు. చట్టం తన పని తాను చేసుపోతుందన్నారు. ఇందులో ఎవరికీ ఎలాంటి మినహాయింపులు ఉండవని హెచ్చరించారు. పోలీస్ స్టేషన్ వద్దే ఈ విధంగా ఇరువురికి సంబంధించిన మద్దతుదారులు ప్రవర్తించిన తీరు ఆక్షేపణీయంగా ఉందన్నారు.

## డివైడర్ నిర్మాణానికి విరమించుకోవాలి

పొన్నూరు, ఫిబ్రవరి 26,ప్రభాతవార్త: రోడ్ల విస్తరణ చేసిన నేపథ్యంలో అధికారులు జీబిసి రోడ్డుపై పొన్నూరు పట్టణంలో డివైడర్ ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టారని, ఆ డివైడర్ ఏర్పాటును నిలుపుదల చేయాలని కోరుతూ బిజెపి నాయకులు స్పందనలో జిల్లా జాయింట్ కలెక్టర్ గనియ రాజకుమారికి వినతిపత్రం అందజేశారు. పట్టణంలో వేంచేసియున్న శ్రీ కాశీ విశ్వేశ్వర



స్వామి, సాక్షి శ్రీ భావనారాయణస్వామివారి వార్షిక బ్రహోత్సవాల సందర్భంగా దేవాలయం నుంచి జిబిసి రోడ్డు మీదుగా కసుకర్రు రోడ్డులోకి స్వామివారి రథోత్సవం జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో సెంట్రల్ డివైడర్ ఏర్పాటు చేయడం వల్ల రథోత్సవ సమయంలో వచ్చిన భక్తుల తాకిడికి ప్రమాదాలు జరిగి ప్రాణహాని కూడా జరిగే అవకాశం ఉందని అర్జీలో పేర్కొన్నారు. డివైర్ ఏర్పాటు విషయాన్ని విరమించుకోవాలని కోరారు. అర్జీ అందజేసినవారిలో బిజెపి జిల్లా అధ్యక్షుడు వనమా నరేంద్ర, ఉపాధ్యక్షుడు కలపాల శ్రీనివాసరావు, చేకూరి తిరుపతిరావు, కుమార్‌గౌడ్, దానబోయిన శివయ్య, రామిశెట్టి గోపి, వరికూటి సుధాకర్, వడ్రాణం ఉదయ్‌చంద్రరావు, గుడివాడ పవన్ తదితరులున్నారు.

## సుపరిపాలనతోనే పార్టీలోకి వలసలు: ఎమ్మెల్యే ‘కిలారి’

పొన్నూరు, ఫిబ్రవరి 26,ప్రభాతవార్త: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సుపరిపాలనతోనే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి వలసలు వస్తున్నాయన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో పెద్ద ఎత్తున వివిధ పార్టీల నుంచి పెద్ద ఎత్తున తమ



పార్టీలో చేరుతున్నట్లు రోశయ్య చెప్పారు. చేబ్రోలు మండల పరిధిలోని శేకూరు గ్రామానికి చెందిన 67కుటుంబాల వారు పార్టీలో చేరినట్లు చెప్పారు. జగన్ మోహనరెడ్డి సంక్షేమం, అభివృద్ధి నచ్చి ఎంతో మంది పార్టీలో చేరుతున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య పార్టీ కండువాలను ప్రతి ఒక్కరికి కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కుర్రా పాములు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ వేంకటేశ్వరునికి ధూళిపాళ్ళ నరేంద్ర ప్రత్యేక పూజలు

పొన్నూరు, ఫిబ్రవరి 26,ప్రభాతవార్త: చేబ్రోలు మండల పరిధి వడ్లమూడి క్వారీ శివాలయం వద్ద వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వరస్వామివారి దేవాలయం ప్రథమ వార్షికోత్సవ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. రానున్న ఎన్నికల్లో అవినీతి, అసమర్థ ప్రభుత్వం గద్దె దిగాలని సుపరిపాలన అందించే టిడిపి అధికారంలోకి రావాలని భగవంతున్ని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మైలా వెంకటరామరాజు, అనంత లక్ష్మీనారాయణ, వుయ్యూరు నాగరాజు, వాసిరెడ్డి శివలింగ



ప్రసాద్, బత్తుల రంగారావు, తిప్పినేని రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు: అర్బన్ సిఐ భాస్కర్

పొన్నూరు, ఫిబ్రవరి 26,ప్రభాతవార్త: అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకొంటామని అర్బన్ సిఐ పొన్నూరు భాస్కర్ హెచ్చరించారు. పేకాట, కోడిపందాలు, కోతముక్కాట, మట్కా తదితర జూదాలను ప్రభుత్వం నిషేధించిందన్నారు. వీటిని ఎవరు ఆడినా చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీసులకు వచ్చిన అందిన



సమాచారం మేరకు రైల్వే స్టేషన్ రోడ్డులో కోత ముక్క ఆడుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు ఆ ప్రదేశానికి వెళ్ళి దాడి చేశారు.11మంది వ్యక్తులను పట్టుకొని, వారి వద్ద నుంచి రూ.8260మాత్రమే స్వాధీనం చేసుకొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పవన్ 'ఓజీ'పై బ్యూటీ కామెంట్



పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్ క్రేజీ ప్రాజెక్టుల్లో 'ఓజీ' ఒకటి. ప్రముఖ దర్శకుడు సుజీత్ తెరకెక్కిస్తున్నారు. ఈసినిమాలో క్యూట్ బ్యూటీ ప్రియాంక అరుల్ మోహన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈసినిమా గురించి అమ్మడు ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. 'చాలా మంది ఓజీ గురించి ఎదురుచూస్తున్నా రు. వారు అంతా కూడ ఆశిస్తున్నట్టు 'ఓజీ' అద్భుతంగా వస్తుంది..' అంటూ చెప్పుకొచ్చింది.. కచ్చితంగా స్క్రీన్‌పై చూస్తున్న సమయంలో అద్భుతమైన ఫీల్ పొందుతారని తెలిపింది.. ఈమాటలు పవర్‌స్టార్ అభిమానులకు మంచి కిక్ ఇచ్చాయి.అంతేకాదు పవర్‌స్టార్ గురించి మాట్లాడుతూ, పవన్ గొప్ప వ్యక్తి.. ఆయన గ్రేట్ లీడర్, లెజెండ్ అంటూ పేర్కొంది. ఇదిలా ఉండగా, ప్రస్తుతం పవన్ రాజకీయాల్లో బిజీగా ఎన్నికల హడావుడిలో ఉన్నారనే సంగతి తెలిసిందే. అది పూర్తవ్వగానే మొదటి 'ఓజీ' కంప్లీట్ చేసి, ఇదే ఏడాదిలో విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

# మన సైనికులకు సెల్యూట్ చేయాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది



మెగాప్రిన్స్ వరుణ్‌తేజ్ తాజా చిత్రం 'ఆపరేషన్ వాలెంటైన్'.. శక్తిప్రతాం సింగ్ హడా దర్శకత్వం వహించారు. ఈ చిత్రాన్ని సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, సందీప్ ముద్దా రినైసన్స్ పిక్చర్స్ నిర్మించారు. గాడ్‌బ్లెస్ ఎంటర్‌టైన్మెంట్ (కవీల్ ఖాన్), నందకుమార్ అబ్బినేని సహ నిర్మాతలు.. టీజర్, ట్రైలర్ ప్రమోషన్ కంటెంట్‌కు మంచిస్పందన వచ్చింది . ఈ చిత్రంమార్చి1న తెలుగు, హిందీ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. .ఈ

## మెగాస్టార్ చిరంజీవి

నేపథ్యంలో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. పద్మభూషణ్ అవార్డు గ్రహీత, మెగాస్టార్ చిరంజీవి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మెగాస్టార్ మాట్లాడుతూ, అభిమానులందరికీ శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని అన్నారు. ఈ వేడుకకు రావటం చాలా గర్వంగా ఉందన్నారు. సరిహద్దుల్లో ఉంటూ మనల్ని కాపాడే వారియర్స్ గురించిచెప్పటం నాకు దక్కిన గొప్ప అవకాశంగా భావిస్తున్నానని అన్నారు. పుల్వామాలో జరిగిన ఉగ్రదాడిలో 40మంది సీఆర్పీఎఫ్ జవాన్లు వీరమరణం పొందారని, అది గుర్తొచ్చినపుడల్లా మనసు హృదయవిదారకంగా ఉంటుందన్నారు. ఆ దాడిలో వీర మరణం పొందిన జవాన్లకు నివాళి అర్పించేలా, దానికి కారణమైన శత్రువులపై ప్రతీకారం తీర్చుకునేందుకు మన భారత వైమానిక దళం చేసిన సాహసోపేతమైన యుద్ధమే ఈ సినిమా అన్నారు. ఫిబ్రవరి 14న ఈ సర్జికల్ స్ట్రయిక్స్ చోటు చేసుకుంది కాబట్టి సినిమా పరంగా పెట్టిన పేరు ఆపరేషన్ వాలెంటైన్ అని వరుణ్ చెప్పినపుడు చాలా సెన్సిబుల్‌గా ఉందని పించిందన్నారు.. దర్శకుడు ఈకంటెంట్‌ను అద్భుతంగా తీశాడని అన్నారు. సినిమా అద్భుతంగా వచ్చిందని చెబుతుంటే చలా ఆనందంగా అన్పించిందని, ఇలాంటి సినిమాలు ఆడాలని, ముఖ్యంగా యూత్ చూడాలని అన్నారు. ఇలాంటి సినిమాలు చూస్తున్నపుడు దేశభక్తి ఉప్పొంగుతుందని అన్నారు. రియల్ హీరోస్‌కు ఒక సెల్యూట్‌గా ఈసినిమాను మనమంతా చూసి తీరాలన్నారు. టీంకు ఆల్ దిబెస్ట్ విషెస్ అని అన్నారు. కార్యక్ర మంలో హీరో వరుణ్‌తేజ్ మాట్లా డుతూ, అభిమానుల ప్రోత్సా హానికి, ప్రేమకు రుణ పడి ఉంటానని అన్నారు. దర్శకుడు ఈచిత్రాన్ని ఓ అద్భుత మైన కాన్సెప్ట్‌తో మన దేశ వైమానిక దళ వీరుల త్యాగాల్ని, గొప్పతనాన్ని చాలేలా ఎంతో గొప్పగా తెరకెక్కిం చారని అన్నారు. నిర్మాత మాట్లాడుతూ, తాను చిరంజీవిగారి అభిమానినని, నాకు తెలిసింది ఆయనే అని, ఆయన స్ఫూర్తి తోనే సినిమాల్లోకి వచ్చా నని తెలిపారు. వరుణ్ నా సోల్‌మేట్ అని అన్నారు. ఈసినిమా కోసం ఆయనచేసిన సపోర్ట్ మర్చిపోలేనిదని తెలిపారు. కార్య క్రమంలో చిత్ర దర్శకుడు శక్తి ప్రతాప్‌సింగ్ మాట్లాడుతూ, చిరం జీవి గారు వచ్చి మమ్మల్ని బ్లెస్ చేయటం గౌరవంగా ఉందని, చాలా బలాన్ని ఇచ్చిందన్నారు. కార్యక్రమంలో నాగేంద్రబాబు, ప్రముఖ దర్శకుడు సాగర్‌కె.చంద్ర, దర్శకుడు కరుణకుమార్ మాట్లాడారు.

# 'మస్తు షేడ్స్ ఉన్నాయ్ రా'కు మంచి స్పందన.....

విలక్షణ డైలాగ్ డెలివరీతోనటుడిగా ఓమార్క్ క్రియేట్ చేసుకున్న అభినవ్ గోమఠం హీరోగా, వైశాలి రాజ్ హీరోయిన్‌గా రూపొందిన చిత్రం 'మస్తు షేడ్స ఉన్నాయ్‌రా'.. కాసుల క్రియేటివ్ వర్క్స్ పతాకంపై తిరుపతిరావు ఇండ్ల దర్శకత్వంలో భవాని కాసుల, అరెమ్‌రెడ్డి, ప్రశాంత్.వి నిర్మించారు.. ఈనెల 23న చిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదలైంది... క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈచిత్రం ప్రేక్షకుల ఆదరణ అందుకుంది.. ఈసందర్భంగా యూనిట్ థాంక్స్ మీట్



నిర్వహించింది.. చిన్న సినిమా విడుదల కావాలంటే నేడు ఎంతోకష్టమని, ఈసినిమా గురించి ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నానని, , నేడు సినిమా విడుదలై ప్రేక్షకుల ఆదరణతో విజయవంతంగా ఆడుతోందని నిర్మాత భవాని కాసుల అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ, మా చిన్న సినిమాకు అందరి సహకారం మరువలేనిదన్నారు. రోజురోజుకీ ప్రేక్షకుల ఆదరణ పెరుగుతోందని తెలిపారు.. కార్యక్రమంలో నటుడు అభినవ్ గోమఠం మాట్లాడుతూ, టీం అందరి శ్రమకు తగిన ప్రతిఫలం లభించిందని అన్నారు. హీరోయిన్ వైశాలి, రచయిత రాధాకృష్ణ, నటులు రోహన్‌రాయ్, మొయిన్ తదితరులు మాట్లాడారు.

# 'కలియుగం పట్టణం' సాంగ్ రిలీజ్

టాలీవుడ్‌లో ప్రస్తుతం న్యూ ఏజ్ ఫిల్మ్ మేకింగ్ కన్పిస్తోంది. కొత్తగా వస్తున్న టీం విభిన్న కథలతో ఆడియెన్స్‌ను ఆకట్టుకుంటోంది. కొత్త దర్శక,నిర్మాతలు, హీరోలు డిఫరెంట్ కాన్సెప్ట్‌లను ఎంచుకుంటున్న విషయం తెలిసిందే. ఈక్రమంలో నాని మూవీ వర్క్స్, రామా క్రియేషన్స్ ఆధ్వర్యంలో విశ్వకార్తీక్, ఆయూషి పటేల్ హీరో,హీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం 'కలియుగం పట్టణంలో'... అనే డిఫరెంట్ మూవీ రాబోతోంది.. కందుల గ్రూప్ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి ఈచిత్రాన్ని నిర్మిసునతన్నారు. ఈచిత్రానికి



కథ, డైలాగులు, దర్శకత్వం అన్ని బాధనయతలు రమాకాంత్‌రెడ్డి నిర్వహిస్తున్నారు. రమాకాంత్ రెడ్డిని దర్శకుడిగా పరిచయం చేస్తూ, డాక్టర్ కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి, జి.మహేశ్వరరెడ్డి, కాటం రమేష్ కలిసి సంయుక్తంగా ఈమూవీని నిర్మిస్తున్నారు.. మార్చి 22న ఈచిత్రం రాబోతోంది.. ఈ మూవీలో చిత్రా శుక్లా ప్రధాన పాత్రలోనటిస్తున్నారు. టాలీవుడ్‌లో ఇది వరకు ఇలాంటి కాన్సెప్ట్‌తో సినిమాలు రాలేదు.. సరికొత్త పాయింట్‌తో మంచి సందేశాన్ని ఇస్తూ కటుంబ సమేతంగా చూడ దగ్గ చిత్రంగా రూపొందించారు. రీసెంట్‌గా మార్చి 22న విడుదల చేస్తున్నామని యూనిట్ రిలీజ్ చేసిన పోస్టర్ అందరినీ ఆకట్టుకుంటోంది. ఇక తాజాగా రిలీజ్ చేసిన జోజో లాలీ అమ్మ.. అనే పాటతో మదర్ సెంటిమెంట్ ఉంటుందని మేకర్స్ చెప్పేశారు.. ఈపాటను ప్రముఖ దర్శకుడు వశిష్ట విడుదల చేసి, ఆల్‌ది బెస్ట్ విషెస్ తెలిపారు.. భాస్కరభట్ల సాహిత్యం , అనురాగ్ కులకర్ణి గాత్రం, అజయ్ అరసాద వినసొంపైన బాణీ ఇలా అన్నీ కలిపి మరో ట్రెండ్ సెట్టర్‌గా ఈ పాట వచ్చినట్టుగా అన్పిస్తోంది... ఈ మూవీ షూటింగ్ పూర్తయింది.. కడప జిల్లాలోనే షూటింగ్‌ను పూర్తిచేశారు. 45 రోజుల వ్యవధిలో సినిమా షూటింగ్ పూర్తయింది... ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయని మేకర్స్ తెలిపారు. మార్చి 22న ఈచిత్రాన్ని విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.



న్యూ ఫోటో లుక్: నిధి అగర్వాల్

# ప్రేక్షకులకు ధన్యవాదాలు

## 'సిద్ధార్థ్‌రాయ్' బ్లాక్‌బస్టర్ సక్సెస్‌మీట్‌లో టీం

యంగ్‌హీరో దీపక్ సరోజ్ హీరోగా అరంగేట్రం చేసిన చిత్రం 'సిద్ధార్థ్‌రాయ్'. వి.యశస్వీ ఈచిత్రానికి దర్శకత్వం వహించారు. తన్వినేగి హీరోయిన్‌గా నటించింది.. శ్రీరాధా దామోదర్ స్టూడియోస్, విహాన్, విహిన్ క్రియేషన్స్ పతాకాలపై ప్రొడక్షన్ నెంబర్1గా జయ అడపాక, ప్రదీప్ పూడి, సుధాకర్ బోయిన సంయుక్తంగా నిర్మించారు.. ఫిబ్రవరి 23న ఈచిత్రం విడుదలై బ్లాక్‌బస్టర్ హిట్ అందుకుంది. ఈసందర్భంగా టీం సక్సెస్‌మీట్ నిర్వహించింది..



దర్శకుడు మాట్లాడుతూ, ఈసినిమాను ఆరిస్తున్న ప్రేక్షకులకు ధన్యవాదాలు అని తెలిపారు.అన్ని ప్రాంతాల నుంచి పాజిటివ్ టాక్ వచ్చిందన్నారు. ఈ వీకెండ్ మా సినిమా మరింతగా ప్రేక్షకుల ఆదరణ పొందుతుందని భావిస్తున్నామని తెలిపారు. సినిమాకు చాలా మంచిస్పందన వస్తోందన్నారు. యూత్ బాగా కనెక్ట్ అయ్యారని తెలిపారు. ఒక యూనిక్ బ్లెండ్‌తో సినిమా ఉందన్నారు. మా సినిమాను ఆదరిస్తున్న ప్రేక్షకులకు ధన్యవాదాలు అని తెలిపారు. హీరో దీపక్ సరోజ్ మాట్లాడుతూ, దర్శకుడి విజన్‌కు ప్రేక్షకులు బాగా ఇష్టపడ్డారని తెలిపారు. ఇది రెగ్యులర్ సినిమా కాదని, ఒకొత్త కథను చూడాలనుకునే ప్రేక్షకులను అద్భుతంగా అలరిస్తుందన్నారు. కార్యక్రమంలో హీరోయిన్ తన్వి నేగి,సహనిర్మాత ప్రదీప్ పూడి తదితరులు మాట్లాడారు.

# 'మా ఊరి రాజారెడ్డి' ట్రైలర్ రిలీజ్



నిహాస్, వైష్ణవి కాంబినేషన్‌లో రవి బాసర దర్శకత్వంలో ఆర్ఎస్ మూవీ మేకర్స్‌పై రజిత రవీందర్ ఎర్ర , సునీత వెంకటరమణ అయిత నిర్మాతలుగా నిర్మి స్తున్న చిత్రం 'మా ఊరి రాజారెడ్డి' . ఈసినిమాకు సంబంధించి విడుదల చేసిన ఫస్ట్‌లుక్‌కుమంచి స్పందన వచ్చింది. సోమవారం ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు.. మార్చి 1న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాలచారి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.. మా ఊరి రాజా రెడ్డి అనే సినిమా దివంగత రాజారెడ్డిని గుర్తుకు చేసేలా ఉంటుందన్నారు. ఆయన అంచెలంచెలుగా రాజకీయాల్లో ఒక నిష్ణాతుడుగా ఎదిగిన కథను మన ముం దుకు తీసుకొస్తున్నారని తెలిపారు. ఆయన మంచితనానికి నిదర్శనంగా ఈ చిత్రాన్ని నిర్మించటం ఆనదంగా ఉందన్నారు. ఈచిత్రంలో నటించిన వారికి, సాంకేతిక నిపుణులు అందరూ నిర్మల్ ప్రాంతానికి చెందినవారు కావటం ఆనంద దాయక మన్నారు. కార్యక్ర మంలో నిర్మాత వెంకట రమణ, హీరో నిహాస్, హీరోయిన్ వైష్ణవి, కో డైరెక్టర్ రవీంద్ర సిద్ధాం ప్రసంగించారు.



# బలమైన పాత్ర చేశా: రాశిసింగ్

**శివ కందుకూరి హీరోగా రూపొందిన యూనిక్ క్రైమ్ థ్రిల్లర్ భూతద్దం భాస్కర్.. నారాయణ అద్భుతమైన ప్రమోషనల్ కంటెంట్‌తో హ్యూజ్ బజ్‌ను క్రియేట్ చేస్తోంది... స్నేహాల్, శశిధర్,కార్తీక్ నిర్మించిన ఈసినిమాకు పురుషోత్తం రాజ్ దర్శకత్వం వహించారు.. డిఫరెంట్ కంటెంట్ కాన్సెప్ట్‌తో రూపొందిన ఈ సస్పెన్స్ థ్రిల్లర్ నుంచి ఇప్పటికే విడుదలైన టీజర్ ఆకట్టుకుంది.. మార్చి 1న ఈచిత్రం విడుదలకానుంది.. ఈనేపథ్యంలో చిత్రంలో హీరోయిన్‌గా నటించిన రాశిసింగ్ మీడియాతో మాట్లాడారు.**

**మీకు సినిమాలపై ఆసక్తి ఎపుడు కలిగింది?**

మాది రాయ్‌పూర్ .. ఢిల్లీ యూనివర్సిటీలో చదువుకున్నాను.. ఇండస్ట్రీలోకి వచ్చే ముందు ఏడాదిపాటు ఎయిర్ హోస్టెస్‌గా ఉద్యోగం చేశాను.. అయితే చిన్నప్పటి నుంచి సినిమాలపై ఆసక్తి ఉండేది... చిన్నపుడే హీరోయిన్ అయిపోవాలని బలంగా కోరుకున్నాను (నవ్వుతూ). చాలా హార్డ్ వర్క్ చేసి సినిమాల్లోకి వచ్చాను.. సంతోష్ శోభన్‌తో నటించిన ప్రేమ్‌కుమార్ గత ఏడాది విడుదలైంది.. ఆహాలో పాపం పసివాడు చేశాను. ఇపుడు శివ కందుకూరిగారితో భూతద్దం భాస్కర్ నారాయణ చిత్రంలో నటించాను.. మేం మొదట్లో ముంబైలో ఉండేవాళ్లం... .ఇపుడు హైదరాబాద్‌కు షిఫ్ట్ అయిపోయాం... టాలీవుడ్ ఇండస్ట్రీ, హైదరాబాద్ నాకు చాలా నచ్చింది.. తెలుగులో మాట్లాడటం కూడ నేర్చుకున్నా.

**భూతద్దం భాస్కర్ నారాయణ ప్రాజెక్టులోకి ఎలా వచ్చారు?**

ఈసినిమా హీరోయిన్‌కోసం చాలా కాలంగా అన్వేషిస్తున్నారు.. తెలుగు రావటంతోపాటు ఓ కొత్త అమ్మాయి కోసం ప్రయత్నిస్తున్నారు.. అలాంటి సమయంలో అనుకోకంఉడా ఈసినిమా ఆడిషన్‌కి వెళ్లా... డైరెక్టర్‌గారు అనుకున్న పాత్రలో నన్ను పర్ఫెక్ట్ ఛాయిస్‌గా అనుకున్నారు.

**ఈ సినిమాలో మీ పాత్ర ఎలా ఉంటుంది?**

ఇందులో నా పాత్ర పేరు లక్ష్మి... చాలా నాచురల్‌గా ఉంటుంది.. ఈ కథ విన్నపుడు షాకింగ్‌గా



అన్పించింది.. చాలా బలమైన పాత్ర నాది.. ఇందులో సస్పెన్స్, రొమాన్స్, పాటలు అన్నీ ఉన్నాయి.. ఇందులో రిపోర్టర్‌గా కన్పిస్తాను.. తర్వాత ఏం జరుగుతుందనే సస్పెన్స్ ఇందులో ఆద్యంతం ఉంటుంది.. క్లైమాక్స్ చివరి వరకూ ఎవరూ గెస్ చేయలేరు.. శ్రీచరణ్ మంచి పాటలు అందించారు.. ఇలాంటి మంచి ప్రాజెక్టు చేసిందనందుకు చాలా గర్వంగా ఉంది.

**శివ కందుకూరితో వర్క్ చేయటం ఎలా అన్పించింది?**

శివ చాలా గొప్ప వ్యక్తిత్వం ఉన్న హీరో... చాలా వినయంగా, ఓపికగా ఉంటారు.. వాళ్ల నాన్నగారు పరిశ్రమలో ప్రముఖ నిర్మాత అయినా, ఏ రోజు ఆయనలో ఆ యాటిట్యూడ్ కన్పించలేదు.. అందరినీ సమానంగా చూస్తారు. ఈసినిమా కోసం చాలా కష్టపడ్డారు. తప్పకుండా ఈసినిమా మాకు మంచి విజయాన్ని ఇస్తుందనే నమ్మకం ఉంది.

**నిర్మాతల గురించి చెప్పండి?**

చాలా యంగ్ ప్రొడ్యూసర్స్,,సినిమా అంటే పాషన్ ఉంది.. చాలా సపోర్ట్‌చేశారు.. రాజీపడకుండా ఖర్చు చేసి గ్రాండ్‌గా ఈచిత్రాన్ని నిర్మించారు.

**ఎలాంటి పాత్రలు చేయటానికి ఇష్టపడతారు?**

వైవిధ్యమైన పాత్రలు చేయాలని ఉంటుంది. ఇప్పటివరకూ, నేనుచేసిన పాత్రకు భిన్నమైంది.. రాబోయే ప్రసన్నవదనం సినిమాలో కూడ చాలా డిఫరెంట్‌గా ఉంటుంది.. అన్నిరకాల పఆత్రుల చేసి మెప్పించాలని ఉంది.. మంచి ఎమోషనల్ లవ్‌స్టోరీ చేయాలని కూడా ఉంది.. కథ నచ్చితే గ్లామరస్ రోల్స్ చేయటానికి నేను సిద్ధమే.

27-2pg5.qxd:27-2pg5.qxd 01/01/01 7:08 AM Page 1



# ఐఎన్‌ఎల్డీనేత హత్యలో స్థానిక నేతల హస్తం!



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:** ఐఎన్‌ఎల్డీ నాయకుడు నాఫేసింగ్ రాథీ కాల్చి హత్యచేయడం వెనుక పాతకక్షలే ఉన్నట్లు తెలుస్తోంది. గతంలో ఒక బిజెపి నేత ఆత్మహత్యకు కారకుడయ్యాడన్న ఆరోపణలు ఆయనపై ఉన్నాయి. ఇపుడు రాథీ కుటుంబం కూడా బిజెపి నాయకుని బంధువులే రాథీహత్యకు కుట్రపన్నారని ఆరోపిస్తున్నారు. గత ఏడాది జనవరిలో బహదూర్‌ఘర్ బిజెపి నాయకుడు జగదీష్‌రాథి ఆత్మహత్యకు పాల్ప డ్డాడు. హర్యానా మాజీ మంత్రి మంగేరామ్ నాంబర్దార్ కుమారుడుగా జగదీష్‌కు మంచి పేరుంది. ఆయన విషం సేవించి చనిపోయే ముందు ఒక ఆడియోనోట్ కూడా విడుదల చేసాడని ఆడియోక్లిప్‌లో అనేకమందిని ప్రస్తా విస్తూ వారిలో రాథిపేరును కూడా చెప్పాడని తేలింది.

2019లో తమ షాపును వారు కబ్జాచేసారని, తమకుచెందిన ఇంటిని కూడా స్వాధీనం చేసుకున్నారని రాథీ మరికొందరిపై కేసులు నమోదు చేసారు. అయితే కోర్టు వారికి ముందస్తు బెయిల్ మంజూరుచేసింది. ఈకేసులో జగదీష్‌రాది కుమారుడు గౌరవ్, సోదరుడు సతీష్‌లపేర్లు కూడా ఉన్నాయి. బిజెపినేత నరేంద్రకౌశిక్ బహాదర్‌ఘర్ మున్సిపల్ కార్పొరేషన్ ఛైర్మన్ సరోజ్‌రాథి ముగ్గురు బంధువులు కూడా నిందితుల్లో ఉన్నారు. హత్య, నేరపూరిత కుట్ర వంటి సెక్షన్ల నమోదుచేసారు. అలాగే ఆయుధచట్టంకూడా ప్రయోగించి వారిపై కేసు రిజిస్టరు చేసారు.

ఈసందర్భంగా రాథికుమారుడు జితేంద్ర మాట్లాడుతూ తమకు ప్రాణహాని ఉందన్న హెచ్చరికలు కూడా ఉన్నాయని పేర్కొన్నారు. తానుసైతం నిఘాలోనే ఉన్నాయని, జిమ్‌కు వెళ్లడం కూడా మానుకున్నానని, నాసోదరులు కూడా ఉన్నారని, అనేకసార్లు తన తండ్రిపై హత్యాయత్నంచేస్తే రక్షించుకున్నామని అయితే హంతకులకు ఛాన్స్ వచ్చి బుల్లెట్లతో కాల్చిచంపారని ఆవేశంగా చెప్పాడు. తనకు సెక్యూరిటీని పెంచాలని రాథి ఎస్‌పి, ముఖ్యమంత్రి ఖట్టర్‌నుకూడా కలిసారని, లిఖితపూర్వక దరఖాస్తులు డిజిపి, సిఐడి, ప్రిన్సిపల్ సెక్రటరీ, హోం మంత్రిత్వశాఖకు పంపించారని అయితే వారు తిరస్కరిస్తూ వచ్చారన్నారు.

తండ్రి హత్యలో స్థానిక బిజెపి నాయకుల హస్తం కూడా ఉందని, అంతేకాకుండా వారు అధునా తన ఆయుధాలు వాడారని ఇందుకుగాను హంతకులకు నిధులు అందాయన్నారు. బహదూర్ ఘర్‌లోని ఆయన ఇంటికి ఎస్‌యువిలో వస్తుండగా రైల్వే క్రాసింగ్ వద్ద ఆగిన సమయం చూసుకుని హంతకులు మరోకారులో వచ్చి బుల్లెట్లవర్షంకురిపించారు. దీనితో రాథీతోపాటు ఆయన అనుచరుడు ఒకరు చనిపోగా మిగిలిన అందరూ తీవ్ర గాయాలపాలయ్యారు.



## ప్రముఖ గజల్ గాయకుడు పంకజ్ ఉదాస్ కన్నుమూత

**ముంబై, ఫిబ్రవరి 26:** బాలీవుడ్‌లో గజల్, ప్లే బ్యాక్ సింగర్‌గా విశిష్ట గుర్తింపు తెచ్చుకున్న పంకజ్ ఉదాస్ సోమవారం కన్ను మూశారు. 72 ఏళ్ల వయసున్న ఆయన చాలా కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం తుదిశ్వాస విడిచారని కుటుంబ సభ్యులు వెల్లడించారు. ఈ మేరకు ఒక నోట్‌ను విడుదల చేశారు. పంకజ్ ఉదాస్ కూతురు నయాబ్ ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు. "దీర్ఘకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న పద్మశ్రీ పంకజ్ ఉదాస్ ఫిబ్రవరి 26న కన్ను మూశారు. చాలా భారమైన హృదయంతో ఈ విషయాన్ని మీకు తెలియజెస్తున్నాం. ఇట్లు ఉదాస్ ఫ్యామిల్లీ అని ప్రకటనలో పేర్కొన్నారు. కాగా పంకజ్ ఉదాస్ తన గాత్రంతో తన కంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. బాగా పాపులారిటీ సంపాదించిన పాటల్లో 'చిట్టి అయీహై', 'చండీ జైసా రంగ్ తేర్హా, 'తోడి తోడి పియా కర్నో','ఎక్ త రఫ్ ఉస్కా ఘర్న్, 'ఆజ్ జింకే కరీబ్ హోతే హై వంటి సాంగ్స్ ఉన్నాయి. పంకజ్ ఉదాస్ మరణవార్త విని అభిమానులు, పలువురు సెలబ్రిటీలు సోషల్ మీడియా వేదికగా సంతాపం వ్యక్తం చేస్తున్నారు. బాలీవుడ్ ప్రముఖ ప్లేబ్లాక్ సింగర్ సోనూ నిగమ్ ఇన్‌స్టాగ్రామ్ వేదికగా సంతాపం తెలియ జేశారు.'నా బాల్యంలో అత్యంత ముఖ్యమైన భాగం ఈ రోజు కోల్పోయాను. పంకజ్ ఉదాస్ గారిని కోల్పోతున్నాను. మీరు లేరని తెలిసి నా హృదయం విలపిస్తోంది. ఓం శాంతి అంటూ రాసుకొచ్చారు.

## ఇడి విచారణకు కేజ్రీవాల్ మరోసారి డుమ్మా

**హైదరాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఇడి) వి చారణకు ఢిల్లీ సిఎం, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ మరోసారి డుమ్మా కొట్టారు. కేజ్రీవాల్ ఈడీ విచారణకు గైర్హాజర్ అవడం ఇది వరుసగా ఏడవసారి కావడం గమనార్హం. కాగా కేజ్రీవాల్ గైర్హాజరీపై ఆప్ నేతలు తమదైన శైలిలో ఘాటుగా స్పందించారు. ఈడీ పదే పదే తమ నేతకు సమన్లు జారీచేసే బదులు ఈ విషయమై సుప్రీం కోర్టులో జరుగుతున్న విచారణ గురించి తెలుసుకోవడం మంచిదని, దీనిపై న్యాయస్థానం నుంచి తుది నిర్ణయం వెలువడే వరకు వేచి చూడడం సరైనదని చెప్పారు. వచ్చే మార్చి నెల 16వ తేదీన సుప్రీం కోర్టులో దీ నిపై విచారణ జరగనున్నందున అప్పటి వరకు ఇడి ఎలాంటి సమన్లు జారీ చేయక పోవడం మంచిదని వారు వెల్లడించారు. గత ఏడాది నవంబర్ రెండవ తేదీన మొదటి సారి, డిసెంబర్ 21వ తేదీన రెండవసారి, ఈ ఏడాది జనవరి మూడవ తేదీన మూడవసారి, జనవరి 13వ తేదీన నాలుగవసారి, దీని తరువాత జనవరి 31వ తేదీన ఐదవసారి, ఫిబ్రవరి 14వ తేదీన ఐదవసారి, ఫిబ్రవ రి 22వ తేదీన ఏడవసారి ఇడి అధికారులు కేజ్రీవాల్‌కు తాఖీదులు జారీ చేయడం తెలిసిందే. అయితే ఏ విచారణకు ఆయన హాజరు కాలేదు. ఈడీ తనకు నోటీసులు జారీ చేయడం అక్రమమని ఆయన కొట్టివేశారు.

## బుర్కినాఫాసోలో చర్చిపై ఉగ్రవాదుల దాడి

### 15 మంది మృత్యువాత

**ఊగడౌగౌ (బుర్కినాఫాసో), ఫిబ్రవరి 26:** పశ్చిమ ఆఫ్రికా దేశమైన బుర్కినా ఫాసోలో ఉగ్రవాదులు రెచ్చిపోయారు. ఓ కేథలిక్ చర్చిపై దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో సుమారు 15 మంది ప్రాణాలు కోల్పోయినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. ఆదివారం కావడంతో పెద్ద సంఖ్యలో ప్రజలు ప్రార్థనలకోసం చర్చికి వచ్చారు. ఆ సమయంలో చర్చిని లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు దాడులకు పాల్పడ్డారు. ఈ ఘటనలో 15 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.

## తొలి వేద గడియారం సిద్ధం

### త్వరలో అందుబాటులోకి..



**భోపాల్,ఫిబ్రవరి 26:** ప్రపంచంలోనే మొట్ట మొదటి వేద గడియారం మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినిలో రూపొందింది. దీనిని మార్చ్ ఒకటిన ప్రధాని నరేంద్ర మోడీ, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్ సంయుక్తంగా కాళిదాస్ అకాడమీలో ప్రారంభించనున్నారు. వేద గడియారానికి సంబంధించిన ఇన్‌స్టలేషన్, టెస్టింగ్ వర్క్ పూర్తయింది. భారత ప్రామాణిక సమయాన్ని ఈ వేద గడియారంలో చూడవచ్చు. ఈ గడియారంలో ఒక గంట 48 నిమిషాలు.. ఈ గడియారం వేద సమయంతోపాటు వివిధ ముహుర్తాలను కూడా చూపిస్తుంది. ఉజ్జయినిలో క్రేన్ సాయంతో దాదాపు 80 అడుగుల ఎత్తులో వాచ్ టవర్‌పై దీనిని అమర్చారు. దీనిని ప్రధాన నరేంద్ర మోడీ మార్చి ఒకటిన ప్రారంభించనున్నారు. ఇది ప్రపంచంలోనే మొట్టమొదటి డిజిటల్ వాచ్ కానుంది. ఇది భారతీయ ప్రామాణిక సమయం, గ్రీన్‌విచ్ మీన్‌టైమ్ మాత్రమే కాకుండా పంచాగంతో పాటు ముహుర్తాల గురించిన సమాచారాన్ని అందిస్తుంది. సుర్యోదయం, సూర్యాస్తమయాలే కాకుండా సూర్య, చంద్ర గ్రహణాల గురించి కూడా తెలియజేస్తుంది. కాగా వేద క్లాక్ రీడింగ్ కోసం మొబైల్ యాప్ రూపొందించే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. దీనిని స్మార్ట్‌ఫోన్ కంప్యూట్, టెలివిజన్ తదితర పరికరాలను వినియోగించే అవకాశం త్వరలో అందుబాటులోకి రానుంది. ఈ వేద గడియారాన్ని వ్యవస్థాపించేందుకు ఉజ్జయినిలోని జివాజీ అబ్జర్వేటరీ సమీపంలో 85 అడుగుల ఎత్తైన టవర్‌ను నిర్మించారు.

## గాజా, వెస్ట్‌బ్యాంకులో హింస తీవ్రం

### పాలస్తీనా ప్రధానమంత్రి మొహమ్మద్ శతాయే రాజీనామా



**జెరూసలేం, ఫిబ్రవరి 26:** పాలస్తీనా ప్రధానమంత్రి మొహమ్మద్ శతాయే రాజీనామా చేశారు. గాజాతోపాటు వెస్ట్‌బ్యాంకులో హింస తీవ్రతరమవుతోన్న నేపథ్యంలో తాజా నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అధ్యక్షుడు మొహమూద్ అబ్బాస్‌కు రాజీనామా లేఖ అందజేశారు. 'గాజా స్ట్రిప్‌పై దురాక్రమణకు సంబంధించి చోటుచేసుకుంటున్నపరిణామాలు, వెస్ట్‌బ్యాంక్, జెరూసలేంలలో హింసాత్మక ఘటనలు తీవ్రతరమైన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నా. రాజీనామాను అధ్యక్షుడికి అందజేశాను' అని పాలస్తీనా ప్రధానమంత్రి మొహమ్మద్ శతాయే పేర్కొన్నారు. హమాస్‌కు వ్యతిరేకంగా ఇజ్రాయెల్ చేస్తోన్న పోరు ముగిసినతర్వాత .. ఇక్కడ రాజకీయ ఏర్పాట్ల గురించి పాలస్తీని యన్లలో ఒక ఏకాభిప్రాయం ఏర్పడటానికి వీలుగా తాను రాజీనామా చేస్తున్నట్లు చెప్పారు. అయితే, రాజీనామా ఆమోదంపై అధ్యక్షుడి నుంచి ఇంకా ప్రకటన వెలువడలేదు. పాలస్తీనా ఇన్వెస్టిమెంట్ ఫండ్ చైర్మన్‌గా ఉన్న మొహమ్మద్ ముస్తఫాను నూతన ప్రధానిగా నియమించే అవకాశం ఉందని తెలుస్తోంది.

యుద్ధం ముగిసిన తర్వాత గాజా ప్రాంతాన్ని పాలించే రాజకీయ వ్యవస్థ నిర్మాణంపై ఇప్పటికే ప్రయత్నాలు మొదలైనట్లు తెలుస్తోంది. ఇందు కోసం పాలస్తీనా అథారిటీని పునర్వ్యవస్థీకరించాలని అమెరికా భావిస్తోందనే వార్తలు వినిపిస్తున్నాయి. ఇదే అంశంపై పాలస్తీనా అధ్యక్షుడిపై అగ్రరాజ్యం నుంచి తీవ్ర ఒత్తిడి ఉందనే వాదన ఉంది. పాలస్తీనా అథారిటీలో సంస్కరణలు చేపట్టాలంటే అనేక అడ్డంకులు ఉన్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే ప్రధాని రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

## షాజహాన్ షేక్‌ను అరెస్ట్ చేయండి

### కలకత్తా హైకోర్టు ఆదేశాలు



**కోల్‌కతా, ఫిబ్రవరి 26:** పశ్చిబెంగాల్‌లోని సందేశ్‌ఖాలీలో మహిళపై గూండాలు లైంగికవేధింపులు పాల్పడ్డారని, వారి భూములను ఆక్రమించారన్న ఆరోపణలకు సంబంధించిన కేసులో కలకత్తా హైకోర్టు సోమవారం విచారణ జరిపింది. ఈ కేసులో ప్రధాన నిందితుడైన తృణమూల్ కాంగ్రెస్ నేత షాజహాన్ షేక్‌ను అరెస్ట్ చేయకూడదని తాము ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయలేదని స్పష్టం చేసింది. అతడిని అరెస్టు చేసి తీరాల్సిందేనని పోలీసులను ఆదేశించింది. సందేశ్‌ఖాలీ వ్యవహారంపై టిఎంసి ఎంపి అభిషేక్ బెనర్జీ ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కేసులో పోలీసులు చేతులను కోర్టు కట్టేసింది. అందుకే షాజహాన్‌ను అరెస్టు చేయలేకపోతున్నాం అని అన్నారు. సోమవారం ఈకేసు కలకత్తా హైకోర్టులో విచారణకు రాగా అభిషేక్ వ్యాఖ్యలను అమికస్ క్యూరీ ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. అరెస్టు నిలుపుదలచేశారా? లేదా అన్నదానిపై స్పష్టతనివ్వాలని కోరారు.

దీనికి ధర్మాసనం స్పందిస్తూ మేం అరెస్టుపై ఎలాంటి స్టే విధించ లేదు. ఎఫ్ఐఆర్ నమోదైంది. అతడు నిందితుడిగా ఉన్నాడు. అలాంటప్పుడు అతడిని అరెస్టు చేయాల్సిందే అని స్పష్టం చేసింది. సందేశ్‌ఖాలీ వ్యవహారాన్ని హైకోర్టు సుమోటోగా స్వీకరించి విచారణ చేపట్టిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో షాజహాన్ షేక్, ఇడి, సిబిఐ, రాష్ట్ర హోం సెక్రటరీని పార్టీలుగా ఇంప్లీడ్ చేస్తున్నట్లు న్యాయస్థానం వెల్లడించింది. దీనిపై పబ్లిక్ నోటీస్ ఇవ్వాలని రిజిస్ట్రీని ఆదేశించింది. అతడిపై న్యాయపరమైన చర్యలు చేపట్టినట్లు ఆ నోటీసుల్లో పేర్కొనాలంది. అనంతరం తదుపరి విచారణను మార్చి 4వ తేదీకి వాయిదా వేసింది.

## భారత్‌లో పేదిరికం 5 శాతమే: నీతిఆయోగ్ వెల్లడి

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:** భారత్‌లో పేదరికం 5 శాతానికి తగ్గిందని నీతి ఆయోగ్ సిఇఒ బివిఆర్ సుబ్రహ్మణ్యం వెల్లడించారు. 2022,23 మధ్య కాలంలో చేపట్టిన గృహ వినియోగ వ్యయ సర్వేను ఉటంకిస్తూ ఈ విషయాన్ని పేర్కొన్నారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రజల ఆదాయం పెరిగిందని నీతి ఆయోగ్ చేపట్టిన సర్వే తెలిపింది. 2011,12 నుంచి పోల్చి చూస్తే పట్టణాల్లో నెలవారీ సగటుఖర్చు 33.5శాతం పెరిగి రూ.3,510గా ఉందని, గ్రామాల్లో నెలవారీ ఖర్చు 40.42 శాతం పెరిగి రూ.2,008గా ఉందని స్పష్టం చేసింది. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు ఆహారం కోసం తమ ఆదాయంలో 50 శాతం కంటే తక్కువ ఖర్చు చేస్తున్నట్లు సర్వే తెలిపింది. 2004,05లో పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు చేసే ఖర్చుల్లో 91 శాతం వ్యత్యాసం ఉండేదని, ఇప్పుడది 71 శాతానికి తగ్గిపోయిందని నివేదిక వెల్లడించింది. ఇది అసమానతల తగ్గింపును సూచిస్తుందని సర్వే పేర్కొంది. ప్రజల్లో ప్రాసెస్డ్ ఫుడ్, పానీయాలు, పండ్లు, పాల వినియోగం విపరీతంగా పెరిగింది. ఇది సమతుల్య ఆహార వినియోగానికి సూచన అని సుబ్రహ్మణ్యం చెప్పారు. ఆయుష్మాన్ భారత్ పథకం కింద ఆరోగ్య సంరక్షణ, ఉచిత విద్య వంటి ప్రయోజనాలను సర్వేలో చేర్చలేదని సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు.

## వాయనాడులో సిపిఐ రాజా సతీమణి అన్నీరాజా పోటీ



**తిరువనంతపురం, ఫిబ్రవరి 26:** భారత కమ్యూనిస్టుపార్టీ ఈసారి సార్వత్రిక ఎన్ని కల్లో కేరళలోని వాయనాడు లోక్‌సభ స్థానంనుంచి సిపిఐ అభ్యర్థిగా అన్నీ రాజాను పోటీకి దించుతోంది. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి బినయ్ విశ్వం ఈమేరకు పార్టీ అభ్యర్థులను ప్రకటించారు. తిరువనంతపురంలో పార్టీ కార్య నిర్వా హక కమిటీ సమావేశం పూర్తయిన తర్వాత వివరాలను వెల్లడించారు. కేరళ లోని ఎల్డీఎఫ్‌లో సిపిఐ సిపిఎం మిత్రపక్షంగా కొనసాగుతున్న సంగతి తెలి సిందే. మొత్తం 20 లోక్‌సభ స్థానాల్లో సిపిఐ నాలుగుస్థానాల్లో పోటీచేస్తోంది. తిరువనంతపురం పరంగా కాంగ్రెస్ నాయకుడు శశిథరూర్ 2009 నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. సిపిఐ సీనియర్ పార్టీ నాయకుడు పన్నియన్ రవీంద్రన్‌ను ఈస్థానంలో పోటీకి దించుతోంది. ఇక త్రిస్సూరులో బిజెపి సెలబ్రిటీ నేత సురేష్‌గోపి పోటీచేస్తారని తెలుస్తోంది. ఈస్థానంలో సిపిఐ అభ్య ర్థిగా మాజీమంత్రి విఎస్ సునీల్‌కుమార్ పోటీచేస్తారు. నాలుగో నియోజకవర్గం మావెలిక్కరలో సిపిఐ అభ్యర్థిగా సిఎ అరుణ్ కుమార్ పోటీలో ఉంటారని రాష్ట్ర కార్యదర్శి వెల్లడించారు. కన్నూరులోని ఇరిట్టి నివాసి అయిన ప్రముఖ మహిళా నాయకురాలు అన్నీరాజా వామపక్ష భావాలున్న క్రిస్టియన్ కుటుంబంనుంచి వచ్చారు. ప్రస్తుతం జాతీయ మహిళాసమాఖ్య ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. ప్రస్తుత సిపిఐ ప్రధాన కార్యదర్శి డిరాజాకు సతీమణి కావడంవిశేషం. అంతే కాకుండా జాతీయ మండలిసభ్యురాలు. సిపిఐ ఎఐఎస్‌ఎఫ్ సభ్యురాలిగా ఆమె వామపక్ష రాజకీయాల్లో ప్రవేశించారు. గత ఎన్నికల్లో రాహుల్‌గాంధీ ఇదే నియోజకవర్గంనుంచి 4.31 లక్షల ఓట్లతో గెలిచారు. సిపిఐ అభ్యర్థి పిపి సునీర్‌పై గెలిచారు. ఇటీవలే సీపిఐ రాహుల్‌కు వ్యతిరేకంగా వాయనాడులో పోటీ చేయాలని నిర్ణయించింది.



## జ్ఞానవాపి మసీదు సెల్లార్‌లో పూజలు

### జిల్లా కోర్టు తీర్పును సమర్థించిన హైకోర్టు

**లక్నో, ఫిబ్రవరి 26:** ఉత్తరప్రదేశ్‌లోని జ్ఞానవాపి మసీదు కేసులో వారణాసి జిల్లా కోర్టు ఇచ్చిన తీర్పును సోమవారం అలహాబాద్ హైకోర్టు సమర్థించింది. ఈ ప్రార్థనా మందిరం సెల్లార్లో పూజలు చేసుకునేందుకు హిందువులను అనుమతించేలా జిల్లా న్యాయస్థానం ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది.

ఉత్తరప్రదేశ్‌లో వారణాసిలో గల కాశీ విశ్వనాథ ఆలయ సమీపంలో ఉన్న జ్ఞానవాపి ప్రార్థనా మందిరం విషయంలో యాజమాన్య హక్కుల కోసం కొన్నేళ్లుగా వివాదంజరుగుతున్న విషయం విదితమే. ఈ క్రమంలోనే మసీదు ప్రాంగణంలో ఉన్న దేవతామూర్తులను ఆరాధించడానికి అనుమతివ్వాలంటూ కొంతమంది మహిళలు ఇటీవల కోర్టును ఆశ్రయించిన విషయం విదితమే. దీనిపై గతంలో విచారణ జరిపిన వారణాసి కోర్టు, మసీదు ప్రాంగణంలో శాస్త్రీయ సర్వే చేపట్టాలని ఉత్తర్వులిచ్చింది. అనంతరం సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు, సీల్ చేసిన వాజూఖానా మినహా, మసీదు ప్రాంగణమంతా కార్బన్ డేటింగ్, ఇతర పద్ధతులతో భారత పురావస్తు విభాగం (ఎఎస్ఐ) సర్వే చేసిన విషయం విదితమే.

ఈ సర్వేలో కీలక విషయాలు బయటపడినట్లు హిందువుల తరపు న్యాయవాది విష్ణు శంకర్ జైన్ ఇటీవల తెలిపారు. మసీదు కింద హిందూ ఆలయానికి సంబంధించిన అవశేషాలున్నట్లు నివేదిక పేర్కొందన్నారు. ఈ నేపథ్యంలో ప్రార్థనా మందిరంలో సీల్ చేసిన బేస్‌మెంట్‌లో పూజలు చేసుకునేందుకు కొద్దివారాల క్రితం వారణాసి కోర్టు అనుమతినిచ్చింది. కాశీ విశ్వనాథ ఆలయానికి చెందిన అర్చకులతో పూజలు చేయించాలని కోర్టు సూచించినట్లు హిందూ మహిళల తరపు న్యాయవాది విష్ణు వెల్లడించారు.

## అమెరికాలో భారత సంతతి వ్యక్తికి ప్రతిష్టాత్మక అవార్డు!



**వాషింగ్టన్, ఫిబ్రవరి 26:** భారత సంతతికి చెందిన రీసెర్చర్ కంప్యూటర్ ఇంజనీర్‌ను అమెరికా ప్రతిష్టాత్మక వరించింది. టెక్సాస్‌లో అత్యున్నత అకడమిక అవార్డుగా పేరొందిన ఎడిత్ అండ్ పీటర్ ఓ డన్నెల్ అవార్డును ప్రొఫెసర్ అశోక్ వీరరాఘవన్‌కు అందచేశారు. ఈ అవార్డును ద టెక్సాస్ అకాడమీ ఆఫ్ మెడిసిన్, ఇంజనీరింగ్, సైన్స్ అండ్ టెక్నాలజీ యేటా అత్యుత్తమ పరిశోధనలు చేసిన వారికి ప్రతి యేటా అందిస్తుంది. అశోక్ వీర రాఘవన్ హూస్టన్‌లోని రైస్ యూనివర్సిటీకిచెందిన జార్జ్ ఆర్ బ్రౌన్‌స్కూల్‌లో ఎలక్ట్రికల్ అండ్ కంప్యూటర్ ఇంజనీరింగ్ విభాగంలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. ఇమేజింగ్ టెక్నాలజీలో చేసిన పరిశోధనలకు గాను వీరరాఘవన్‌ను ఈ అవార్డుకు ఎంపిక చేశారు. అవార్డు అందుకున్న సందర్భంగా వీర రాఘవన్ మాట్లాడుతూ అవార్డు అందుకున్నందుకు సంతోషంగా ఉంది. ప్రస్తుత ఇమేజింగ్ టెక్నాలజీలో చాలా సమస్యలున్నాయి. కాంతి ప్రసరించకుండా అడ్డంకులున్నచోట మనకు కావాల్సి న వాటిని చూడలేకపోతున్నాం. దీనిని అధిగమించేందుకు మేం చేసిన పరిశోధనలు చాలా వరకు పరిష్కారాన్ని కనుగొన్నాయి. ఉదాహరణకు కారు నడుపుతుంటే పొగమంచు వల్ల కాంతి పడకపోవడంతో ఎక్కువ దూరం రోడ్డును చూడలేకపోతున్నాం. విజిబిలిటీకి సంబంధించి ఇలాంటి సమస్యలు ఇక ముందు ఉండకపోవచ్చు అని తెలిపారు. అశోక్ వీరరాఘవన్ తన బాల్యాన్ని తమిళనాడులోని చెన్నైలో గడిపారు.

## సింహాలకు అక్బర్, సీత పేర్లు

### అధికారిపై వేటు

**అగర్తల, ఫిబ్రవరి 26:** పశ్చిమ బెంగాల్‌లోని శిలిగుడి సఫారీ పార్కులో అక్బర్, సీత పేర్లు కలిగిన మగ, ఆడ సింహాలను ఒకే ఎన్‌క్లోజర్‌లో ఉంచడం ఇటీవల తీవ్ర వివాదానికి దారితీసిన విషయం విదితమే. వాటికి ఆ పేర్లు పెట్టడంపై కోల్‌కత్తా హైకోర్టు కూడా ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది కాస్తా దుమారం రేపడంతో త్రిపుర ప్రభుత్వం దిద్దుబాటు చర్యలకు దిగింది. రాష్ట్ర అటవీ వ్యవహారాల ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ప్రబిన్ లాల్ అగర్వాల్‌పై సస్పెన్షన్ వేటు వేసింది. జంతువుల మార్పిడి కార్యక్రమం కింద బెంగాల్ అధికారులు ఫిబ్రవరి 12న త్రిపురలోని సిపాహీజలా జూపార్క్ నుంచి రెండు సింహాలను శిలిగుడి సఫారీ పార్కుకు తీసుకొచ్చారు. 'అక్బర్', 'సీత' పేర్లు కలిగిన ఆ మగ, ఆడ సింహాలను ఒకే ఎన్‌క్లోజర్‌లో ఉంచారు. దీనిపై విశ్వహిందూ పరిషత్ కోల్‌కత్తా హైకోర్టును ఆశ్రయించింది. రాష్ట్ర అటవీశాఖ అధికారులే వాటికి ఆ పేర్లు పెట్టారని, అవి హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని ఆరోపించింది. వెంటనే ఆడ సింహం పేరు మార్చాలని డిమాండ్ చేసింది. దీనిపై ఇటీవల విచారణ జరిపిన న్యాయస్థానం, సింహాలకు ఆ పేర్లు పెట్టడాన్ని తీవ్రంగా తప్పుబట్టింది. అనవసర వివాదాలు ఎందుకు సృష్టిస్తారని ప్రశ్నించింది. వెంటనే వాటికి వారే పేర్లు పెట్టారని ఆదేశించింది.

దీనిపై బెంగాల్ ప్రభుత్వం స్పందిస్తూ త్రిపుర నుంచి తీసుకొచ్చేటప్పటికే వాటికి ఆ పేర్లు ఉన్నాయని, వాటిని మారుస్తామని కోర్టుకు తెలిపింది. ఈ వ్యవహారం వివాదాస్పదమవడంతో త్రిపుర ప్రభుత్వం చర్యలకు దిగింది. రాష్ట్ర వైల్డ్‌లైఫ్ చీఫ్‌గా ఉన్న అగర్వాల్‌ను వివరణ కోరగా, తాను ఆ పేర్లు పెట్టలేదని చెప్పారు. అనంతరం దర్యాప్తు చేపట్టగా, బెంగాల్‌కు అప్పగించే సమయంలో డిస్పాచ్ రిజిస్టర్‌లో ఆయనే ఆ సింహాల పేర్లను అక్బర్, సీతగా నమోదు చేసినట్లు తెలిసింది. దీంతో అగర్వాల్‌ను విధుల నుంచి సస్పెండ్ చేశారు.

## జయలలిత అక్రమాస్తుల కేసులో రూ. 100 కోట్ల జరిమానా

### బంగారు నగలు, ఆస్తుల విక్రయం ద్వారా చెల్లింపు

**చెన్నై, ఫిబ్రవరి 26:** తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలితకు చెందిన 28 కిలోల బంగారు ఆభరణాలు వేలం వేసేందుకు రంగం సిద్ధమైంది. అక్రమాస్తుల కేసులో జయలలితకు బెంగళూరు ప్రత్యేక కోర్టు 2014లో నాలుగేళ్ల జైలుశిక్షతో పాటు రూ.100 కోట్ల జరిమానా విధించింది. జయలలిత మరణించి ఆరేళ్లు అయినా ఆమెకు విధించిన జరిమానా కట్టేందుకు ఎవరూ ముందుకు రాలేదు. ఈ నేపథ్యంలో ఆమె ఆస్తులు విక్రయించి జరిమానా చెల్లించేందుకు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ఆమె ఇంట్లోంచి అవినీతి నిరోధకశాఖ స్వాధీనం చేసుకున్న 28 కిలోల బంగారు నగలు, 800 కిలోల వెండి, వజ్రాల నగలు కోర్టుకు అప్పగించారు. వీటిని వేలం వేసి వచ్చిన సొమ్ము నుంచి జరిమానా చెల్లించాలని నిర్ణయించారు. ఇందు కోసం ఆ నగలను వచ్చే నెల ఆరేడు తేదీల్లో తమిళనాడు తీసుకొచ్చి హోంశాఖ కార్యదర్శికి అప్పగిస్తారు. వీటివిలువ దాదాపు రూ.40 కోట్ల వరకు ఉంటుందని అంచనా. మిగతా రూ.60 కోట్లను స్థిరాస్తులను వేలం వేయడం ద్వారా సమకూర్చనున్నారు. దీంతోపాటు కేసు ఖర్చు రూ.5 కోట్లను కూడా ఆస్తుల వేలం ద్వారా కర్ణాటక ప్రభుత్వానికి చెల్లించనున్నారు.

## అగ్నిపథ్‌తో యువతకు అన్యాయం

### రాష్ట్రపతి ఖర్గే లేఖ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:** సైనిక దళాల్లో నియామకాలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అగ్నిపథ్‌పై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జుఖర్గే విమర్శలు గుప్పించారు. ఈ పథకంతో దేశ యువతకు అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపదిముర్ముకు ఆయన సోమవారం లేఖ రాశారు.

సాయుధ దళాల్లో శాశ్వత ఉపాధి కోరుకునే యువతకు అగ్నిపథ్‌తో అన్యాయం జరుగుతోందని ఖర్గే పేర్కొన్నారు. వారికి న్యాయం చేసేందుకు చర్యలు చేపట్టాలని లేఖలో కోరారు. సాయుధ బలగాల్లో శాశ్వత నియామ కాలను నిలిపివేయడంతో దాదాపు 2 లక్షల మంది యువత భవిష్యత్తులో అనిశ్చితి నెలకొందన్నారు. ఇది అనేక ఆత్మహత్యలకు దారితీసిందని ఖర్గే ఆరోపించారు. యువత సమస్యలు ఎదుర్కొంటుంటే చూస్తూ ఊరుకోలేమన్నారు. వారికి న్యాయం చేయాలని రాష్ట్రపతి ముర్మును కోరారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తే.. అగ్నిపథ్ విధానం రద్దు చేస్తామని ఖర్గే పేర్కొన్నారు. దాని స్థానంలో పాత నియామక పద్ధతిని పునరుద్ధరిస్తామన్నారు.

# దేశాభివృద్ధికి కృషి చేస్తున్న ప్రధాని మోడీ

## రూ.10.26 కోట్లతో ఆదోని రైల్వేస్టేషన్ అభివృద్ధి

### వర్చువల్ పద్ధతిలో బటన్ నొక్కి శిలాఫలకం ఆవిష్కరణ

**ఆదోనిలీగల్, ఫిబ్రవరి26, ప్రభాతవార్త:** దేశాభివృద్ధికి ప్రధాని మోదీ చేస్తున్న కృషి అభినందనీయమని పలువురు రాజకీయ నేతలు, రైలే ్వ అధికారులు కొనియాడారు. ఈ నేపథ్యంలో సోమవారం దేశవ్యాప్తంలో భాగంగా ఆదోని రైలే ్వస్టేషన్ ప్రాంగణంలో నూతన అభివృద్ధికి రూ.10.26 కోట్లతో కొత్త రైలే ్వస్టేషన్, 3 లిఫ్ ్టలు, ప్రయాణీకుల సౌకర్యార్థం మెరుగైన సౌకర్యాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. స్టేషన్ మేనేజర్ వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ భారీ ప్రోగ్రాంలో పలువురు రాజకీయ నేతలు



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న బిజెపి నాయకులు, రైల్వే అధికారులు

ఆదోని రైలే ్వస్టేషన్ ఆధునీకీకరణ, నిర్మాణానికి ప్రధాని మోదీ వర్చువల్ పద్ధతిలో లైవ్‌లో బటన నొక్కి శిలాఫలకాన్ని ్రపారంభించారు. అనతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ అమృత్‌భారత్ స్కీం ద్వారా దేశవ్యాప్తంగా రైలే ్వస్టేషన్‌లను అభివృద్ధి చేస్తామన్నారు. అనంతరం ఆదోని రైలే ్వ స్టేషన్ మాట్లాడారు. రైలే ్వ ప్రయాణికుల సంక్షేమమే ప్రధాని ధ్యేయ మన్నారు. ప్రధాని ఆశయాన్ని గుర్తు చేశారు. రాబోయే కాలంలో విమానాలకు ధీటుగా రైలే ్వల అభివృద్ధి జరుగుతుందన్నారు. ఇందుకు నిదర్శనమే వందేభారత్ రైలు అని పలువురు నేతలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బోయశాంత, మాజీ ఎమ్మెల్యే ప్రకాష్‌జైన్, బీజేపీ జిల్లా అధ్యక్షులు కునిగిరి నీలకంఠ, ప్రముఖ పారిశ్రామికవేత్త విట్టా రమేష్, ఆదోని రైలే ్వస్టేషన్ సభ్యులు విజయ్‌కృష్ణ, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ నాగరాజుగౌడ్, టీడీపీ భూపాల్‌చౌదరి, ఆదోని సబ్‌కలెక్టర్ శివ నారాయణశర్మ, డీయస్పీ శివనారాయణ, రైలే ్వ అధికారులు, గుంతకల్ డివిజన్ సీనియర్ డీఈ క్రిష్టప్ప, చీఫ్ ట్రావెలింగ్ టికెట్ ఇన్‌స్పెక్టర్ ప్రహ్లాద, కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ ఎస్‌ఎం బాషా, సూపర్‌వైజర్ త్రిభువన్, ఇంజనీర్లు తేజేశ్వరరెడ్డి, రైలే ్వ ఎస్ఐ గోపాల్, ఆర్‌పీఎఫ్ ఎస్ఐ లక్ష్మణ్, రైలే ్వ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.



సోమవారం ఉండవల్లిలో చంద్రబాబును కలిసిన ప్రతినిధులు

# టిడిపి అధినేత చంద్రబాబును కలిసిన ఎపియుడబ్ల్యూజె ప్రతినిధులు

### - సమస్యలపై వినతిపత్రం అందచేసిన జర్నలిస్టులు

**అమరావతి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీయూడబ్ల్యూజె (ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్) ప్రతినిధులు సోమవారం టిడిపి అధినేత చంద్రబాబును కలిశారు. జర్నలిస్టుల సమస్యలపై వినతిపత్రం అందించారు. అందులోని అంశాలను మేనిఫెస్టోలో చేర్చాలని కోరారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న వర్కింగ్ జరననలిస్టులందరికీ అక్రిడిటేషన్, వెల్ఫేర్ ఫండ్ పునరుద్ధరణ, విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులపై , మీడియా సంస్థలపై దాడులు అరికట్టాలని మహారాష్ట్ర తరహాలో ప్రత్యేక చట్టం, వర్కింగ్ జర్నలిస్టులకు ప్రమాద బీమా, నామమాత్రపు ధరకు ఇళ్ల స్థలాలు, హెల్త్‌కార్డుల పథకం పటిష్టత వంటి సుమారు 15 అంశాలతోకూడిన వినతి పత్రాన్ని అందజేశారు. గత టిడిపి ప్రభుత్వం అమలు చేసిన పథకాలను పునరుద్ధరించాలని కోరారు...జర్నలిస్టు యూనియన్ ప్రతినిధుల సమస్యలు విన్న చంద్రబాబు సానుకూలంగా స్పందించారు.. వైకాపా ప్రభుత్వం జర్నలిస్టులకు రద్దుచేసిన పథకాలను మళ్లీ ప్రవేశపెడతామని అన్నారు.. జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాకు స్వేచ్ఛాయుత వాతా వరణాన్ని కల్పిస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఎపియుడబ్ల్యూజె అధ్యక్షుడు ఐవి సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్, ఐజెయు జాతీయ కార్యదర్శి సోమసుందర్, చావా రవి తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక మానవత్వాన్ని పెంపొందించుకోవాలి

### -ఆస్ట్రేలియాలోని ఫ్లిండర్స్ యూనివర్సిటీ ప్రొఫెసర్ జిలియన్ డూలే

### - విసి ప్రొఫెసర్ రాజశేఖర్ అధ్యక్షతన ప్రారంభమైన మూడు రోజుల గ్లోబల్ సదస్సు




**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి 26,ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరిలో మానవతా విలువలు పెంపొ ందించుకునేలా సార్వత్రిక మానవత్వాన్ని చూపాలని ఆస్ట్రేలియాలోని ఫ్లిన్ డర్స్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ జిలియన్ డూలే అన్నారు. వర్సిటీ లోని సెంటర్ ఫర్ ఆస్ట్రేలియన్ స్టడీస్ విభాగం ఆధ్వర్యంలో యూజిసి సహకారంతో మార్జినాలిటి అండ్ మల్లికల్చరల్ లిటరరీ లాండ్ స్కేప్ నరేటివ్స్ ఫ్రమ్ ఆస్ట్రేలియా అండ్ ఇండియా" అనే అంశంపై మూడు రోజుల గ్లోబల్ సదస్సు సోమవారం లాంఛనంగా ప్రారంభమైంది.ప్రారంభ కార్యక్రమానికి సదస్సు డైరెక్టర్ విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ఆచార్య రాజశేఖర్ అధ్యక్షత వహించారు.ముఖ్యవక్త ప్రొఫెసర్ డూలే మాట్లాడుతూ సమాజంలో విద్వేషాలు,మారణకాండలు,జాతిపరంగా అనేక హింసలు జరుగుతూనే ఉన్నాయని వాటిని తొలగించి మానవత్వాన్న చూపాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిలో ఉండాలన్నారు.మరో కీలక వక్త అమెరికాలోని ఈస్ట్ కరోలైన యూనివర్సిటీ ప్రొఫెసర్ సియోడియల్ ఫ్రాంక్ హెచ్‌డిన మాట్లాడుతు బహుళ సాంస్కృతిక సమిళిత సమా.జాన్ని పెంపొందించడడానికి సంగీతం,డ్యాన్స్,కీలకపాత్ర పోషిస్తాయని వాటిల్లోకి నేడు క్రీడలు కూడా వచ్చాయన్నారు.సదస్సు డైరెక్టర్,విసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ మాట్లాడుతూ ప్రపంచంలోనే ప్రతి దేశంలో ఏదో ఒక ప్రాంతంలో అణగారిన వారు అణగదొక్కబడుతూనే ఉన్నారన్నారు.ఇందులో భారతదేశంలోని దళితులు,ఆస్ట్రేలియాలోని అబార్జినల్ ్స,న్యూజిలాండ్ లోని మావోరీస్,అమెరికాలోని నల్లజాతీయులు ఇలా చాలామంది వివక్షకు గురవుతూనే ఉన్నారన్నారు.ఢిల్లీ వర్సిటీకి చెందిన ప్రొఫెసర్ ఆర్కే ధావన్ మాట్లాడుతూ ఆస్ట్రేలియన్,ఇండియన్ సంస్కృతులు వారి జీవన విధానాల మధ్య సంక్లిష్టమైన సంబంధాన్ని వివరించారు.తమిళనాడు సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ ఆర్మ్‌స్ట్రాంగ్ మాట్లాడుతూ రెండు దేశాల జీవవైవిధ్యం,సహజ వనరులపై మరింత లోతైన అధ్యాయనాలు జరగాలని,ప్రోత్సహకాలు బలపడాలని సూచించారు. సిఓ2 ఉద్గా ్గరాలను తగ్ ్గంచడానికి పర్యావరణం,ఓజోన్ క్షీణత ప్రతికూల ప్రభావాలను ఎదుర్కొవడానికి పరస్పర సహకార ప్రయత్నాలు వివరించారు.మరో వక్తగా పాల్గొన్న కలకత్తాలోని యూనివర్సిటీ ఆఫ్ బుర్ద్వాన్ నుంచి వచ్చిన ప్రొఫెసర్ అంషుమన్ కర్ మాట్లాడుతూ ఆస్ట్రేలియా అధ్యయనాల పరిధిని విస ్తృతం చేసేలా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని సెంటర్ ఫర్ ఆస్ట్రేలియన్ స్టడిస్ చేస్తున్న పరిశోధనలు అభినందనీయమన్నారు.రెక్టార్ ప్రొఫెసర్ వరప్రసాదమూర్తి,రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.కరుణ,ఇంగ్లీష్ విభాగాధిపతి ప్రొపెసర్ జి.చెన్నారెడ్డి తదితరుల మాట్లాడారు.

# తెలుగు పద్య వైభవాన్ని చాటిచెప్పిన 'మాడుగుల'

### - శ్రీ దుర్గా సౌందర్యలహరి మహా శతావధానం కార్యక్రమంలో వక్తల ప్రశంసలు
### - అలవోకగా పూరణలందిస్తూ మన్ననలందుకున్న ద్విసహస్రావధాని మాడుగుల

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 26, ప్రభాత'వార్త' :** తెలుగుభాషకు స్వంతమైన అవధాన ప్రక్రియలో బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణిశర్మ తనదైన శైలిలో తెలుగు పద్యాన్ని, కవిత్వాన్ని కీర్తిపతాకగా నిలుపుతున్నారని వక్తలు ప్రశంసలందించారు. సోమవారం విజయవాడలో శ్రీ కనక దుర్గామల్లేశ్వర దేవస్థానం మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవదాయ శాఖ సంయుక్త నిర్వహణలో తుమ్మలపల్లివారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో ప్రారంభించిన శ్రీ దుర్గా సౌందర్యలహరి మహా శతావధానం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు, శాసనసభ్యులు మల్లాది విష్ణువర్ధన్ ప్రసంగిస్తూ తెలుగుభాషకు స్వంతమైన ప్రక్రియ అవధానం అని అటువంటి అవధాన విద్యకు బ్రహ్మశ్రీ నాగఫణిశర్మ కీర్తిపతాకంగా నిలుస్తున్నారంటూ కొనియాడారు. తెలుగు పద్యాన్ని, కవిత్వాన్ని రంగరిస్తూ నాగఫణిశర్మ చేసిన అవధానం తెలుగు పద్యాన్ని అమృతమయం చేస్తుందంటూ శ్లాఘించారు. ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ నాగఫణిశర్మ పద్యాలు తేనెల వాన కురిపిస్తాయన్నారు. సాహితీ విన్యాసంగా కాకుండా యువతరానికి వ్యక్తిత్వ వికాస సాధనంగా అవధానం ఉపయోగిస్తుందన్నారు. ప్రత్యేకించి యువతరం ఇటువంటి కార్యక్రమంలో పాల్గొని స్ఫూర్తి పొందాలని సూచించారు. నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ నాగఫణిశర్మ మహాశతావధానం ద్వారా విజయవాడ సాంస్కృతిక రాజధాని అనే పేరు శాశ్వతమవుతుందన్నారు. దేవస్థానం పాలక మండలి చైర్మన్ కర్నాటి రాంబాబు మాట్లాడుతూ ఇంద్రకీలాద్రిపై అమ్మవారికి పూజచేస్తున్న తీరులో ఐదు రోజులపాటు ఈ అవధాన సాహిత్య నివేదన ప్రక్రియ సాగుతుందన్నారు. ఈవో కెఎస్ రామారావు మాట్లాడుతూ అవధాన వాగ్గేయకారుడిగా నాగఫణిశర్మను వర్ణించారు. శతావధాని డా.పాలపర్తి శ్యామలానంద ప్రసాద్, ప్రముఖ జర్నలిస్ట్ మా శర్మ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ప్రారంభమైన అవధానంలో 30 మంది పృశ్చకులు అడిగిన దత్తపదులు, 15 మంది అడిగిన సమస్యలకు అవధాని అద్భుతమైన పూరణలు చేసి ఆహుతుల మన్ననలందుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన నృత్యనీరాజనంలో కళాకారిణిలు ప్రదర్శించిన నృత్యాలు వీక్షకులను అలరించాయి.



సహస్రావధానంలో పృశ్చకుల ప్రశ్నలకు పూరణలందిస్తున్న బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణి శర్మ

కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యు.దుర్గాప్రసాద్ పాల్గొని బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణిశర్మ ఆశీసు ్సలందుకున్నారు.

**- శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర ఆలయంలో మహాశివరాత్రి కళ్యాణోత్సవం :**

ఇంద్రకీలాద్రి దిగువ భాగమున మార్చి 8 నుండి 13 వరకు ధర్మరాజు ప్రతిష్టిత శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామివార్ల (పాత శివాలయం) ఆలయంలో నిర్వహించే మహాశివరాత్రి కళ్యాణోత్సవంలో మార్చి 8న మహాశివరాత్రి, 9న రథం ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించబడతాయి.

# ఖడ్గవలసలో వందతులాల బంగారం చోరీ!

**గరుగుబిల్లి, ఫిబ్రవరి 26 (పార్వతీపురం మన్యం జిల్లా) ప్రభాతవార్త :** పార్వతీపురం మన్యం జిల్లా గరుగుబిల్లి మండల పరిధిలోని ఖడ్గవలస కూడలి వద్ద భారీ దొంగతనం జరిగింది.ఇక్కడి మెయిన్



రోడ్డుకు ఆనుకుని ఉన్న రైస్ మిల్లు యజమాని కిమిడి శ్రీరామూర్తి ఇంటిలో తెల్లవారు ఝామున ఉదయం ఐదు గంటల సమయంలో చొరబడి దొంగతనం చేశారు. ఐదుగురు దుండగులు ఇంటిలో ప్రవేశించి సీసీ కెమెరాలను కట్ చేసి డివిఆర్ బాక్స్‌ను దొంగిలించి ఇంటిలో ఉన్న భార్యాభర్తలపై తెగబడ్డారు. ఇంటి యజమాని శ్రీరామ్మూర్తిని రెండు కోట్ల రూపాయలు ఇస్తావా లేదా అని, లేకపోతే నీ మిల్లు క్లోజ్ చేయమంటావా బెదిరించారు.అంతటితో ఆగకుండా వారి వద్ద నుంచి బీరువా తాళాలు లాక్కొన్ని బార్యా భర్తల నోటికి ప్లాస్టర్ అంటించడంతో పాటు పిడిగుద్దుల వర్షం కురిపించారు. శ్రీరామమూర్తి భార్య భాగ్యరత్నం దగ్గర ఇద్దరు దుండగులు, అలాగే కిమిడి శ్రీరామ్ మూర్తి దగ్గర ఒక దుండగుడు కాపలా ఉండి మిగిలిన ఇద్దరూ తాళాలుతో బీరువా తెరచి వంద తులాల బంగారం, యాభై వేల రూపాయల నగదును దొంగిలించి పరారయ్యారు.

ఈ విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు విచారణ ప్రారంభించారు. పాలకొండ డిఎస్పీ జీవి కృష్ణారావు ఆధ్వర్యంలో ఆరు బృందాలతో దర్యాప్తు చేస్తున్నారు. సినీ ఫక్కీలో జరిగిన ఈ సంఘటనతో పరిసర ప్రాంతాల ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.

కాగా ఈ సంఘటనకు సంబంధించిన కేసులో సిఐ కె.మురళీధర్‌తో పాటు గరుగుబిల్లి ఎస్.ఐ వైఅమ్మన్నరావుతో మరికొంత మంది పోలీసు సిబ్బంది దర్యాప్తు వేగవంతం చేశారు.

# రోడ్డు ప్రమాదంలో ముగ్గురు రైతులు దుర్మరణం

### మిర్చి అమ్ముకోవడానికి వెలుతూ ప్రమాదంలో అక్కడికక్కడే మృతి, మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

**పెద్దకడుబూరు,ఫిబ్రవరి 26,ప్రభాతవార్త** మండల పరిధిలో నాగలాపురం గ్రామానికి చెందిన రైతులు ఆదివారం తమ పొలాల్లో పండించిన బ్యాడిగి మిర్చిని అమ్మేందుకు టెంపోలో తీసుకెళ్లారు. అర్థరాత్రి దాటిన తర్వాత దావనగేరి సమీపంలో టెంపో బోల్తా పడడంతో టెంపోలో ఉన్న రైతులు మస్తాన్,పెద్ద యంకన్న,ఆటో ఈరన్నలు మిర్చిసంచుల కింద పడి ఊపిరి ఆడక తీవ్ర రక్తగాయాలతో అక్కడికక్కడే మృతిచెందారు. మరో ఇద్దరు రైతులు తీవ్ర గాయాలతో బయటపడగా వారిని హుటాహుటిన దగ్గరలో ఉన్న ఆసుపత్రికి తరలించారు. ఏడాది అంతా కష్టపడి అప్పులు చేసి పంటను కంటికి రెప్పలా కాచుకుని తీరా కోతకొచ్చిన సమయంలో చేనులో పండిన పంటను అమ్ముకోవడానికి మార్కెట్‌కు వెళ్లే సమయంలో ఇలా ఘోర రోడ్డు ప్రమాదం జరగడంతో రైతుల కుటుంబ సభ్యులు బోరున విలపించారు. గంటల వ్యవధిలోనే కళ్లెదుట ఉన్న తమ కుటుంబ సభ్యులు రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంపై మృతుల బంధువులు రోధిస్తున్న తీరు పలువురిని కంటతడి పెట్టించింది. ఈ ప్రమాదంలో గ్రామంలో ముగ్గురు రైతులు అక్కడికక్కడే మృతిచెందడమే కాకుండ మరో ఇద్దరు రైతులు తీవ్ర గాయాలతో ఆసుపత్రి పాలు కావడం పట్ల గ్రామంలో విషాద చాయలు అలముకున్నాయి. భూమినే నమ్ముకున్న రైతులు రోడ్డు ప్రమాదంలో మృతిచెందడం పట్ల వైసిపి,టిడిపి నాయకులు వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# చేసేదేమీ లేక చంద్రబాబుపై జగన్ విమర్శలు

### -టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి

**అమరావతి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి అధినేత చంద్రబాబు 14ఏళ్లు సిఎంగా చిత్తూరు జిల్లాకు ఏంచేశారన్నది ప్రజలందరికీ తెలుసు అని, కుప్పం ప్రజలు చంద్రబాబును 35ఏళ్లు ఓట్లు వేసి గెలిపించారంటే ఎంత అభివృద్ధి చేశారన్నది అర్థం చేసుకోవాలని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు.. చంద్రబాబు వయస్సుకు కూడాగౌరవం ఇవ్వకుండా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి కుప్పంపర్యటనలో మాట్లాడటం సబబు కాదని అన్నారు. తెదేపా హయాంలోన కుప్పం ప్రాంతానికి నీళ్లు వచ్చేలా 90శాతం హంద్రీనీవా పనులు పూర్తిచేశారన్నారు. మిగిలిన పదిశాతం పనులు పూర్తిచేయటానికి వైకాపా ప్రభుత్వానికి ఐదేళ్లు పట్టిందన్నారు.. కుప్పంకే కాదు, పులివెందులకు కూడా నీళ్ల ఇచ్చిన వ్యక్తి చంద్రబాబు అని అన్నారు.

# ఎపిపిఎస్సి గ్రూప్-2 ప్రిలిమినరీ పరీక్ష కీ విడుదల

**విజయవాడ,ఫిబ్రవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీపీఎస్సీ గ్రూప్-2 ప్రిలిమినరీ పరీక్ష కీ ని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సోమవారం విడుదల చేసింది.897 గ్రూప్-2 పోస్టు ఉద్యోగాల భర్తీకి సంబంధించి ఈ ప్రాథమిక కీ ని విడుదల చేసారు.నిన్న రాష్ట్ర వ్యాప్తంగా 1327 కేంద్రాల్లో ఈ పరీక్షలను నిర్వఇంచారు.పరీక్షలకు 4,63,517 మంది హాల్ టిక్కెట్లు డౌన్‌లోడ్ చేసుకున్నారు.వారిలో 4,04,037 మంది అంటే 87.17శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. పరీక్షలకు హాజరైన వారిలో ఎస్‌బిఐ పోవోస్ మెయిన్స్‌కు హాజరు కావాల్సి వుంది..వారికి ఎస్‌బిఐ మార్చి మొదటివారంలో జరిగే మెయిన్స్‌కు హాజరయ్యేందుకు అవకాశం కల్పించినట్లు సమాచారం.ఈ క్రమంలో 24గంటల లోపు వ్యవధిలోనే గ్రూస్-2 ప్రిలిమనరీ కీని ఏపీపీఎస్సీ విడుదల చేసింది. స్క్రీనింగ్ పరీక్షా ఫలితాలను ఐదు నుంచి ఎనిమిది వారాల్లో ప్రకటించే అవకాశం ఉందని ఏపీపీపీఎస్సీ అధికారులు వెల్లడించారు. ఏపీపీఎస్సీ గ్రూప్-2 మెయిన్ పరీక్షను జూన్,జూలై నెలల్లో నిర్వహించ అవకాశం ఉంది.ఈ ప్రాథమిక కీపై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే ఫిబ్రవరి27 నుంచి 29 వరకు ఆన్‌లైన్‌లో మాత్రమే సమర్పించాలని ఏపీపీఎస్సీ స్పష్టం చేసింది. పోస్టు/వాట్సప్/ ఎస్ఎంఎస్/ ఫోన్/ వ్యక్తిగతంగా సమర్పిస్తే పరిగణనలోక తీసుకోమని ఏపీపీఎస్సీ స్పష్టీకరించింది.

# సిఎం రెండు హెలికాప్టర్లను నిలుపుదల చేయాలి

### టిడిపి నేత అచ్చెన్నాయుడు

**అమరావతి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం జగన్ ఎన్నికల ప్రచారం కోసం రెండు హెలికాప్టర్‌లను అద్దెకు తీసుకోవటాన్ని నిలుపుదల చేయాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు లేఖ రాశారు.. ఒక్కో హెలికాప్టర్‌కు నెలకు రూ.1.92 కోట్లు చొప్పున రెండింటికీ రూ.3.84 కోట్లు ఖర్చు ప్రజాధనం వృధా చేస్తారా? అని పేర్కొన్నారు.. 2024 సాధారణ ఎన్నికల్లో జగన్‌రెడ్డి తన పార్టీ ప్రచారం కోసం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయటం దుర్మార్గం అని తెలిపారు..

ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన వెంటనే ఎన్నికల నియమావళి అమలులోకి వస్తుందన్నారు.. ఎన్నికల నియమాళిని అధికారంలో ఉన్న ఆపద్ధర్మ ప్రభుత్వం నిబద్ధతతో అమలు పర్చాలన్నారు.. ఎన్నికల నియమావళి ప్రకారం వాడరాదని తెలిపారు.

# శ్రీకాళహస్తిలో శివరాత్రి తిరునాళ్లకు ముస్తాబులు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి మహాశివరాత్రి తిరునాళ్ళకు ముస్తాబౌతుంది. ఈ నెల 13 నుంచి ప్రారంభమయ్యే ఉత్సవాల పనులు యుద్ధ ప్రాతిపదికపై సాగుతున్నాయి.ఇప్పటికే దేవస్థానం అధికారులు పనుల నిర్వహణలో తలమునకలై ఉన్నారు.ఇప్పటికే పనుల నిర్వహణ, ఇప్పటి వరకు జరిగిన పనులు చేపట్టాల్సిన పనులకు సంబంధించి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, ధర్మకర్తల మండలితో కలసి సమావేశం నిర్వహించి సూచించారు.కాగా జిల్లా కలెక్టర్, ఎస్‌పిలు సమీక్షించనున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు లక్షలాది మంది భక్తులు వస్తుంటారు. ఒక్క మహాశివరాత్రి పర్వదినాన మాత్రమే ఆలయంలో దర్శనాలు. మిగిలిన 12 రోజులు గ్రామోత్సవాలకే ప్రాధాన్యత. ఈ ఏడాది మహాశివరాత్రికి అధికారులందరూ కొత్త వారే. ఆలయ ఇఓ నాగేశ్వరరావు రెవెన్యూశాఖ నుంచి వచ్చారు. ఇక డివైయస్‌పి ఉమామహేశ్వరరెడ్డి కొత్తే. ఇక శ్రీకాళహస్తి వన్‌టౌన్ సిఐ నరసింహారావు కొత్తవారే.జిల్లాలో పరిస్థితి పరిశీలిస్తే జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ. ఎస్‌పి మల్లికా ఖార్గే కూడా కొత్తవారే.మహాశివరాత్రి అంటే అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తే విజయవంతం అవుతుంది.ఇప్పటికే జిల్లా, స్థానిక అధికారులతో సమీక్షలు జరిపి ఉండాలి.కానీ మరో మూడు రోజుల్లో సమావేశాలుంటాయని చెబుతున్నారు.



కొత్తగా రూపుదిద్దుకుంటున్న ధూర్జటి కళాప్రాంగణం

**ఏర్పాట్లతో తలమునకలు:** ఈ మేరకు ఆలయ ఇఓ వియస్ నాగేశ్వరరావు కొత్తగా వచ్చారు. వచ్చినప్పటి నుంచి ఆయన మహాశివరాత్రి ఏర్పాట్లును తమ సిబ్బందితో అమలు చేస్తున్నారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు కొత్త అయినా ఆయనా రేయింబవళ్ళు నిద్రాహారాలు మాని పరుగులు తీస్తున్నారు. పనులు పూర్తి కావాలని ఇంజనీరింగ్ అధికారులు పరుగులు తీస్తున్నారు. భక్తుల బస సదుపాయాలకు, సాంస్కృతిక వేదిక రూపకల్పనతో పాటు పార్కింగ్, సిసి కెమెరాల ఏర్పాటు, స్వర్ణముఖి నదిలో భక్తులకు స్నానాలకు ఏర్పాట్లు చేస్తున్నారు. గతంతో పోల్చుకుంటే ఈ ఏడాది పనుల్లో వేగం పెరిగింది. ఇప్పటికే దాదాపు పనులు సగం పూర్తి కావచ్చాయి. గతంలో పని చేసిన ఇఓల హాయం కన్నా ప్రస్తుత ఇఓ హయాంలో ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది వేగంగా పనుల నిర్వహణలో చొరవ చూపుతున్నారు. ఓ వైపు దాతలతో చర్చించుకుంటూ పనులు చేస్తున్నారు. 13రోజుల పాటు జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు చురుగ్గా సన్నాహాలు చేపట్టారు. : శ్రీకాళహస్తీశ్వరుని బ్రహ్మోత్సవాల్లో ఈ ఏడాది కొత్తదనంగా ఉండాలని ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సారధ్యంలో కసరత్తు చేస్తున్నారు. ఆలయంలో ఉత్సవాల నిర్వహణలో ఎంతో ఆపార అనుభవం ఉన్న ఎఇఓలతో పర్యవేక్షిస్తున్నారు. సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాటులో కొత్త కళాకారుల్ని ఆహ్వానించుటకు తీర్మానించారు.ఉత్సవంలో ప్రధాన ఐదురోజుల్లో పంచవాయిద్యాలు, హైదరాబాదు బ్యాండు మేళాలు, ఇంద్రజాల ప్రదర్శనలు,బుట్టబొమ్మలు, కీలు గుర్రాలు, కరగాటం,గోవిందం గొడుగులు, భజన బృందాలు,పండరి భజనలు, కోలాటాలు ఏర్పాటు చేశారు.

# ఎన్నికల స్టంట్‌లో భాగమే కుప్పంలో జగన్‌రెడ్డి తిప్పలు

### టిడిపి సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమా



**అమరావతి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త ప్రతినిధి:** కుప్పంలో జగన్‌రెడ్డి అబద్ధాలు, అసత్యాలతో బడాయి ప్రకటనలు చేస్తున్నారని, కుప్పంకు నీళ్లు తెచ్చానని గొప్పలు చెప్పుకుంటున్నారని తెదేపా సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అనాననరు.. 672 కి.ఈమ హంద్రీనీవా పనులు చేశానని సిగ్గులేకుండా జగన్‌రెడ్డి ఎలా మాట్లాడతారని ప్రశ్నించారు..సోమవారం టిడిపి జాతీయ కార్యాలయంలో దేవినేని మీడియాతో మాట్లాడారు.. 13శాతం పెండింగ్ పనులు చేయటానికి 57 నెలల కాలం పట్టిందా? అని ప్రశ్నించారు. కుప్పం బ్రాంచ్ కెనాల్ మీద రూ.30 కోట్లు పనులు చేసి డబ్బా కబుర్లు చెబుతున్నారని దుయ్యబట్టారు.. కుప్పం బ్రాంచ్ కెనాల్ చంద్రబాబు హయాంలో 87శాతం పనులు పూర్తిచేస్తే, మిగిలిన పనులు పూర్తిచేయలేని అసమర్ధ సిఎం జగన్ అని అన్నారు.. రూ.3వేల కోట్లకు ఖర్చుచేసి అవుకు టన్నెల్ పనులు పూర్తిచేసి పులివెందులకు నీళ్లిస్తాననే హామీని చంద్రబాబు నిలబెట్టుకున్నారని తెలిపారు. చంద్రబాబునాయుడుని తిట్టాలనే ఉద్ధేశ్యంతో కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులు 57నెలలు పక్కనపెట్టారన్నారు.. పనులు చేసిన కాంట్రాక్టర్, ఏజెన్సీలపై కక్షపూరితంగా వ్యవహరించారని అన్నారు. ఎన్నికల్లో ఓట్లు దండుకోవాలనే ప్రయత్నంలో భాంగా హంద్రీనీవా కాలువకు నీళ్లు తేవటం చేతగాక, కర్నూలు, అనంతపురం, చిత్తూరు తాగటానికి హంద్రీనీవా నీళ్ల తేలేని సిఎం జగన్ అని అన్నారు.అయిదేళ్ల టిడిపి హయాంలో రూ.68,293 కోట్లు జీతభత్యాలు, పెండింగ్ బిల్లులు రూ.3వేల కోట్లు పోతే, రూ.22,106కోట్లు మాత్రమే ఖర్చుచేశారన్నారు.

# సుప్రీంకోర్టులో చంద్రబాబు బెయిల్ రద్దు పిటిషన్ విచారణ వాయిదా !

**విజయవాడ,ఫిబ్రవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబుకు సుప్రీం కోర్టు సోమవారం స్వల్ప ఊరటను కల్పించింది. ఈ కేసులో చంద్రబాబుకు మంజూరు చేసిన బెయిల్ రద్దు చేయాలంటూ ఏపీ సీఐడీ వేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను విచారించిన జస్టిస్ బేలా ఎం.త్రివేది,జస్టిస్ పంకజ్ మిట్టల్ ధర్మాసనం తదుపరి విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది. ఎన్నికల వ్యవహారాల్లో ఫుల్‌బిజీగా ఉన్న చంద్రబాబుకు విచారణ వాయిదా పడటం ఈ సమయంలో కొంత మేరకు ఊరటగా నిలిచిందంటున్నారు.స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబును నిందితునిగా ఏపీ సీఐడీ పేర్కొంది.గత ఏడాది సెప్టెంబర్‌లో చంద్రబాబును అరెస్ట్ చేసారు.ఆ తరువాత చంద్రబాబుకు విజయవాడలోని ఏసీబీ కోర్టు రాజమండ్రి కేంద్ర కారాగారంలో జ్యూడిషియల్ రిమాండ్‌ను విధించింది. ఈ క్రమంలో ఆయన రాజమండ్రి సెంట్రల్ జైలులో ఆయన రిమాండ్ ఖైదీగా ఉన్నారు.ఇదే సమయంలో ఆయన బెయిల్ కోసం ఏపీ హైకోర్టును ఆశ్రయించారు.ఈ క్రమంలో తొలుత హైకోర్టు ఆయన బెయిల్ మంజూరు చేయలేదు.తదుపరి ఆయన ఆరోగ్య కారణాలతో బెయిల్ ఇవ్వాలని హైకోర్టును తన న్యాయవాదులను అభ్యర్థించరు.దాంతో ఆయనకు తాత్కాలిక బెయిల్ మంజూరు చేసారు.తరువాత హైకోర్టు ఆయనకు రెగ్యూలర్ బెయిల్‌గా మార్చింది. దీంతో చంద్రబాబు బెయిల్‌ను రద్దు చేయాలంటూ ఏపీ సీఐడీ సుప్రీం కోర్టులో పిటిషన్ వేసింది.దీనిపై ఇప్పటికి పలు మార్లు విచారణ వాయిదా పడుతూ వచ్చింది.నేడు దీనిపై తుది విచారణ జరుగుతుందని భావించినప్పటికి సుప్రీం కోర్టు మూడు వారాలు విచారణను వాయిదా వేసింది.

# ఎనిమిది మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు

**విజయవాడ,ఫిబ్రవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ స్పీకరు తమ్మినేని సీతారామ్ 8మంది ఎంఎల్‌ఏలపై అనర్హత పిటిషన్ తీసుకున్నట్లు సమాచారం వైకాంగ్రెస్ ఫిర్యాదుపై ఉండవల్లి శ్రీదేవి,ఆనం రామనారాయణరెడ్డి.కొటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, మేకపాటి భాస్కరరెడ్డిలపై సమగ్ర విచారణ,వారిపై చీఫ్‌విఫ్ ఇచ్చిన ఫిర్యాదులోని అంశాల ఆధారంగా స్పీకరు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

అదే విధంగా టీడీపీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కరణం బలరామం..వల్లభనేని వంశీ, మద్దాలగిరి,. వాసుపల్లి గణేష్ అనర్హత వేటు వేసినట్లు సమాచారం.ఇందుకు సంబంధించి అధికారిక ప్రకటన ఈ రాత్రికే విడుదల కావొచ్చు అంటున్నారు.

27-2pg7exHMNWJQE.qxd:27-2pg7exHMNWJQE.qxd 01/01/01 7:41 AM Page 1



## జిహెచ్ఎంసిని సందర్శించిన కేరళ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్లు, చైర్మన్ల బృందం



కేరళ బృందంతో మాట్లాడుతున్న కమిషనర్ రోనాల్డ్‌రోస్

**హైదరాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** హైదరాబాద్‌నగరానికి గ్రీన్‌అండ్ క్లీన్‌సిటీగా రూపొందించ డానికి ప్రత్యేక దృష్టిసారించి ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. కేరళా రాష్ట్రం మున్సిపల్ మేయర్లు, మున్సిపల్ చైర్మన్‌లు మొత్తం 58మంది బృందం జిహెచ్ఎంసిలో అమలు చేస్తున్న బెస్ట్ ప్రాక్టీసెస్‌పై అధ్యయనం చేయడానికి సోమవారం హైదరాబాద్ వచ్చారు. ఈసందర్భంగా జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, కమిషనర్ రోనాల్డ్‌రోస్‌ను మర్యాదపూర్వంగా కలిశారు. జిహెచ్ఎంసిలో అమలు చేస్తున్న కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భగా మేయర్ మాట్లాడుతూ హైదరాబాద్ నగర అభివృద్ధికి పారిశుద్ధ్యం నిర్వహాణతోపాటు పచ్చధనాన్ని పెంచడం, టౌన్‌ప్లానింగ్, క్లీన్‌అండ్ గ్రీన్ సిటీగా రూపొందించే దిశగా చర్యలు చేపట్టి అందులో సత్ఫలితాలు సాధిస్తున్నామన్నారు. ఈసందర్భంగా నగర అభివృద్ధికి చేపట్టిన కార్యామాలతోపాటు సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్రాజెకనస్ట నిర్వాహణ, ఇంటింటికి చెతనత సేకరణ, సిఅండ్‌డి వేస్ట్ ప్రాసెసింగ్ ప్లాంట్లు ,వేస్ట్ రీసైక్లింగ్ మెటిరియల్ తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

## సముద్రంలోకి వెళ్లి పూజలుచేసే మోడీకి మణిపూర్ వెళ్లడానికి సమయం లేదా? : విహెచ్




**హైదరాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సముద్రంలోకి వెళ్లి పూజలు చేయడానికి టైం ఉంది కానీ మణిపూర్ వెళ్ళడానికి టైంలేదు అని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు విమర్శించారు. గాంధీభవన్‌లో సోమ వారం ఆయన మీడియాతో మాట్లాడుతూ దేవుడిపేరుతో ఓట్లు సంపాదించాలని బిజెపి ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. మోదీ మణిపూర్ వెళ్లి అక్కడ జరిగిన మారణహోమం పరి శీలించి బాధితులను ఆదుకోవాలి, బాధ్యులను శిక్షించాలని కోరారు. సార్వత్రిక ఎన్నికలలో ఖమ్మం నుంచి పోటీచేసి తీరుతానని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు ప్రకటించారు. నాకంటే ఎక్కువ కష్టపడ్డవాళ్లు ఉన్నారా? రేవంత్‌పై నాకు నమ్మకం ఉంది. నేనేం తప్పుచేశాను నన్ను ఎందుకు పక్కనపెట్టారని ప్రశ్నిస్తున్నారు. కొత్తగా వచ్చినవాళ్ళు టికెట్టు అడిగితే నాలాంటి సీనియర్ల పరిస్థితి ఏమిటని ఆయన గళమెత్తారు.

## ముగ్గురు ఐపిఎస్‌ల బదలీ

**మల్టీ జోన్-1 ఐజిగా రంగనాథ్, ఆర్గనైజేషన్స్ ఐజిగా విశ్వప్రసాద్, టి.నాబ్ ఎస్‌పిగా శరత్‌చంద్ర పవార్**

**హైదరాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ముగ్గురు ఐపిఎస్ అధికారులను బదిలీ చేస్తూ సోమవారం ఆదేశాలు జారీ చేసింది. హైదరాబాద్ నగర పోలీ సు విభాగంలో ట్రాఫిక్ చీఫ్‌గా వున్న విశ్వప్రసాద్‌ను డిజిపి కార్యాలయంలో ఆర్గనైజేషన్స్ ఐజిగా బదిలీ చేశారు. దీంతో పాటు సిటీ పోలీసు విభాగంలో క్రైం అండ్ సిట్ అదనపు పోలీసు కమిషనర్‌గా వున్న ఏ.వి రంగనాథ్‌ను మల్టీ జోన్ 1 ఐజిగా నియమించారు. ఈ పోస్టు రెండు నెలలుగా ఖాళీగా వుంది. ఇంతకు ముందు ఇక్కడ పని చేసిన షా నవాజ్ ఖాసీం సిఎం రేవంత్ రెడ్డి పేషీకి బదిలీ అయిన తరువాత ఎవరినీ నియమించలేదు. మల్టీ జోన్ 2 ఐజిగా వున్న సుధీర్ బాబు ఈ బాధ్యతలను నిర్వహించసాగారు. కాగా టి.నాబ్ ఎస్‌పిగా నగర పోలీసు విభాగంలోని సెంట్రల్ జోన్ డిసిపిగా వున్న శరత్‌చంద్ర పవార్‌ను నియమించారు. సిటీ ట్రాఫిక్ చీఫ్‌గా వున్న విశ్వప్రసాద్, క్రైం అండ్ సిట్ అదనపు పోలీసు కమిషనర్ రంగనాథ్, సెంట్రల్ జోన్ డిసిపి శరత్‌చంద్ర పవార్‌లు రెండు నెలల క్రితమే నియమితులు కాగా అంతలోనే వా రిని సర్కారు బదిలీ చేసింది. ఎన్నికల నిబంధనల మేరకు రంగనాథ్, విశ్వప్రసాద్‌లు చాలాకాలంగా హైదరాబాద్‌లో పనిచేస్తుండడంతో బదిలీ అయినట్లుగా తెలిసింది. అయితే పవార్ హైదరాబాద్‌లో తొలిసారిగా వచ్చారు. ఆయన బదిలీ వెనుక కారణాలు తెలియరావడం లేదు. కాగా విశ్వప్రసాద్, రంగనాథ్, శరత్‌చంద్ర పవార్ స్థానాల్లో ఇంకా ఎవరినీ నియమించలేదు.

## మెడికల్ వాల్యూ టూరిజం కేంద్రంగా హైదరాబాద్

**మెడికల్, పారామెడికల్ పూర్తిచేసిన అభ్యర్థులకు వెస్టన్ ఆస్ట్రేలియాలో ఉద్యోగ అవకాశాలు**

**వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ**

**హైదరాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరం మెడికల్ వ్యాల్యూ టూరిజం డెస్టినేషన్‌గా ప్రసిద్ది చెందిందని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. రాష్ట్రంలో మెడికల్ అండ్ పారామెడికల్ కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులకు వెస్టన్ ఆస్ట్రేలియాలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేలా.. గవర్నమెంట్ ఆఫ్ వెస్టన్ ఆస్ట్రేలియా హెల్త్ మినిష్టర్ అంబర్- జడ్ సండర్సన్‌తో చర్చలు జరిపినట్లు మంత్రి తెలిపారు. ఇందుకు సంబంధించిన చర్చలు సోమవారం హైదరాబాద్‌లో జరిగినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డఇ అధ్వర్యంలో డాక్టర్ కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ ద్వారా నాణ్యమైన వైద్య విద్యను అందిస్తున్నామని మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. రాష్ట్రంలో ప్రతి ఏటా 8515 మెడికల్ గ్రాడ్యుయేట్, 6880 మంది నర్సింగ్ గ్రాడ్యుయేట్స్‌తోపాటు 22,970 మంది పారామెడికల్ కోర్సులను విజయవంతంగా పూర్తి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అధ్వర్యంలో తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిటిటెడ్(టామ్‌కామ్) ద్వారా నర్సింగ్, పారామెడికలన కోర్సులు పూర్తి చేసిన వారికి



ప్రొఫెషనల్స్‌గా శిక్షణ ఇచ్చి వరు ప్రపంచంలో ఎక్కడైనా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందడానికి చర్యలు తీసుకుంటున్నట్టు మంత్రి తెలిపారు.

## మోడీ, అమిత్‌షా ముద్దులబిడ్డ కెసిఆర్!

**ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి తగినవాడు.. ఆయన చేతిలోనే నా భవిష్యత్**

**బిఆర్ఎస్, బిజెపి డ్రామాలకు అంతమే లేదు**

**కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ అద్దంకి దయాకర్**

**హైదరాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** మోడీ అమిత్‌షాల ముద్దుల బిడ్డ కెసిఆర్ అని తెలంగాణకు ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి తగిన వ్యక్తి అని కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ అద్దంకి దయాకర్ అన్నారు. సోమవారం ఆయన గాంధీభవన్‌లో మీడియాలో మాట్లాడుతూ బిఆర్ఎస్ బిజెపి రెండు పార్టీల డ్రామాలకు అంతంలేకుండా పోతున్నదని ఆయన ఆరోపించారు. లిక్కర్ డ్రామాతో బిజెపి లబ్ధిపొందాలని చూస్తున్నదని ఆయన అన్నారు.కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉన్న పార్టీలపై బిజెపి దాడి చేస్తుందని దయాకర్ మండి పడ్డారు. ప్రతిది తమకు అనుకూలంగా మార్చుకోవాలనే ప్రయత్నంలోబిజెపితో జోడి కట్టి బిఆర్ఎస్ అంతర్థానం అయ్యే పరిస్థితి వచ్చిందని దయాకర్ తెలిపారు. కవిత రూపంలో బిఆర్ఎస్‌ను బిజెపి బెదిరిస్తున్నదని ఆయన అన్నారు. కవితను నోటిసులు ఇస్తున్నారు కరెక్టేనని ఎందుకు లెఫ్టినెంట్ గవర్నర్‌ను కేసు నుంచి తప్పించారన్నారు. మా అలయెన్స్‌ను విచ్చినం చేసే కుట్ర బిజెపి చేస్తోందని ఆయన ఆవేదన చెందారు. కవితకు నోటిసులుఇచ్చారని అయితే కేజ్రీవాల్‌ను టార్గెట్ చేస్తున్నారన్నారు. బిజెపి బిఆర్ఎస్ బలపడేందుకు కుట్రలు చేస్తున్నాయని అన్నారు. కవిత అరెస్టు పేరుతో గతంలో హైడ్రామ చేశారన్నారు. కిషన్‌రెడ్డి కెసిఆర్‌కు అనుకూలంగా ఉంటారనిఆయన అన్నారు. అందుకే బండి సంజయ్‌ను మార్చారన్నారు. హేమంత్‌సోరెన్ కూడా దర్యాప్తు సంస్థలకు లేఖ రాశారని సోనియా రాహుల్ లను కూడా దర్యాప్తు సంస్థలు వదలలేదన్నారు. కవిత లేఖరాయగానే కవితకు ఎలా సాధ్యం అవుతుందని,నిజమైన అవినీతి పరులను బిజెపి నేతలు దాస్తున్నారని ఆరోపించారు. కెసిఆర్‌పై కేంద్రం ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆయన ప్రశ్నించారు.కెసిఆర్‌ను కాపాడింది బిజెపి అని ఆయన అన్నారు. అసెంబ్లీ ఎన్నికలప్పుడు తుంగతుర్తి టికెట్టు అడిగానని మళ్ళీ పార్టీనినేను ఏమీ అడగలేదని పార్టీ నిర్ణయమే నాకు శిరోధార్యమని దయాకర్ అన్నారు. కాంగ్రెస్ అమ్ములపొదలో దయాకర్ అనే ఒక ఆయుధం ఉందని పార్టీ ఎలా వినియోగించుకోవాలో ఎప్పుడు వినియోగించుకోవాలో తెలుసఅని నాకు మంచి అవకాశం వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు.రేవంత్‌రెడ్డి ఏఐసిసి అదిష్ఠానం చేతిలో నా భవిష్యత్ ఉందని ఆయన చెప్పుకొని సమాధానపరుచుకున్నారు.

## దేశంలో రెండు, మూడుకులాల చేతుల్లోనే ప్రజాస్వామ్యం

**బహుజనులు ఐక్యంగా ఉంటేనే రాజ్యాధికారం సాధ్యం**

**ఎసిబి రిటైర్డ్ డిజి, బిఎస్పీ ఎపి కోఆర్డినేటర్ పూర్ణచందర్‌రావు**

**హైదరాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** దేశంలో రెండు, మూడు కులాల చేతుల్లోనే ప్రజాస్వామ్యం బందీ అయిందని అన్ని రంగాల్లో ఆయా కులాలదే పెత్తనం నడుస్తుందని ఏసిబి రిటైర్డ్ డైరెక్టర్ జనరల్, బిఎస్పీ ఏపీ కోఆర్డినేటర్ పూర్ణచందర్‌రావు అన్నారు. మేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బిసిసమాజ్-మహాత్మాజ్యోతిభాపూలే ఫౌండేషన్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో శాలివాహన (కుమ్మర) రాజకీయ నాయకుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిం చారు. దీనికి పూర్ణచంద్రరావు ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజనులందరూ ఐక్యంగా ఉంటేనే రాజ్యాధికారం సాధ్యమవుతుందన్నారు. దేశ జనాభాలో నూటికి 80శాతం ఉన్నప్పటికీ అందరం వేర్వేరు కులాల పేరుతో ఉండటం వల్ల ఐక్యత సాధించలేకపోతున్నామన్నారు. దేశంలని రెండుమూడు కులాలను ప్రజాస్వామ్యాన్ని తమ పట్టులో పెట్టుకున్నాయని ఎస్సీ,ఎస్టీ,బిసిల పాస్‌వర్డ్, పిన్‌నెంబరున్న వారి చేతుల్లోనే ఉన్నాయన్నారు. ఉత్పత్తి కులాలైన ఎస్సీ,ఎస్టీ ,బిసి వర్గాల పేరిట వచ్చే వేలాది కోట్ల నిధులు దోచుకుతింటున్నారని ఇక నుంచి మన ఓటుబ్యాంకును మనవే వినియోగించుకోవాలన్నారు. రాష్ట్రాల్లో ప్రజాస్వామ్యం బాగుపడాలంటే పాలన బహుజనుల చేతుల్లోకి రావాలని అప్పుడే రాజ్యాధికారం కల సాధ్యమవుతుందన్నారు. తాను చదువుకుని డిజిస్థాయికి ఎదిగానంటే మహాత్మాజ్యోతిరావుపూలే, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్ఫూర్తినే కారణమన్నారు. బహుజనులందిరినీ ఐక్యం చేయాలన్న ఉద్దేశ్యంతోనే తాను బిఎస్పీలో చేరానని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌తో కలిసి రెండు రాష్ట్రాల్లో పర్యటించి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈసందర్భంగా బిసిసమాజ్ అధ్యక్షులు సంగెం సూర్యారావు, మహాత్మాజ్యోతిభాపూలే ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రవిశంకర్‌ల ఆధ్వర్యంలో పూర్ణచంద్రారావును ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో బిసి కళామండలి అధ్యక్షులు రామలింగం, శ్రీశైలం అన్నదాన సంత్రం అధ్యక్షులు బండారఉ బిక్షపతి, మల్లె రఘునాథం తదితరులు పాల్గొన్నారు.

## అటవీ ఉత్పత్తులను ప్రోత్సహించాలి

**మంత్రి కొండా సురేఖ**

**హైదరాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** స్వచ్ఛత కలిగి ఉండే అటవీ ఉత్పత్తులను ప్రోత్సహించాల్సిన బాద్యత ప్రతి ఒక్కరిపై ఉందని అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. అటవీ కళాశాల, పరిశోధనా సంస్థ ఆధ్వర్యంలో శాస్త్రీయంగా పెంచుతున్న తేనెటీగల కేంద్రంలో తయారు చేసిన ఆర్గానిక్ తేనెను మంత్రి కొండా సోమవారం అరణ్య భవన్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సేంద్రీయ ఉత్పత్తులను ప్రోత్సహించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రైతులకు తేనెటీగల పెంపకం, ఆదాయ అభివృద్ధిపై శిక్షణను ఇచ్చేందుకు హైదరాబాద్ శివారు ములుగులో ఉన్న ఫారెస్ట్ కాలేజీలో ప్రత్యేక తేనెటీగల పెంపకం, ఉత్పత్తి కేంద్రాన్ని నెలకొల్పారు. రైతులతో పాటు ఔత్సాహిక వ్యాపారులు, స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులు, మహిళలకు తేనెటీగల పెంపకంపై వారం రోజుల శిక్షణా కార్యక్రమాలను ఫారెస్ట్ కాలేజీ అందిస్తున్నది. ఈ సెంటర్ ఆధ్వర్యంలో పూర్తి సేంద్రీయ పద్దతులలో అభివృద్ధి చేసిన తేనెను వైల్డ్ ఫ్లేవర్స్ బ్రాండ్




పేరుతో ఫారెస్ట్ కాలేజీ అందుబాటులోకి తెస్తున్నది. ములుగు ఫారెస్ట్ కాలేజీలో త్వరలో ఒక తేనె విక్రయ కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు డీన్ ప్రియాంక వర్ఘీస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి వాణి ప్రసాద్, పీసీసీఎఫ్ డోబ్రియాల్ తదితరులు పాల్గొన్నారు.

## 25వేల టీచర్ పోస్టులకు మెగాడిఎస్సీ ప్రకటించాలి

**సిఎం రేవంత్‌రెడ్డికి ఎంపి ఆర్.కృష్ణయ్య వినతి**

**విద్యా శాఖ కమిషనరేట్‌ను ముట్టడించిన నిరుద్యోగులు**

**హైదరాబాద్ (సైఫాబాద్), ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం మెగా డిఎస్సీ ప్రకటించి 25 వేల టీచర్ పోస్టులను భర్తీ చేయాలని, అలాగే టెట్‌కు పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ఆనేక మంది నిరుద్యోగులు సోమవారం సైఫాబాద్‌లోని విద్యా శాఖ కమీషనర్ కార్యాలయాన్ని ముట్టడించారు. రాష్ట్ర నిరుద్యోగ జెఎసి ఆధ్వర్యంలో జరిగిన ఈ ముట్టడి కార్యక్రమంలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన నిరుద్యోగులు పాల్గొన్నారు. ఆ ఆందోళనకు జెఎసి ఛైర్మన్ నీల వెంకటేష్ నాయకత్వం వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ప్రసంగిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మెగా డిఎస్సీ ప్రకటించడం హర్షించదగ్గ విషయమని కాని టెట్‌కు కూడా నోటిఫికేషన్ విడుదల చేయాలని, టీచర్ పోస్టుల సంఖ్య విషయంలో అధికారులపై ఆధారపడకుండా నిరుద్యోగ సంఘాలు, ఉద్యోగ సంఘాలతో సమావేశం జరిపి చర్చలు చేపట్టాలని, మెగా డిఎస్సీ ప్రకటించక ముందే వారితో చర్చలు జరపాలని కోరారు. 10, 11 వేల టీచర్ పోస్టులు మాత్రమే భర్తీ చేస్తామని అధికారులు ప్రకటిస్తున్నారని, కాని ఇది సరికాదని, పిఆర్‌సి కమిటి రిపోర్టులో పేర్కొన్న విధంగా 25 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటిని భర్తీ చేయాలని, అలాగే పది వేలమంది సెకండరీ గ్రేడ్ టీచర్ల పోస్టులు భర్తీ చేయాలని ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. స్కూల్స్‌లో టీచర్లు లేక ఖాళీ కుర్చీలు వెక్కిరిస్తున్నాయని, పిల్లలకు పాఠాలు చెప్పే టీచర్లు కరువైనారని, ఇలా అయితే రాష్ట్రం విద్యలో ఎలా అభివృద్ధి చెందుతుందని ఆయన ప్రశ్నించారు. తక్షణమే మెగా డిఎస్సీని ప్రకటించి 25 వేల టీచర్ పోస్టులను భర్తీ చేయాలని, ఈ విషయంలో సిఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ ముట్టడి కార్య క్రమంలో నీల వెంకటేశ్‌తోపాటు బిసి నాయకులు రాజేందర్, అనంతయ్య, పి.సుధాకర్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


ముట్టడి కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ఎంపి ఆర్.కృష్ణయ్య

## లంకె బిందెల్లాంటి తెలంగాణ అప్పులకుప్ప

**మతితప్పి మాట్లాడుతున్న కెటిఆర్ : ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**హైదరాబాద్, ఫిబ్రవరి 26,ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికలలో బిఆర్ఎస్‌నేతలకు కర్రుకాల్చి వాత పెట్టినా బుద్ధిరాలేదు లంకెబిందెలాంటి తెలంగాణు అప్పల కుప్పగా చేశారు అని తెలంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విమర్శించారు. సోమవారం అసెంబ్లీ మీడియా పైంట్ వద్ద ఆయన మాట్లాడుతూ నాగర్‌కర్నూల్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి కెటిఆర్ వ్యాఖలు ఆయన ఖండించారు.రైతు బిడ్డ రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం కెటిఆర్ జీర్ణించు కోలేపోతున్నారు. ఆయన తీరు మార్చుకోకపోతే ప్రజలు తరిమికొడుతారని హెచ్చరించారు. పదేళ్ళు నిరుద్యోగ భృతి ఇవ్వలేదని అనేక హామిలు అమలు చేయలేదని అన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ ఆర్థిక వ్యవస్థను సరిచేసేందుకు నాటి ప్రధాని పివినర్సిహరావులా అహర్నిశలు కష్టపడుతున్నారని చెప్పారు. కెటిఆర్ ఉనికి కాపాడుకోవడానికి సిఎంపై విమర్శలు చేస్తున్నారని మండి పడ్డారు కృష్ణా జలాలు రాయలసీమకు ధారదత్తం చేసిన పాపం మీదికాదా కెఆర్ఎంబికి అప్పగించాలనే కుట్ర మీదికాదా అన్ని ప్రశ్నించారు. కాళేశ్వరంలో భారీ అవినీతి జరిగింది అందుకే కూలిపోయింది ఇంకోసారి అవినీతిపరులైన మీరు రేవంత్‌రెడ్డిపై అవాకులు చెవాకులు విసిరితే తాట తీస్తామని హెచ్చరించారు.

## రైతుల అణిచివేతకు పాల్పడుతోన్న మోడీ సర్కారు

**సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ ఆరోపణ**

**హైదరాబాద్ (సైఫాబాద్), ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** తమ పంటకు కనీస మద్దతు ధర ఇవ్వాలని కోరుతూ ఢిల్లీలో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న రైతులపై మోదీ ప్రభుత్వం క్రూరమైన అణిచివేతకు పాల్పడుతున్నదని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ ఆరోపించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతుల బాధలపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని అగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు నిరసనగా మోదీ ప్రభుత్వం, భారీ పోలీసులు, సైనిక అణిచివేతను నిరసిస్తూ సోమవారం ఆనేక మంది సిపిఐ కార్యకర్తలు లిబర్టీ చౌరస్తా నుంచి ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వరకు భారీగా ప్రదర్శన నిర్వహించారు. అనంతరం అక్కడ నారాయణ, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి ప్రసంగిస్తూ రైతుల ఆందోళనలను అణిచివేయాలని మోదీ ప్రభుత్వం కృతనిశ్చయంతో ముందుకు సాగుతున్నదని, పోలీసులతో పాశవికంగా దాడులు చేయిస్తూ హత్యాకాండలకు పాల్పడుతున్నదని ధ్వజమెత్తారు. పంజాబ్-హర్యానా రాష్ట్రాల సరిహద్దులలో నిరసన తెలుపుతున్న రైతులపై జరిగిన పోలీసు కాల్పులలో యువ రైతు శుభకరణ్‌సింగ్ మృతి ఘటనపై కేంద్ర ప్రభుత్వంపై హత్యాకేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. రైతులు అధాయాన్ని రెట్టింపు చేస్తానని ప్రకటించిన ప్రధాని తప్పుడు వాగ్దానాలు చేసి రైతులను ముంచారని, రైతు వ్యతిరేక చట్టాలను ఉపయోగిస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఇ.టి.నర్సింహ, పశ్య పద్మ, శంకర్, బాలమల్లేష్, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్.ఛాయాదేవి, నాయకులు జంగయ్య, కమతం యాదగిరి, బి.స్టాలిన్, నెర్లకంటి శ్రీకాంత్, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహం వద్ద మాట్లాడుతున్న డా.కె.నారాయణ. చిత్రంలో చాడ వెంకట్‌రెడ్డి తదితరులు

## రేవంత్ సిఎం అని ప్రకటిస్తే కెసిఆర్, కెటిఆర్, హరీశ్ కూడా ఓడిపోయేవారు!

**ఆశావహుల జాబితాలో నాగర్‌కర్నూల్ నుంచి 26 మంది ఉన్నాం: ఎఐసిసి కార్యదర్శి సంపత్‌కుమార్**

**హైదరాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ముఖ్యమంత్రి అని అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రకటిస్తే మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, మాజీ మంత్రులు కెటిఆర్ హరీష్‌రావులు కూడా ఓటమి పాలయ్యేవారని జోస్యం చెప్పారు. సోమవారం గాంధీభవన్‌లో మీడియా సమా వేశంలో ఆయన మాట్లాడుతూ ఎవరు ఎంత సింగారించుకొంటారో మీ లిక్కర్ చెల్లిని అడుగు సంపత్ సలహా ఇచ్చారు.

గత ఎన్నికలలో బిఆర్ఎస్ నాయకులు చిత్తుగా ఓడిపోయి బెంబేలెత్తిపోతున్నారని అన్నారు. పది సంవత్సరాలు యురాజుగా కెటిఆర్ కొనసాగి ఆర్థిక దోపిడిచేశారని ఆరోపించారు. ఎవరు బుడ్డరఖానో ఎవరు తిస్మార్‌ఖానో ప్రజలు తేల్చిచెబుతారని ఆయన వివరించారు. అంతరిక్షంలోకి పిలిచినా వస్తా అని కెటిఆర్ అంటున్నారు ఆయనను ఎవరు పిలుస్తారు అని సంపత్ ఎద్దేవా చేశారు. 24 సంవత్సరాలు మీ కారు షెడ్‌కు పరిమితమై పోతుందని ఆయన జోస్యం చెప్పారు. కాంగ్రెస్‌లో లోక్‌సభ అభ్యర్థుల ఎంపిక ఒక ప్రాసెస్ ప్రకారం జరుగుతోంది. ఆశావహుల లిస్టులో మల్లురవి మాత్రమే ఉన్నారని చెప్పు కున్నారని కానీ నేను మల్లురవి తోపాటు 26 మందిమి ఆశావాహుల్లో ఉన్నామని అన్నారు. సరైన సమయంలో సరైన అభ్యర్థులను పార్టీ ప్రకటిస్తుందని ఆయన తెలిపారు. బిఆర్ఎస్ పాలనలో అనేక అవమానాలు ఎదుర్కొన్నవారు ఉన్నారన ఆయన అన్నారు.

## తెలంగాణలో 17 సీట్లు గెలిపించి రాహుల్‌ను ప్రధాని చేస్తాం

**బిజెపివి గాడ్సే పాలిటిక్స్.. రాహుల్‌వి పబ్లిక్ పాలిటిక్స్**

**తండ్రిచాటు కొడుకు కెటిఆర్: మీడియా సమావేశంలో జగ్గారెడ్డి**



సోమవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** తెలంగాణలో 17 లోక్‌సభ స్థానాలలో కాంగ్రెస్ ఎంపిలను గెలిపించి రాహుల్‌గాంధీని దేశ ప్రధానిని చేస్తామని ఆయన పాలనలో పెట్రోల్ డిజిల్ ధరలు తగ్గుతాయని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. గాంధీభవన్‌లో విలేఖరులతో సోమవారం ఆయన మాట్లాడుతూ భారత్ జోడో యాత్రతో కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు ప్రజల కష్టాలు నేరుగా తెలుసుకున్నారని ఇప్పుడు న్యాయయాత్ర కొనసాగుతోన్నదని ఆయన గుర్తుచేశారు. రాహుల్‌గాంధీ పాలనలో దేశప్రజలు తెలంగాణ ప్రజలు సుఖసంతోషాలతో ఉంటారని జగ్గారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. రాహుల్‌గాంధీ ఎప్పుడు మతరాజకీయం చేయరు బిజెపి మాత్రం మతాన్ని రెచ్చగొట్టుతుందని ఆవేదన చెందారు.బిజెపి పుట్టిన తరువాత దేవుళ్ళను మొక్కుతున్నారనట్టు ఒక భావన సృష్టించారని ఆయన ఎద్దేవా చేశారు. గుడి కట్టి దేవుడి గుడి కూడా రాజకీయానికి వాడుకోవాలని బిజెపి దిగజారుడు రాజకీయం చేస్తోందని ఆయన తెలిపారు.దేవుడి గురించి ఎమోషనల్ ప్రాలిటిక్స్ చేస్తున్న బిజెపి దేవుడి గురించి మాట్లాడే బిజెపి నేతలు పెట్రోల్‌డిజిల్ నిత్యవరస దరల గురించి మాట్లాడరు అని ఆయన అన్నారు. ధరలపెరుగుదలపై మాట్లాడే ధైర్యం తెలంగాణ బిజెపి అధ్యక్షుడు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కి లేదని దుయ్యబట్టారు. ప్రజలకు మోసం చేసే మాటలు బిజెపి చెబుతుందని ప్రజలు గమనించి వచ్చే ఎన్నికలలో రాహుల్‌గాంధీని ప్రధానమంత్రి చేసేందుకు ఓటు వేయాలని ఆయన కోరారు. మైనార్టీ సోదరులకు విజ్ఞప్తి వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్‌కు ఓటు వేసి హైదరాబాద్‌లో కూడా కాంగ్రెస్‌ను గెలిపించాలి అని ఆయన కోరారు. రాముడు, హనుమంతుడు అంటూ ఎమోషన్స్ చెపుతుంది కానీ యువతకు ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత బిజెపి విస్మరించిందని ఆయన విమర్శించారు. దేవుళ్ళు,గుడి,మతం పేరు చెప్పే ప్రధానమంత్రిని ప్రజలు పట్టించుకోవడంలేదని ఆయన అన్నారు. బిజెపి గాడ్సేపాలిటిక్స్ చేసుంది రాహుల్‌గాంధీ పబ్లిక్ పాలిటిక్స్ చేస్తారు. ధనవంతుల జేబులు నింపే ఎజెండా బిజెపిది పేదల కడుపు నింపే ఎజెండా కాంగ్రెస్‌ది అని ఆయన అన్నారు. బిజెపి పుట్టకముందు నేను పుట్టిన బిజెపి నేతలు షార్ట్ కట్ లీడర్లు గుడి ప్రారంభంకూడా ఎన్నికల ముందు పెట్టారు ఓట్లకోసం రామమందిరం కట్టారు. తొమ్మిదిఏళ్ళలో మోడీ ఏంచేశారు కనీసం 400 ఉద్యోగాలు ఇచ్చారా ఎలా నాలుగువందల సీట్లు వస్తాయనని అనుకుంటున్నారు. 420 బిజెపి పార్టీ దానిపై చీటింగ్‌కేసలు పెట్టాలని ఆయన నిందించారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రి ముందే ప్రకటించే సాంప్రదాయం లేని పార్టీ అని గెలిచిన ఎమ్మెల్యేలు మాత్రమే ముఖ్యమంత్రిని ఎన్నుకుంటారని ప్రజాస్వామ్యం తెలియని తండ్రిచాటు బిడ్డ కెటిఆర్ అని జగ్గారెడ్డిసానుభూతి వ్యక్తంచేశారు. మాజీ సిఎం కొడుకుకు అంతకంటే మించి ఏమీతెలియదని అన్నారు.

27-2pg10exHMNWJQEBPRC.qxd:27-2pg10exHMNWJQEBPRC.qxd 01/01/01 7:04 AM Page 1



# సిరీస్ స్వీప్‌చేసిన టీమిండియా



## 192 పరుగుల టార్గెట్ ఛేదించి 3-1తో ఐదు టెస్టుల సిరీస్

**రాంచి:** ఇంగ్లండ్‌తోజరుగుతున్న ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలి ఉండగానే టీమిండియా కైవసంచేసుకుంది. నాలుగో టెస్టులో 192 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ ఐదు వికెట్లు కోల్పోయి లక్ష్యం ఛేదించింది. విజయానికి మరో 70 పరుగులు అవసరమైన దశలో ఐదు వికెట్లు కోల్పోయిన భారత్‌ను శుభ్‌మన్‌గిల్, ధ్రువ్‌జురెల్‌ను ఆదుకున్నారు. మరో వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడి జట్టుకు విజయం అందించారు. దీనితో ఐదు మ్యాచ్‌లు సిరీస్‌లో భారత్ నాలుగు మ్యాచ్‌లు ముగిసే రికి 3-1తో ఆధిక్యంలో నిలిచింది. చివరి మ్యాచ్‌లో భారత్ గెలిచినా, ఓడినా, డ్రాచేసుకున్నా సిరీస్ వశమైనట్లే. నాలుగో టెస్టులో బాధ్యతాయుతంగా ఆడిజట్టు విజయంలో కీలకపాత్రపోషించినయ ఉవ ఆటగాడు వికెట్‌కీపర్‌ధ్రువ్ జురేల్ ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచాడు. ఓవర్‌నైట్ స్కోరు 40 తో నాలుగోరోజు ఆటప్రారంభించిన టీమిండియా ఒకదశలో 84/0తో నిలిచింది. స్వల్ప వ్యవధిలో రోహిత్‌శర్మ 55, యశస్విజైస్వాల్ 37, రజత్‌పటీదార్, రవీంద్రజడేజా నాలుగు, సర్ఫరాజ్‌ఖాన్‌లు పరుగులే లేకుండా ఔట్ కావడంతో 120 పరుగులకే ఐదు వికెట్లు నష్టపోయింది. స్పెషలిస్టు బ్యాటర్లు శుభ్‌మన్‌గిల్; ధ్రువ్ జురెల్‌లు మాత్రమే ఉన్నారు.

దీనితో వీరిద్దరిన ఔట్‌చేసి మ్యాచ్ లాగేయాలని ఇంగ్లండ్ చూసింది. కానీ ఇంగ్లండ్ స్పిన్నర్లను సమర్థంగా ఎదుర్కొన్న ఈ జోడీ ఏమాత్రం అవకాశం ఇవ్వలేదు. అబేధ్యమైన ఆరవ వికెట్‌కు 72 పరుగులుజోడించిన ఈ యంగ్ బ్యాటర్లు టీమిండియాకు సిరీస్ విజయాన్ని అందించారు. శుభ్‌మన్‌గిల్ 52, ధ్రువ్‌ఝురెల్ 39పరుగులతోనాటౌట్‌లు గా నిలిచారు. సిరీస్‌లో చివరిదైన ఐదో టెస్టుమార్చి ఏడునుంచి ధర్మశాల వేదికగా జరుగుతుంది. ఇప్పటికే సిరీస్‌లో భారత్ 3-1తో ఆధిక్యంలో ఉంది. దీనితో ఆమ్యాచ్‌ఫలితంతో సంబంధంలేకుండా సిరీస్‌ను టీమిండియా దక్కించుకుంది. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్‌ఖ్సు 353 ఆలౌట్, భారత్ తొలి ఇన్నింగ్స్ 307 ఆలౌట్, ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్ 145కే ఆలౌట్‌కాగా భారత్ రెండో ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్లు నష్టానికి 192 పరుగులచేసి టార్గెట్‌ఛేదించి సిరీస్ గెలిచింది.



# ప్రొఫెషనల్ క్రికెట్‌లోకి పాండ్యా రీఎంట్రీ!

**ముంబయి:** వన్డే వరల్డ్‌కప్ సందర్భంగా గాయపడిన టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్థిక్ పాండ్యా నాలుగునెలల విరామం తర్వాత మళ్లీ ప్రొఫెషనల్ క్రికెట్ ఆడుతున్నాడు. ఐపిఎల్ 2024 ఆరంభానికి ముందు ఆతడు ముంబై వేదికగా జరుగుతున్న డివై పాటిల్ టి20 కప్ 2024లో రీఎంట్రీ ఇచ్చాడు. వన్డే వరల్డ్‌కప్‌లో పూణే వేదికగా బంగ్లాతోజరిగిన మ్యాచ్‌లో బౌలింగ్‌చేస్తూ కాలికి గాయమైన హార్థిక్ కీలక సిరీస్‌లన్నింటికీ దూరం అయ్యాడు. ఎడమ కాలిమడమకు గాయం కావడంతో కొన్నాళ్లు విశ్రాంతి తీసుకున్న పాండ్యా కొద్దిరోజులపాటు బరోడాలోని కిరణ్‌మోరే అకాడమీలో శిక్షణ తీసుకన్నాడు. అక్కడ అన్న కృనాల్ పాండ్య,ఇషాన్ కిషన్‌లతో కలిసిశిక్షణ పొందాడు. బెంగళూరులోని ఎన్సీ లో చేరి రిషబ్ పంత్‌తోకలిసి వార్మప్ మ్యాచ్‌లు ఆడాడు. జాతీయ జట్టులోకి రావాలన్నా, ఐపిఎల్‌లు ఆడాలన్నా దేశవాళీలు తప్పనిసరి అని బిసిసిఐ ఆదేశించడంతో పాండ్యా డీవై పాటిల్ టి20 కంప్‌లో ఆడుతున్నాడు. ఈటోర్నీలో రిలయన్స్‌వన్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న హార్థిక్ పాండ్యా టీమ్‌లో తిలక్‌వర్మ, నేహాల్ వధేరా, పియూష్ చావ్లా, ఆకాశ్‌మధ్వాల్, విష్ణువినోద్‌లు ఉన్నారు. వీళ్లంతా ఐపిఎల్‌లోముంబయి ఇండియన్స్‌కు ఆడేవారే. తొలిమ్యాచ్‌లో బిపిసిఎల్‌తో తలపుడుతోంది.



## ఆంధ్ర క్రికెట్‌కు ఇకపై
# ఆడేది లేదు
### -హనుమ విహారి

అమరావతి: ఆంధ్రక్రికెట్ జట్టుకు ఇక భవిష్యత్తులో ఆడబోనని క్రికెటర్ హనుమ విహారి స్పష్టంచేసాడు. క్రికెట్‌లో ఏపీ రాజకీయ నాయకుని జోక్యం ఉందని మనస్తాపం వ్యక్తంచేస్తూ ఇన్‌స్టాలో విహారిపోస్టుచేసాడు. ఆత్మాభిమానం దెబ్బతిన్న చోట ఉండలేనని తెలిపాడు. రాజకీయ నేత కుమారడికోసం నన్ను కెప్టెన్సీనుంచి తప్పించారని, రంజీ మ్యాచ్ సందర్భంగా 17వ ఆటగాడిపై ఆటపరంగా అరిచాను. ఆతడు నాపై రాజకీయ నేత అయిన తన తండ్రికి చెప్పాడు. ఆయన నాపై చర్యలకోసం ఆంధ్రక్రికెట్ అసోసియేషన్‌పై ఒత్తిడిచేసాడు. ఆ ఒత్తిడితోనే నన్ను కెప్టెన్సీనుంచి తప్పించారు.వ్యక్తిగతంగా తాను ఎవ్వరినీ ఏమీ అనలేదని అన్నాడు. రంజీట్రోఫీలో టైటిల్‌కోసం మేం ఎంతోసపోరాడామని, ఆంధ్ర జట్టుతరపున మరో క్వార్టర్స్‌ఓడిపోవడం చాలా బాధగా ఉందని, నేను చేసే ఈపోస్టుతో కొన్ని వాస్తవాలు మీకు చెపుతున్నానని హనుమ విహారి అన్నాడు. బెంగాల్‌తో ఆడిన ఫస్ట్‌మ్యాచ్‌కు నేనే కెప్టెన్‌గాఉన్నానని,మ్యాచ్‌సమయంలో తాను 17వ ఆటగాడిపై అరిచానని దానితో కోపంచెందిన ఆతడి తండ్రి ఎసిఎపై ఒత్తిడి తెచ్చాడని, అందువల్లనే ఎలాంటి తప్పులేకపోయినా కెప్టెన్సీ తొలగించారన్నాడు.



## అంచనాలను మించిన
# యువ ఆటగాళ్లు
### -రోహిత్

**రాంచి:** యువ ఆటగాళ్లతోకూడిన టీమిండియా టెస్టు సిరీస్‌లో అదరగొట్టింది. దూకుడుమీదున్న ఇంగ్లండ్‌ను నేలకు దించి వరుసవిజయాలు సాధించింది. యశస్విజైస్వాల్ సర్ఫరాజ్‌ఖాన్, ధ్రువ్ జురేల్ వంటి యంగ్‌ప్లేయర్లు అంచనాలకు మించి రాణించారు. నాలుగో టెస్టు విజయం అనంతరం రోహిత్‌శర్మ జట్టుకూర్పుగురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసాడు. సీనియర్లు తిరిగి వచ్చినా జట్టు కూర్పుపరంగా ఒత్తిడికి లోనుకాబోమని రోహిత్ అన్నాడు. కఠినమైన టెస్టు సిరీస్‌లో మాప్రదర్శనపట్ల సంతృప్తిగా ఉన్నామని మాకుర్రాళ్లు సత్తా చాటారని, ఇంగ్లండ్‌నుంచి ఎదురైన సవాళ్లను తట్టుకుని గెలవడం చాలా సంతోషంగా ఉందని, మేం ఎలా ఆడాలని అనుకున్నామో అలాగే ఆడామని, కొత్తగా జట్టులోకి వచ్చిన ఆటగాళ్లు అంచనాలకు మించి రాణించారని, కోచ్‌రాహుల్‌ద్రవిడ్ చేసిందొకటే వాళ్లకు స్వేఛ్ఛనిచ్చి వాళ్ల ఆట వాళ్లను ఆడనిచ్చాం. వారు ఒత్తిడికి గురికాకుండాచూసుకోవడమే మా బాధ్యత అనుకున్నానని రోహిత్ అన్నాడు. ధ్రువ్ జురేల్ ఈమ్యాచ్‌ను మావైపు తిప్పాడన్నాడు. గిల్ తిరిగి ఫామ్‌లోకి వచ్చాడని యశస్వి అంచనాలకు మించి రాణించాడని రోహిత్ అన్నాడు. యువ ఆటగాళ్లతో టీమిండియా నిండిపోయింది. కోహ్లీ సహ ఇతర సీనియర్లు వచ్చినా మాకేం ఇబ్బందిలేదు. జట్టులో మార్పుల గురించి మాపై ఎలాంటి ఒత్తిడి ఉండదు. అప్పటి పరిస్థితులకు అనుగుణంగానిర్ణయాలు తీసుకుంటామని చివరి మ్యాచ్‌లో కూడా ఇదే ఉత్సా హంతో బరిలోకి దిగుతామని రోహిత్‌అన్నాడు.

# థాంక్యూ రోహిత్ భయ్యా.. రాహుల్‌సర్!
### -ధ్రువ్‌జురేల్ భావోద్వేగం

**రాంచి:** ఇంగ్లండ్‌తోజ రిగిన టెస్టుసిరీస్‌లో రాంచి టెస్టులో ధ్రువ్‌జురేల్ భావోద్వేగానికి లోనయ్యాడు. తనపై నమ్మకం ఉంచినందుకు కెప్టెన్ రోహిత్‌శర్మ, హెడ్‌కోచ్ రాహుల్‌ద్రవిడ్‌లకు ధన్యవాదాలు తెలిపాడు. ఇంగ్లండ్‌తోమూడో టెస్టు సందర్భంగా రాజ్‌కోట్ వేదికగా అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టాడు. వికెట్‌కీపర్ బ్యాటర్‌గా తుదిజట్టులో చోటు దక్కించుకున్న యూపీ ఆటగాడు అరంగేట్రంలోనే



పర్వాలేదనిపించాడు. రాజ్‌కోట్‌లో కీపింగ్ నైపుణ్యంతోపాటు బ్యాటింగ్ మెరుపులనూ చూపించాడు. తొలి ఇన్నింగ్స్‌లో 46 పరుగులతో మెరిసి రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ అవసరమే లేకుండా సహచరులు జట్టును గెలిపించారు. అర్థశతకానికి నాలుగుపరుగుల దూరంలోనిలిచిన ధ్రువ్ నాలుగో టెస్టులోమాత్రం అద్భుతప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. తొలి ఇన్నింగ్స్‌లో 90 పరుగులుసాధించాడు. సెంచరీ చేజారినా అంతకంటే గొప్ప ఇన్నింగ్సే ఆడాడు. ఇక రెండో ఇన్నింగ్స్‌లో శుభ్‌మన్‌గిల్ 52 నాటౌట్‌తోకలిసి జట్టుకు విజయం తెచ్చాడు. 39 పరుగులతో అజేయంగా నిలిచాడు. తద్వారా టీమిండియాను గెలిపించి ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ ఆవార్డు అందుకున్నాడు. ఈసందర్భంగా ఎక్స్ వేదికగా ఆనందం పంచుకుంటూ రోహిత్‌భయ్యా, రాహుల్‌సర్ ఈ కుర్రాడిని నమ్మినందుకు మీకు ధననయవాదాలు అంటూ వాళ్లిద్దరినీ ఆత్మీయంగా ఆలింగనంచేసుకున్న ఫోటోలు పంచుకున్నాడు.ధ్రువ్ జురేల్ తండ్రి కార్గిల్‌యుద్ధంలో పాల్గొన్నారు.

# డబ్ల్యుటిసి రికార్డుల్లో మెరుగుపడిన భారత్



**న్యూఢిల్లీ:** నాలుగో టెస్టులో ఇంగ్లండ్‌ను చిత్తుచేసిన భారత్‌ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2023'25 సీజన్ పాయింట్ల పట్టికలో న్యూజిలాండ్‌ను సమీపించింది. భారత్‌స్థానంలో మార్పులు లేనప్పటికీ విజయాల శాతంలో మాత్రం వృద్ధినమోదయింది. ప్రస్తుతం భారత్‌రెండోస్థానంలో 64.58 శాతంతో కొనసాగుతోంది. ఈ టెస్టుకుముందు టీమిండియా విజయాలశాతం 59.52గా ఉండేది. పాయింట్ల పట్టికలో న్యూజిలాండ్ 75శాతంతో అగ్రస్థానంలో ఉంది. ఆస్ట్రేలియా 55, బంగ్లాదేశ్ 50, పాకిస్థాన్ 36.66శాతంతో తొలి ఐదుస్థానాల్లో నిలిచాయి. భారత్‌చేతిలో సిరీస్‌ను కోల్పోయిన ఇంగ్లండ్‌స్థానం మరింత పతనమైంది. ప్రస్తుతం 19.44శాతంతో ఎనిమిదోస్థానానికి పడిపోయింది. ఇక రాంచీ టెస్టులో భారత్ 200 కంటే తక్కువ స్కోరును ఛేదించి గెలవడం 30వ సారి. మొత్తం 33 మ్యాచ్‌ల్లోమూడింటిని డ్రాచేసుకుంది. ఒక్క మ్యాచ్‌ను కూడా కోల్పోలేదు. పదేళ్లలో స్వదేశం వేదికగా భారత్ 150ప్లస్ టార్గెట్‌ను ఛేదించడం ఇదే తొలిసారి. చివరిసారిగా 2013లో ఢిల్లీలోజరిగిన మ్యాచ్‌లో ఆస్ట్రేలియాపై విజయం సాధించింది. భారత్ 0-1తేడాతో వెనకబడి సిరీస్‌ను సొంతంచేసుకోడం ఏడోసారి. ఇందులో ఇంగ్లండ్‌పై మూడు సిరీస్‌లు ఉండటం విశేషం. ఇక భారత్‌లో వరుసగా 17వ ద్వైపాక్షిక సిరీస్‌ను గెలుచుకుంది. బెన్‌స్టోక్స్ బ్రెండన్ మెక్‌కల్లమ్ నేతృత్వంలో తొలిసారి ఇంగ్లండ్ సిరీస్‌ను కోల్పోయింది. వరుసగా మూడు టెస్టుల్లో ఓడిపోవడమూ ఇదే మొదటిసారి. ఈ సిరీస్‌లో ఇప్పటివరకూ అశ్విన్ 17 వికెట్లు తీసాడు. నాలుగోటెస్టు రెండో ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్లప్రదర్శనచేసాడు. టెస్టుల్లో ఇలా అత్యధికసార్లు చేసిన బౌలర్‌గా అశ్విన్ నిలిచాడు. కుంబ్లేకూడా వికెట్లుతీసినా 132 టెస్టులపట్టాయి. స్వదేశంలో అత్యధిక వికెట్లుతీసిన బౌలర్‌గా అశ్విన్ 354, అనిల్‌కుంబ్లేను 350 వికెట్లపరంగా అధిగమించాడు.

# వాణిజ్యం

## పేటీఎం షేర్ల ర్యాలీ


**ముంబై, ఫిబ్రవరి 26:** బ్యాంకింగ్ రెగ్యులేటరీ ఆర్‌బిఐ ఇటీవల తీసుకున్న కఠిన నిర్ణయాలు పేటీఎం కంపెనీని ఒక్కసారిగా పాతాళానికి పడిపోయేలా చేశాయి. ఈ క్రమంలో పెట్టుబడిదారులు లక్షల కోట్ల సంపదను కోల్పోయారు. అయితే సోమవారం పేటీఎం షేర్లు తిరిగి పుంజుకున్నాయి. దాదాపు 5శాతం అప్పర్ సర్క్యూట్ తాకడంతో ఇన్వెస్టర్లలో కొత్త జోష్ నెలకొంది. పేలవ ప్రదర్శన నుంచి పేలుడు పెరుగుదలకు ఒక వార్త కారణంగా తెలుస్తోంది. వాస్తవానికి యుపిఐ చెల్లింపుల కోసం థర్డ్ పార్టీ అప్లికేషన్‌గా వ్యవహరించడానికి అనుమతించమని పేటిఎం నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాని అభ్యర్థించిన విషయం విదితమే. ఈ విషయంలో పేటిఎం అభ్యర్థనను పరిగణనలోకి తీసుకోవాలని ఎన్‌పిసిఐకి సూచించినట్లు రిజర్వ్ బ్యాంకు వెల్లడించింది. నిబంధనల ప్రకారం పేటిఎం యుపిఐ కోసం థర్డ్ పార్టీ యాప్‌గా పనిచేయవచ్చో లేదో పరిశీలించాలని సెంట్రల్ బ్యాంకు తెలిపింది. పేటిఎం



పేమెంట్స్ యుపిఐ చెల్లింపుల కోసం పేటిఎం ఎన్‌పిసిఐ నుంచి అనుమతి పొంది నట్లయితే, అది వారికి గొప్ప ఉపశమనాన్నిచ్చే వార్త అవుతుంది. అయితే దీనికోసం వారు కొత్త బ్యాంకును గుర్తించాల్సి ఉంటుంది. పెద్ద మొత్తంలో యుపిఐ చెల్లింపులు నిర్వహించేందు కు వీలుగా ఉన్న 4-5 బ్యాంకుల వివరాలను పేటిఎం ఎన్పీసిఐకిఅందించాలని రిజర్వ్‌బ్యాంకు వెల్లడించింది. ఈ వ్యవహారంలో పేటిఎం ఎన్‌పిసిఐ నిర్ణయం కోసం వేచి ఉంది. ఇది పేటిఎంకు అనుకూలంగా వస్తుందో లేదో చూడాలి. అయితే మొత్తానికి వార్త సానుకూలమైనది కావడంతో సోమవారం షేర్లు 5శాతం లాభంతో రూ.428.10 వద్ద మార్కెట్లో కొనసాగింది.

## చిప్‌తయారీ రంగానికి
# 21 బిలియన్ డాలర్ల పెట్టుబడులు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:** భారత్ సెమీ కండక్టర్ల తయారీకి ఉన్న ప్రాధాన్యతను గుర్తించిన విదేశీ కంపెనీలు ఇపుడిపుడే భారత్‌లో చిప్‌తయారీ కంపెనీల ఏర్పాటుకు సిద్ధం అవుతు న్నాయి. మొత్తంగాచూస్తే 21 బిలియన్ డాలర్ల సెమికండక్టర్ తయారీ యూనిట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు వచ్చాయి. వీటి లో ఇజ్రాయిల్‌కు చెందిన టవర్‌సెమికండక్టర్ యూనిట్ తొమ్మిది బిలియన్ డాలర్ల ప్లాంట్‌ను ఏర్పాటుచేస్తోంది. టాటాగ్రూప్ 8 బిలియన్ చిఫ్ ఫ్యాబ్రికేషన్ యూనిట్ ఏర్పాటుచేస్తోంది. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ సొంత రాష్ట్రం అయిన గుజరాత్‌లోనే ఈరెండు ప్లాంట్లు వస్తున్నాయి. దేశీయ సామర్థ్యాలను పెంచుకుంటూ పోతుంటే ఇపుడు అమెరికా, జపాన్, చైనా దేశాలు ఈ సెమికండక్టర్ తయారీ రంగానికి ఎక్కువ పెట్టుబడులు పెడుతున్నా యి. దీనితో ఇపుడు




చిప్‌ల తయారీలో భారత్ గ్లోబల్ ఉత్పత్తిహబ్‌గా మారు తోంది. అంతర్జాతీయ చిప్ తయారీదారులు దేశంలోనికి ఎక్కువ మంది వస్తున్నారు. ఈరంగాన్ని తమ గ్రిప్‌లో ఉంచుకునేందుకుగాను ఎక్కువ పెట్టుబడులు కూడా పెడుతున్నారు. చిప్ తయారీ రంగంలో ప్రభుత్వం ఎక్కువ సబ్సిడీలు రాయితీలు ఇస్తోంది. ఈ రంగంలో వచ్చి పెట్టుబడుల్లో సగం వరకూ ముందు ప్రభుత్వపరంగా భరిస్తుంది. ఇందుకోసం ప్రాథమికంగా పది బిలియన్ డాలర్ల బడ్జెట్‌ను కూడా కేటాయించింది. ప్రపంచంలోనే వర్థమాన దేశంగా వర్ధిల్లుతూ అభివృద్ధి చెందిన దేశంగా వేగంగా ముందుకు పోతున్న భారత్ ఇపుడు ఈ రంగం పై ఎక్కువ ఫోకస్ పెంచింది. ఇందుకోసం ప్రోత్సా హకాలను కూడా భారీగా ఇస్తోంది. వేదాంత రిసోర్సెస్‌తో విదేశీ కంపెనీలు టైఅప్‌కు వస్తున్నాయి. తైవాన్‌కు చెందిన ఫాక్స్‌కాన్ టెక్నాలజీగ్రూప్ భారత భాగస్వాములను అన్వేషి స్తోంది. చిప్ డిజైన్ టెక్నాలజీలో భారత్‌తో టైఅప్‌తోనే నడుస్తుందని అంచనా. యాపిల్ ఇంక్ కంపెనీ ఐఫోన్‌లలో ఎక్కువ పెట్టుబడులు పెట్టి ఎగుమతులు చేస్తోంది. సెమికండక్టర్ ఫండ్ అమెరికా మెమెరీ మేకర్‌మైనరకాన్ టెక్నాలజీ ఇంక్‌కు 2.75 బిలియన్ డాలర్లతో కూడిన అసెంబ్లీ టెస్టింగ్ కేంద్రం గుజరాత్‌లో ఏర్పాటు చేస్తోంది.

# టాటా గ్రూప్ నుంచి మరో ఐపిఓ!

**ముంబై, ఫిబ్రవరి 26:** టాటాగ్రూప్ మరో ఐపిఒ కి సన్నద్ధమవుతున్నట్లు తెలిసిం ది. విద్యుత్తు వాహన తయారీ కంపెనీ 'టాటా ప్యాసింజర్ ఎలక్ట్రికల్ మొబిలిటీ లిమిటెడ్'ను పబ్లిక్ ఇష్యూకు తీసుకొచ్చే యోచనలో ఉన్నట్లు తెలుస్తోం ది. దీని ద్వారా 1-2 బిలియన్ డాలర్ల వరకు సమీకరించొచ్చని సంబంధిత వర్గాలను ఉటంకి స్తూ ఒక సంస్థ వెల్లడించింది. వచ్చే ఆర్థిక సంవత్సరం లేదా 2025-26 తొలినాళ్లలో ఐపిఒ ఉండొచ్చని తెలిసింది. టాటా మోటార్స్‌కు అనుబంధంగా పని చేస్తున్న టిపిఇఎం దేశంలో అతి పెద్ద విద్యుత్తు వాహన తయారీ సంస్థగా కొనసాగుతోంది.నెక్సన్, టియాగో వంటి వాటిల్లో ఈవీ మోడళ్లను విక్రయిస్తోంది. ప్రస్తుతానికి ప్రయాణికుల వాహన విభాగంలో దేశీయంగా ఈ కంపెనీదే 80 శాతం మార్కెట్ వాటా. 2023 జనవరిలో అమెరికాకు చెందిన ప్రైవేట్ ఈక్విటీ కంపెనీ టిపిజి నుంచి టిపిఇఎం ఒక బిలియన్ డాలర్ల నిధులను సమీకరించిందఇ. అప్పటికి కంపెనీ విలువ 9.5-10 బిలియన్ డాలర్ల వరకు ఉంటుందని అంచనా. 2026 నాటికి రెండు బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టాలనే లక్ష్యంలో భాగంగా ఈ మొత్తం సమకూర్చుకుంది. 2023-24లో టాటా మోటార్స్ 53వేల విద్యుత్తు కార్లను విక్రయించింది. వచ్చే ఆర్థిక సంవత్సరంలో లక్ష వాహనాల వరకు అమ్ముడవుతాయని అంచనా. 2024 జనవరిలో కంపెనీ విక్రయాలు వార్షిక ప్రాతిపదికన 69శాతం పుంజుకొని 6,979 యూనిట్లకు చేరాయి. వచ్చే 3-4 యేళ్లలో మొత్తం 10 విద్యుత్తు కార్లను తీసుకురావాలని యోచిస్తోంది. టాటా నెక్సాన్. ఎలక్ట్రిక్ కార్ల ధర ఇప్పుడు రూ.14.49 లక్షల నుంచి ప్రారంభమవుతోంది. టియాగో ఎలక్ట్రిక్ వాహనాలు రూ.7.9 లక్షల నుంచి లభిస్తోంది. నెక్సాన్‌పై రూ.1.2 లక్షల వరకు తగ్గగా, టియాగోపై రూ.70వేల వరకు రాయితీ ఇస్తోంది. గత యేడాది టాటా టెక్ ఐపిఒకి వచ్చిన విషయం విదితమే. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత ఈ గ్రూప్ నుంచి వచ్చిన పబ్లిక్ ఇష్యూ ఇది. అంతా ఊహించినట్లుగానే దీనికి భారీ స్పందన లభించింది. రూ.3,042 కోట్లు సమీకరించేందుకు వచ్చిన ఈ ఇష్యూలో 4.5 కోట్ల షేర్లు సబ్‌స్క్రిప్షన్‌కు ఉంచగా, 69.4 రెట్ల స్పందన లభించింది. ఒక్కో షేరు ఇష్యూ ధరను రూ.500గా నిర్ణయించగా, స్టాక్ ఎక్ఛేంజీల్లో రూ.1,200 దగ్గర లిస్టయింది.





Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14